నే నేగి యెట్లయ్యె - నెట్టి వారలకు
నని ప్రశ్న సేయంగఁ - దనకు ఘటిల్లు ౧౨౦
పలు దుఃఖముల నాకుఁ - దెలిపి మైనిడిచెఁ
దొలు దెసఁ బుట్టి యి - రులఁ బోవఁ దతిమి
మలుదెసఁ గ్రుంకిన - మార్తండుఁబోలె
మణి పల్లవమ్మున - మట్టి ఘటమ్మె
వదలి తనివి లేమిఁ - ప్రాణులఁగాచు ౧౨౪
తలఁపుతో శ్రావక - ధారణి నేలు
భూమి చంద్రునినాటఁ - బొలుపారు నొక్క-
గోగర్భమునఁబుట్టె - గోపుత్రకుండు.

---

౧౨౫. బిచ్చమున కేగుట

కన్నెకా ! యానాళ్ళఁ - గసుగందుఁగాచు
నావు తత్పుణ్యాన - శ్రావక దేశ
మందు ధవళగిరి - ప్రాంత ధారణిని
పూన్కిఁ దపించు మృ - ణ్మృఖుని యాశ్ర
మమ్మున బంగరు - కొమ్మలు గిట్ట ౧౨౫
లొప్పు నాదూడయై - యుదయించి యెల్ల
వారు ప్రేమింపఁగ - వర్ధిలి చూలు
గొను మున్నె చనుఁబాలు - గురిసి జీవులకుఁ

ద్రావించుచుండ నా - తపసిత్రికాల
వేది తత్త్వజ్ఞుండు - వీత మోహుండు
కాంచి యీ యాఁబసి - గర్భంబువందు
వర్షంబు కురియించి - ప్రాణులఁగాచు
రక్షకుఁ డుదితుఁడై - రాజిల్లు నతఁడు
ఆంత్రమాలలు దాల్చి - నట్టిఁడు కాఁడు
బంగరు గ్రుడ్డునఁ - బ్రభవిల్లు వాఁడు
అనియె నవ్వీల వ్యాధు - లాధులు లేక
జనియించి పాడిమిఁ - జరియించి తుదిని
మణిపల్లవమ్మున - మనుజదేవమ్మ
వదలినాతఁడు దయా - వంతుండు పశువు
నే యెల్ల వేళల - నెదనెంచు కతన
జినులు 'యాంతేమతిః - సాగతి' యనెడి
పలుకు ఫలింపంగఁ - బశు గర్భమందు
దేవతా గణము మో - దింప లోకంబు
వినుతింప జగతికి - వెల తెల్వరాని
తొడవుగఁ బుట్టి బు - ద్ధుఁడు తోఁచినట్టి
విరి మాధవమ్మున - వృషభమాసమున
పదుమూఁడు దినము ల - వధి చన్నపిదప
మీన సక్రాంత - మీన లగ్నమునఁ

బోధిసత్త్వుఁడు భూమిఁ - బుట్టిన నాఁడు
కలిగిన శుభ సూచ - కములతోఁ బుట్టె
ధరణి మబ్బులు లేక - విరివాన గురిసె
బుద్ధుండు పొడమిన - పుణ్యదినమ్మె
కాకున్ననట్టి మం - గళ నిమిత్తములఁ
గనుచుంటి మనుచున - క్క-జముంది చక్ర
వాళంబునం గల - పరమతాపసులు

కంబ పతిమఁగాంచి - కనుఁగొందమంచు
నారేయి చీకటి - యదనఁ జేరఁగ
మణిపల్లవమ్మున - మైపీడి నతఁడు
జీవరక్షణ తృప్తి - చెలఁగిన కతన
శ్రావక దేశాన - జనియించె నతని

కత యజువణమునిఁ - కనిన వాఁడనుచు
నానాలుకకు నొప్పి - పూనిచె నవల
భూతలేశ్వరుఁడగు - భూమి చంద్రుండు
మృణ్మృళిపాద నీ - రేజ ద్వయమున
కెరఁగి సద్భక్తిమై - నే నపుత్రకుఁడఁ
దమదయచే సపు - త్రకుఁడ నైతి ననిన
గోపుత్రకుని క్షేమఁ - గొని పోయి పెంచె
రాజ్యంబు సత్య వర్ధక మయ్యె నతఁడు

శ్రావక ప్రభుఁడయ్యె - జనము మోదింప
నింద్రునకుం దృప్తి - యెసఁగమి నేమొ ౪౦

ధర్మప్రభుఁడు నీతి - దప్పినో యేమొ
కావేరినది దండి - గాఁ బొఱుచున్న
పంటలు పండక - ప్రాణివర్గమ్ము
తగు తిండి లేక యె - ద్దడిని తపించె
మణిమేఖలా! క్షీర - వనధి యొసంగు ౪౫

నమృతంబు వేలుపు - లాని శేషంబు
వాఁడని వడువున - వఱుపైన చోటఁ
గష్టమల్ దొలఁచు న - క్షయ పాత్రమొదవ
కుండుట తగదని - యోగీశుఁ డనుఁడుఁ
దల్లులతోడఁ ద - త్తనయ యమ్మాని ౫౦

పదముల కెరఁగి యా - పాత్ర చేపట్టి
బిచ్చగ త్తియ పోల్కి - వేసంబునూని
చనుదేరఁగా గొల్లు - మను సద్దుతోడ
విటులు ధూర్తులు పిన్న - పెద్దలు కాంచి
మున్ను వత్తేరుఁడు - మోసంబువలనఁ ౫౫

జెఱువడ విడిపింప - స్థిర చిత్తుఁడగుచుఁ
జలచిత్తుమాడ్కి ను - జ్జయినిని దిరుగు
బ్రహ్మసుందరయోగి - పట్టి యాగంధ

రాయణుఁడూను వి - భ్రాంతవేషమ్ముఁ
గని యోర్వికి తపించు - జనముల కరణి

సుదయ కుమారకుఁ - డెద దాఁచినట్టి
మణిమేఖల సమస్త - మనుజులు కాంచఁ
దిరిపబోఁకిని కేల - ధరియించి రాఁగఁ
జూచి యచ్చెరువని - క్రుక్కి-చింతించి
చూపిల్లి నొవ్వ నా - త్రోవ వెంబడిని

జంగమ సుమలత - బంగరుబొమ్మ
మాధవి పుత్రి స - మ్మతి దిటవేడ్క-
మహిఁ బతివ్రతలు ప్రే - మమ్మున నిచ్చు
బిచ్చంబు తోలుదో ల్త - మచ్చికఁగొనుట
తగుననఁ గొలఁకు తో - డుగు తమ్ములందు

కమల వసించు మే - ల్క-మలమ్ము భంగి
నిల్లాండ్ర మేటియై - యెసఁగిన యార్ద్ర
యిల్లిది చొరఁదగు - దిచ్చటి కతివ!
తగ నుత్తరమున వి - ద్యాధర నగర
మునఁబుట్టి దక్షిణ - మున మలయమున

నొకయేటి గట్టున - నొక మహా తపసి
కొక నొవ్వి గలిగించి - యొక శాపమంది
కట్టోర్వకాని యా - కలి నొవ్వినొంది

పరితాపమందుచుఁ - దిరుగుచునున్న
కాయ చండికయను - కాంతనునేను ౯౦

౧౬. ఆర్ద్రా బిచ్చమిడుట

*ఆదిర చరిత వ్యా - ఖ్యానింతు వినుము
సాధ్వి యాయమ భర్త - సాధువ్ర వాఁడు
తగవును విడనాడి - తరుణిని వీడి
ధననారి వలఁబడి - దాని కూఁదిని
నెఱదంట యనుపేర - నెగడి జూదమున ౧౫

ద్రవ్యమ్ము వెచ్చించి - తద్వ్యయమ్మునను
వండలు గలుగుకు - వలచిన వేశ్య
తక్కినవారును - తఱుముటవలనఁ
జే విదుర్చుకొని ము - చ్చిరుచు యోచించి
వంగదేశమ్మేగు - వణిజులఁగూడి ౧౦

కడలిఁ జనుచునుండ - నుడిగాలివలన
సుడివడి పడవయుఁ - జెడి వడి మునుఁగ
నొక విఱిగిన కఱ్ఱ - నూఁతగఁ గొనుచు
నీదుచుఁ దరఁగలు - మోఁదఁగ నేగి
నగ్నచారు లయిన - నాగు లున్నట్టి ౧౫

* ఆర్ద్రాశబ్దభవము

కొండ ప్రక్కంజేరి - యుండె నాతండు
పడవ పగులఁ దన - వలె గట్టుచేరు
వారూరు చేరి యా - పడవ మునుంగఁ
జచ్చినవారితోఁ - జచ్చె సాధువన
విని యార్ద్రినుఁఖించి - విలపించి యంతఁ ౨౧

గాటఁ బల్లముత్రవ్వి - కట్టెలు వేర్చి
యనలంబు దరికొల్పి - తన పతి కర్మ
వశమునఁ జేరిన - పదము చేర్చుమని
యనలుని ప్రార్థించి - యగ్గిలో దూకఁ
వేసిన పడకయు - మూసిన కవపు ౨౪

కాలక పూసిన - గందమ్ము చెడక
పూసరములు పొల్పు - పోలివోకయుండ
నిందీవరస్థ యా - నందిరవోలెఁ
బొగయ కుండంగ ని - ప్పును కాల్పులేని
దుర్భగ నేనెట్లు - దోరుదు నమచుఁ ౩౦

గొంతెత్తియేడ్వ నో - కోమలీ! వినుము
నీ భర్త కెరటముల్ - నెట్టంగ నేగి
నగ్నచారణులకు - నాగులున్నట్టి
కొండను చేరి నా - దుండఁ డచ్చోటఁ
జాలకాలము దాఁకఁ - జంద్రదత్తుండను ౩౪

వణిజునితోఁగూడి - వచ్చి నిన్నేరు
నీ దుఃఖమును వీడు - నీరజాక్షియని
యొక వాక్కు వినఁగఁ గా - టుక కంటి నీరు
కాఱునేడ్చుట మాని - కలికి నీరాడి
చింతవిడిచి యిల్లు - సేరి నా భర్త

వడివచ్చుఁ గాకని - వ్రతము లొనర్చి
శరదమ్మ కురియు నా - శ్చర్య చర్యగల
పతి రతలును మ్రొక్కు - భవ్యాత్మయయ్యె
నచట నాయమభర్త - యంభోధి దరిని
గిరి క్రింద నొక తరు - వరమూలమందు

కడలి నీఁదిన చెను - బడలికవలన
నొడలు మఱచి కూర్కు - నొందిన యంత
నాగిరి వసియించు - నాగులు నియమ
మరయని మోఱకు - లందు నిద్రించు
నాతనిఁ గని డాసి - యాతండు మిగుల

నలసి నాఁడొంటరి - యై వచ్చినాఁడు
వీని క్రొవ్విన మేను - విందు నేఁడనుచు
వాని నిద్దుర లేప - వారల నొడులు
నెరసులు లేకాడ - నేర్చినవాఁడు
కావున నాక్రూర - కర్మలు దాల

నిలిచి గారవమారఁ - బలికిరి మాకు
గురుఁ డొకండు గలండు - జరగుద మటకు
నన వారితోఁజని - యట మద్యఘటను
లధిక దుర్గంధమ్ము - లగు కఱకుట్ల
సరముల కడఁ బెను - కరములతోడఁ

దన పెంటితోఁ గూడి - తనరు నెలుంగు
కరణినుండిన నాగ - గురు సారు గాంచి
వాఙ్మాధురిను వాని - వశపఱచుకొని
చెలిమి చేసి ని పె - జెట్టు క్రీనీడఁ
గూర్చున్న పిదప నా - గురుఁడు నీవిటకు

వచ్చు కారణమేమి - వాక్రువ్వు మనఁగ
నీతఁ డంబుధిఁబడ్డ - యగచాట్లఁ దెలుప
నీరు తిండియు లేక - వారిధి నీఁది
యలసి నాతఁడు గాన - నన్నంబు నీరు
కల్లు మాంసము తోడఁ - గలికి నొక్కర్తు

నిండన నదివిని - యెదవడి నిలిచి
సాదువు దోష వ - చస్సులు వింటి
వలదన నాతఁడు - పడఁతిని తిండి
వదలిన ధరణిపై - ఫలవంత మేది
కలదు? కలిగెనేని - తెలుపుము యనుచుఁ

గినిసి పలుక సాదు - వనియె నీరీతిఁ
జెడుకల్లు వానుట - జీవ వధమును
నిమ్న-ల్మ్లేచ్ఛులు బుధుల్ - నిందించినారు
పుట్టినవారలు - గిట్టు చుండుటయు
గిట్టినవారలు - పుట్టు చుండుటయు ౮౦

నిమర మెలంకువ - పదురగు నిజము
సద్ధర్మమెనరించు - జనములు పుణ్య
జగము లొందుటయు దు - ష్కర్మములు సేయు
వారలు నరకానఁ - బడుటయు నిక్క-
మని యెఱింగిన విజ్ఞు - లవి వలదనిరి ౮౫

అన వికటంబుగా - హాసంబు చేసి
మరణించు జీవులు - మైగొని మరల
జనియించు ననివచిం - చినది నిక్కంబు
యేని యాజీవ మే - వై వానఁ బోయి
వేఱుదేహాంబొందు - నారహి విశద ౯౦

రీతి మాకిట వివ - రింపుమ యనుఁడు
సాదు విట్లను నీర - నము లేక వినుము
జరుగుచున్నది కాంచి - యరయంగఁదగుదు
వొడలిలో నీజీవ్రఁ - డుండ వేఱొక్క-
మేఁ జీవ్రుఁడు వీడ - బానిని నజుకి ౯౫

యగ్నివెట్టిన నది - యురయదు కాన
నొడలిని వీడిన - దొండున్న దనుచుఁ
దెలిసిన నీవు త - ద్దేహి చరించి
విడియ నొండొక చోటు - పడయుట నేన
కాదెల్ల వారలు - కని యెఱుంగుదురు ౧౧౦

దేహ మిచ్చట నుండ - దేహి పెందవ్వు
చేరుట కలయంచు - నారయుచుందు
వెటకేని యీ జీవుఁ - డేగి చేయుటయుఁ
దన దేహమునఁ జొచ్చి - తాఱుచుండుటయు
నరయుమ యని సాదు - కరుణతోఁ దెలుపఁ ౧౧౫

గ్రూరదృష్టుల నాగ - గురుఁ డాలకించి
బాగు నెఱిఁగి సెట్టి - పదముల వ్రాలి
కల్లు మాంసము వీడి - కాయంబులోని
జీవుఁ గావఁగఁజాల - జీవితావధియుఁ
దమ యనుభవమైన - దారియుఁ దెలిపి ౧౨౦

సద్ధర్మములు మాకు - సరవిఁ జెప్పుమన
నతఁడు బాగుగఁ బలి - కితి విది వినుము
సన్మార్గమున నెప్డు - జరుగుము నీకుఁ
దెలియు మార్గం బుప - దేశింతు వినుము
పగులు కలముఁబోలు - పాప మైకొనకు ౧౨౫

పలుప్రాణులను హింస - పఱుచుట మాను
వారు సాయపడి కా - పాడుచుండుదురు
ముదిసి నై జంబుగ - ముగియు జీవులను
నడుమనే చంపుట - న్యాయ్యంబు కాదు
ఏ ప్రాణి యెడనేని - హింస వీడుమన ౧౨౦

మావల్ల నై నంత - మట్టు ధర్మంబు
సలుపువారము నీకు - వలయు వస్తువు'ఁ
వలసినంత కొనుము - కలముల ముంచి
నరులఁ దింటిమి వారి - నగలు ధనమ్ము
లట రాసులై యుండె - నగురు చందనము ౧౨౫

కుప్పలు తిప్పలై - కొఱలుఁ గై కొనుమ
యని యొప్పగించెఁ జే - కొని యతఁడుండి
చంద్రదత్తుం డనఁ - జను వణిజుండు
వంగదేశమునకు - రంగార నేగు
తరణిలో నెక్కి యా - పురమునఁ జేరి ౧౩౦

యాయమతోఁ గూడి - యిష్టభోగములఁ
బొందుచు బహుదాన - ములు సేయుచున్న
వాఁడట్టి యార్ద్ర చే - వదలు బిచ్చ బు
కొనుమన లోనికి - మణిమేఖల చని
మాటలాడని ప్రతి - మంబోలె నిలువ ౧౩౫

నాదిక కని వచ్చి - యంజలిచేసి
వలగొని చింతల - వలఁ దెగఁగోసి
యున్న యయ్యను పాత్ర - మొగి నిండి మితము
మ్ట్ల నాఁకలి నొవ్వ - పొనుఁగుఁ గాకుచు
నార్ద్ర గారవమున - నన్నంబు నిడియె. ౧౮౦

---

౧౭. మండపము చేరుట

పతి భక్త చేతి యా - పంచిన భిక్ష
గొన్న పాత్రంబున - యన్నంపుటుండ
ధర్మ సంపాదిత - ధనరాశి ధగ్మి
తన త్రోవ వాడిన - యమువున నామె
చేకొను వారల - చేతులు నొవ్వ

జీవులు సంతృప్తి - చెందుచుండుటయుఁ
బాత్రాన్న మబికెడి - పగిదిని గాంచి
యేనుఁగు తీపుచే - నెదఁ గుందుచున్న
కాయ చండిక నమ - స్కారమ్ముచేసి
పర్వత నారదుల్ - పదరి తామిడిన ౧౮౦

శాపంబుచే వారి - స్వస్థత చెడ్డగఁ
బుడమిని జనియించి - కిడల్తి బంధించు
పట్టునఁ గ్రోతులు - పడవైచు గొప్ప

యద్రులు జలధిలో - నడఁగిన రీతి
నిడిన యన్నంబుచే - నడఁగని వట్లు
టాఁకలి పూర్వ కృ - తాపరాధమునఁ
బొందితినో యన్న - పూర్ణ ! నాబాధ
నడఁగింపుమా యని - యర్థించి మ్రొక్క-
చేతి పాత్రము నిండి - చేకొన్న యన్న
మామె చేతం బెట్టు - నంత భుజించి
యెన్నండు నాఁటని - యెడరు నాఁకలియుఁ
బొనుపడ మణిమేఖ - లను వినతించి
యనియె విద్యాధర - జనలోకమందు
కాంచన పుర మొండు - గలదందు వెలయు
దానను దుర్విధి - తలఁబట్టి త్రోవ
భర్తతో మలయంబు - పరికించు నాన
నరుదెంచి సెలయేటి - దరినున్న యిసుక
తిప్పపై నొకచోటఁ - దిరుగుచునుండ
జండెంబు తిరులైన - జడలు వల్కలము
చెలఁగిన వాఁడు వృ - శ్చికుఁడను తపసి
తాటి పండంత నే - కోటి పండొందు
లుకు నందుంచి యే - టికి నాడఁబోయె
దుర్విధి ప్రేఁవ - గర్వంబుతోడ

నీల్గుచుఁ బోయి దా-నిని కాలఁదన్ని
చిదచిదఁ జిదియంగఁ-జేసితిఁ దపసి

తిను వేడ్క-వచ్చి నా-తీరును గాంచె
నలఁగిన పండును-నన్నును గాంచె
నఱికాలి మంట చె-చ్చెఱ నెత్తికెక్కి-
నీ పండు దివ్యమై-యెపఁగుఁ బండ్రెండు
వత్సరమ్ముల కొక్క-పరి యొండు పండు

దీనిని దినవారు-తిరుగఁ బండ్రెండు
వత్సరముల దాఁకఁ-బసి నొండఁబోరు
మూన్నాలుగేండ్లకు-మొగి నొక్క-మాఱు
భుజియించు వ్రతమును-పూనిన వాఁడ
నా భుజించెడి పండు-నలఁచితి విట్లు

మగువ! గగన చర-మంత్రంబు చెడఁగ
నేనుఁగు తీపుచే-నిడుములఁ బొంది
పదియు రెండేండ్లకుఁ-బండిన పండు
నే దిన్న మీఁదట-నీ గొద యుడుగుఁ
బొమ్మని యమ్మని-గ్రమ్మిన నోపఁగు

శాప మిన్నాళ్లకు-పమసె నీ వలన
గొదఁగుంది యమ్మునిఁ-కుంజరుఁ డేగ
మలయంబు గను వేడ్క-మాని వీడితిమి

ఆత్రంపుఁ జెయిచికి - సంకిలి నొంది
మద్భర్త చింతించి - మఱి దైవగతికి
వగచి ఫలంబేమి ? - వగవంగఁ దెచ్చి
కొంటి వియ్యది లెమ్మ - యింటికి ననిన
మంత్రంబు మఱచితి - నాంత్రముం గలఁచు
బాధ మిక్కుట మయ్యెఁ - బసి పెల్లురేఁగె
భరియింపఁ జాల దు - ర్భరమయ్యె నంటిఁ

గాయ లాకులు పండ్లు - కందముల్ దెచ్చి
యిచ్చిన నాఁకలి - యాఁగద బాధ
దుస్సహ మగుడు నా - తోడ నాభర్త
ద్రవిడ దేశమున స్థి - రంబైన లక్ష్మి
కలవార లనుకంప - గల వార లబల

బీదల పాలిటి - పెన్నిధానములు
అనదల పాలిటి - యమర ద్రుమములు
పొలుపారు కావేరి - పూపట్టనమునఁ
గలరు పెక్కు దినాలు - కడచవనిమ్మ
నడచి యే చనియందు - కడపుము గడువు

పతి యిట్లు పల్క నే - వసియింతు నిచట
నిద్రోత్సన దినాల - నేతెంచి భర్త
నను విచారించుచు - నా-బాధ కడచు

గడువు లెక్కిడుచు రా - గల యేట దీఱు
నని చెప్పె నిరుడు నే - డట్టులే యయ్యె
నాగొంద దీర్చితి - నతు లివే నీకు
నింకఁ గాంచన పురి - కేగెడు దాన
భవ దుఃఖములఁ బాసి - పావన మూని
వరులు పల్వురు చక్ర - వాళానఁ గలరు
ఎల్లవారలు వచ్చి - యేగుట కొఱకు
వాకిలి తెఱువంగఁ - బడియుండు సతము
ధర్మమండప మొడు - తనరారు చుండు
నట నెంద ఱెందఱో - యాఁకటఁ గుందు
వారు తీఱని నొవ్వి - పడువార లిడెడి
వారుంటచేఁ జేరు - వా రటకేగు

మని కాయ చండిక - యరిగిన యంత
మేడ వీథిని మణి - మేఖల యొక్క
ప్రక్కనొదిగి పోయి - వలగొని మొక్కి
యమ్మండపంబెక్కి - యందొక్క యోర
నిలిచి యందలివారు - పలువురు మొక్కి
పొగడు చంపావతి - పొలుచు కోవెలకుఁ
ద్రికరణశుద్ధిగఁ - దెలచి యెల్లరకుఁ
బూర్వకారణము తె - ల్పుచు నుండు కంబ

పతిమను వినుతించి - భానుతాపమునఁ
బొనుపడు నడవికి - ముంగారు వాన

కొమరున నాఁకటఁ - గుందుచున్నట్టి
జనులకుఁ జేతి య - క్షయ పాత్రఁజూపి
గోపుత్రకుని చేతఁ - గొఱలు పాత్రమిది
ఆఁకలి గొన్న వా - రందఱు రండు
రండనఁ జని యోగి - రము గొనువారు

తిను వార లిడునది - విని వచ్చువారు
చేయు కల కలమ్ము - చెలరేఁగె నచట.

---

౧౮. ఉదయుఁడు మండపము చేరుట

అది విని పుంటిలో - నగ్గి నెఱ్ఱనగు
బల్లెమ్ము చొనిపిన - పగిదిఁ దపించు
నుల్లంబు నందలి - యెల్లను మీఱు
నెఁజిలితో లోన - నిలుకడ చెడిన
యలమట తోడ నూ - ర్పులు పుచ్చిలేచి

యీ వ్రత ధర్మమ్ము - నీటు గావింతు
ననుచుఁ జిత్రావతి - యూట వెలుఁదుల
కిట్లనుఁ గోవలుఁ - డీల్గిన పిదపఁ

దత దుఃఖమంది మా - ధవి మునిపల్లె
చేరుట నవ్వుల - చేటయ్యె మనకు ౧౦

నీ గొప్పపురమున - నిది తగుననెడి
విజ్ఞానులకు నాట - వెలఁది పతివ్ర
తాత్వమనంగ ను - దాహరణమ్మ్మె
పరిహాస పాత్రమై - పరిఢవిల్లినది
ప్రియుఁ డాపదం బొంద - వీడని యుసుఱు ౧౫

తోనేడ్చి చల్లని - తోయంబునందు
మునుఁగు వారికిరణిఁ - బొగలేక మండు
చితిలో దనుకు కుల - స్త్రీల కైవడిని
పతిరతలము కాను - పైఁడి కాంతలము
పలువుర చేతి కూ - డెలమి భుజించి ౨౦

వైణి కుం డిలుగఁ న - వ్వానితోఁ బోక
నిలుచు వీణియవంటి - నెలఁతలము కద !
మధువున్న వేళ న - మ్మతి నాని ఫలఁ
వఱలని యెడఁ బూల - వదలు తుమ్మెదల
వంటి వారము కర్మ - ఫలను తీఱు తఱిఁ ౨౫

బడ్డాలయను పోలు - వారము మనము
పురుషులు చేపిడఁ - బొగులుచు ననద
వేస మూనుట లోక - విదురులు నవ్వు

మెయివడిగద మణి - మేఖల యనెడి
లతిక పుష్పించు కా - లముఁ బ్రతీక్షించు
నదయ కుమారుఁడ - కొదమ భృంగమ్ము
విమలమా హృదయమ్ము - వేడ్క వహింప
వికసించి నట్టి క్రొ - వ్విరి చేతఁగొన్న
పాత్ర తిరిప గాండ్ర - పాలు గావించి
యుదయుని తేరిపై - యువతి నెక్కింప
నేని * యింటిక రాల - నేడింటి నెత్తి
నెత్తించుకొని రంగ - మిమ్ముగఁ జుట్టి
నిందనొంద బ్రదుకు - నీచంపు లంజ
నై యూట వెలఁదుల - హాసు మేడలకుఁ
బోనని శపథంబు - ఘ్రానితి ననుచు
నెదనుండి పెనుపొగ - లెగయంగ నూర్చి
బూమె వల్క-ల నొక - పోల్క నూఁడిలి
వెలఁదులు కొందఱు - వెంబడి రాఁగఁ
జెమట బొట్టులు మేనఁ - బొటమరింపంగ
నగరి వీదిని కాలి - నడకతో నరిగి
యుదయుఁ డుండిన యెడ - కొదుఁగుచు డాసి
రొదసేయుచున్న తు - మ్మెదలును తేంట్లు

---

* వ్యభిచరించిన వారి నెత్తిపై ఎదు కాలిన యిటుక రాలుంచి ఊరు చుట్టించి పదలుట పూర్వకాలపు చండనము.

ముసరుచుండెడి పోత - యిసుకపై నొక్క-
ప్రక్క బంగరుగోడ - పగడంపుఁ గంబ
ములతోడ నొప్పిన - ముత్యాల చపికఁ ౪౦

చిత్ర వితానమ్ము - జిగు లీనుచుండ
స్ఫటిక కాంతుల యలల్ - పరపు మంచమునఁ
బరిశుద్ధ పుష్ప త - ల్పమ్మ్మ్మననుండి
యలల పోలి విరిసి - యొలయు చామరలఁ
దరుణులుగొని యిరు - దరి నిల్చి వీవ ౪౪

నుదుటున నొప్పారు - నుదయుని పాద
ములకడ నిల్చి కే - ల్మోడ్చి జయమ్మ్మ
పలుక నుఁడు రద - మ్ములు కొంత తెలియ
మందహాసముచేసి - మాధవితోడ
మణిమేఖలయు నొందు - మాని వేషములు ౬౦

దోసము లేనివె - తోతెంచు నవియె ?
యన నది యిట్లను - నరుదైన పరుపు
మాలతి లతక్రింద - మణి కాంచి పూచె
నిల భరతమ్మ్మవఁ - గలకంఠరవము
నెమ్మి నృత్యము గని - నెమ్మది చెందె ౬౪

భ్రమర ముదయమ్మేఁ - బరికింపదేల ?
యని వేగ వచ్చితి - నయ్య - దీయూర

మసనంబు కడసుండె - మండపమందు
'విజయీభవ' యటంచు - వెలఁది పల్కఁగఁ
గలము చెడినతతిఁ - గడలిలో మంచి
పడవ దొరకు రీతి - పరిఢవిల్లంగ
నుదయుండు ముదమంది - ముదిత కిట్లనియె
స్ఫటిక మండపమున - జానైన క్రొత్త
ప్రతిమ చిత్రమనఁగ - వదలితి మున్ను
కెకట్టు కడు నొత్తిఁ - గఱిన స్తనములఁ
బగడంపు బిగిమాతి - జగడాలు గొలుపు
ముత్యాల కోవలో - మొలచిన యమృత
కాంతుల నానంగఁ - గాంక్ష దలిర్ప
నలుపుజేకుల కలు - వల వెక్కనెట్టి
బల్లెము గెలిచిన - నల్లని మాలు
లేవఁ దెలివి వేఱు - త్రోవయ్యెఁ దనకు
నని చెలిలోఁజెప్పు - నట్టి యుదంబు
పటిక గీమున్నఁ గానఁ - బడినట్టి ప్రతిమ
నాయుల్లమున దాఁగి - నన్ను రక్షించె
నడురేయి యటనుండ - నా యెట్టయెదుట
బంగరు కళుకుల - పసమాఱు మేను
గలయొయ్యారు నిలిచి చ - క్కటి దెల్పి తపము

వలచిన కన్యక - పైఁగల వలపు
మఱతు గాకనె నామె - మరులు దయ్యమ్మో!
వేలుపో? యెఱుఁగను - విభ్రమపడితి

నని యుదయుఁడు పల్క - నమ్మది ముదిత
చిఱు నగవ్రూని యో - చిన్ని మారాజ!
ఆ చింత విడుము కా - మాసవ మాని
మత్తుచేఁ జేయు ను - న్మాద చేష్టితము
లెన్నియో వేల్పుల - యెడను పెక్కయ్యె

గాతము భార్యపైఁ - గామంబు గొన్న
యమరాధిపతి సహ - స్రాక్షుఁడై నదియుఁ
బ్రాలేయగిరి శర - వణ మందు సప్త
ఋషుల భార్యలను మో - హించిన యగ్ని
కాతని దార స్వా - హాదేవి తత్త

దుచిత రూపమ్ములఁ - గొంది స్వభర్త
మక్కువ దీర్చుట - మఱచితి వేమి?
ప్రభువుల కన్నెకా - వలి పెండ్లి పిదపఁ
గావలి పతిచావఁ - గావలి నెఱిని
గాంచి పరులు పరుల్ . గానంగ నీక

యుంచు నాతఁడుగాక - యొగి వేలుపులును
సమ్మతింపని కుల - సతుల వంశమునఁ

బుట్టిన యదికాదు - భూజనుల్ కాంచ
రంగమెక్కి- తనదు - రంగంగు చూపి
ఆటల పాటల - హాసు గాన్పించి ౧౧౦

చెఱకు తుంటల విల్లు - చిఱుదేటి యల్లె
పువ్వుటమ్ము లొకైదు - మొగ్గ కటారి
నంగజుండెత్త వా - ఱుం గన్నులనెడి
యీడుపు వలవై చి - యీడ్చి యెడ్డలను
హరియించి యుడుగక - యందు తాఁజొచ్చి ౧౧౫

తియ్యని పలుకుల - తీపులె త్తించి
పలువిధ ధనధాన్య - ఫలము లఁబొంది
తేనె వట్టిన విరిఁ - దేటి చందమునఁ
దొలఁచెడి వెల వెలం - దుకలఁ గ్రమమున
నిలిపి యక్రమ పద్ధ - తుల నడఁగించు ౧౨౦

కులధర్మ రక్షణ - కువలయేశ్వరుల
కారయ ముఖ్య కా - ర్యంబగుఁ గాదె?
యసుడు నుదయ ముల్ల - మ్మల్ల చలింప
వాజులఁ బూన్చిన - పసిఁడి త్తేరెక్కి-
మణిమేఖల వసించు - మండపమునకుఁ ౧౨౫

జని, దుర్గ యాఁకలి - చనఁగేలఁ బాత్ర
మొని నిల్చి తినిపించు - కొమరున నొప్పి

యాఁకొన్న జీవుల - కన్నంబు నొసఁగు
పాత్రంబు చేఁగొన్న - పడఁతిని గాంచి
నటి మీఁదు వలపుచే - నిలుకడ చెడిన ౧౩౦

తనువుతో నాయుల్ల - మునఁ బొంచి దాని
నాక్రమించిన దొంగ - వధిక వ్రతములు
చేసి భుజించు నీ - జీవిక గాఢ
తపమూని తిరిపంబ - తమి నారగింపఁ
గోరు కారణమేమి? - కోమలీ! యనుచు ౧౩౪

నొంటరియై తాన - యొగి డాసి యడుగు
టుత్తమ మని యెంచి - యుదయుండు చేరి
తాపసి వగుచేల - తరుణి! తెల్పుమని
సాహసించి యడుగ - సారసనేత్ర
మును నన్ను వలచిన - భూపుత్రుఁ డితని ౧౪౦

పదముల కెరఁగుట - పరమ ధర్మంబ
యని మ్రొక్కి హృదయంబు - నతనిపై కేగ
నితఁడు మున్నేయొక - నృప కుమారితను
చేపట్టినను పూర్వ - చిర పరిచితుని
కడ వాదులాడుట - గాదంచుఁ దలఁకి ౧౪౪

ప్రశ్న కుత్తరమిత్తుఁ - బ్రాజ్ఞుల వలన
విన్న వీనులయైన - వినఁదగు నిదియుఁ

బుట్టుట పెరుఁగుట - ముప్పులనొంది
కార్శ్యమందుట చావు - గలయది మేను
పల్లిడుమల కాట - వట్టు మానవుల ౧౫౦
తనువని పరికించి - ధర్మమూసించి
యిట్టులై తిఁ బెనుపోరు - లెసఁగ నడంచు
మత్తకరీంద్రంబు - మూడిఁ వారలకు
నాఁడు వారలు తెల్ప - నవ్వామా గొప్ప
యర్థంబు లేదిల - నైన నీ విషయ ౧౫౫
మాలించి యవ్వలఁ - బోలిన తెఱఁగు
గావింపు మని యట - భూవర తనయ
వదలి యక్కఁ - న్నె చం - పావతి యున్న
*గుజ్జరి కోవెలఁ - గుదురుగఁ జొచ్చి
మగవారి చెయిది నె - ఱుఁగు వారలెవ్వ ౧౬౦
రనుచుఁ జంపావతి - యడుగుల కెరఁగి
మంత్రమ్మ మదిని ము - మ్మ్రాఱు జపించి
కాయచండిక రూపు - గైకొని వచ్చి
వెలుపలఁ గనఁబడఁ - దెలియక యుదయుఁ
డా గుడిలోనికి - నరిగి పాత్రమును ౧౬౫

---

* ఘూర్జరులు శిల్పములఁ బ్రసిద్ధులు. వారు నిర్మించిన కోవెల

కాయ చండిక కిచ్చి - మాయచే డాఁగు
నా మనోహారిని సు - న్నపు బొమ్మలందు
తెలియుచ్చెట్లిది యని - తెలియంగఁ జూప
వేని యెన్నాళ్లైన - నిటఁబడి యుండు
దేవి! ప్రవాళంపుఁ - దీరగు నోరు ౧౭౦

కాటుక వెట్టని - కన్నులు తేట
చిఱు నగవును వింటిఁ - జెనయు కనోభ్రములు
అంకుశమై దోఁటి - యై బరిగోల
యగుచు లోఁగొన విద్య - యనెడి మూవంతు
చేఁగాఁపు వలవై చి - చిన్నారిపలుకు ౧౭౫

లను వీణతోఁడెల్పి - నమరించు వేద
వాక్కులఁ జూపించి - వరదంతి నొఁడు
వేఁటాడికొని పల్కు - వేల్ప! నీ గుడిని
చేరు దానిని వీడి - యూరకపోవఁ
జాల నొట్టిడితి నీ - చరణంబు లంటి ౧౮౦

యీ కోర్కి దయచేయు - మో కలాడేని!
యని యచ్చటన యుద - య కుమారుఁడుండె.

౧౯. చెఱసాల ధర్మశాల గావించుట

చంపావతీదేవి - చరణంబు లంటి
ముమ్మ్రాఱు వలగొని - మ్రొక్కి రాకొమరుఁ
డొట్టిడి కూర్చుండ - నురు దయామతిని
రాఁగల దెఱుఁగక - రాజకుమార !
శపథంబు చేసితి - చనునె నీ కిద్ది ?

యని నేరుపున శిల్పి - లోనరించియున్న
యొక్క చిత్రంబున - నుండిన వేల్పు
పలుకంగ విని యెద - కలఁగ నాతండు
చెఱవడ్డ తెఱుఁగునఁ - జింతించి కుంది.
యీమెను మఱువుమ - యని యదలించి

యీజ్ఞ గానించు ద - య్యను పల్కు మహిమ
యెందఱు యీఁకలి - నేని తోలంపఁ
గరమునఁ దాల్చు భి - క్షాపాత్ర మహిమ
మఁగురు తల్లులఁ దోలి - దగు సరస్వతికిఁ
దప్పుజేసితి వని - ధై వాఱఁ బ్రతిమ

పలిఁక పలుకఁలఁ - గల మహిమఁ మ్రొక్క
మేర యెట్టిదో ? మణి - మేఖల చెయిది
యందు పదంపడి - యరయుద మనుచు

లేచునంతఁ దుఱుంగ - లించు విశాల
ముఖము గలుగు భూమి - మొగిఁ దమి క్రమింగ

సంజ యన్నొసలును - చంద్రవంక యును
కోర గలుగు నీల - వారణ మొఁదు
హస్తిపకుఁడు లేక - హస్తంబు చాఁచి
బంభరమ్ములు క్రమ్మ - వాసన గలుగు
మద మగ్గలింప భ్ర - మమునఁ గాల్చివ్వి

క్రమము తప్పిన రీతి - గాఁ దొడరుటయు
నగర వీటులు వెల - మగువల తోడ
మకర వీణియ యందు - మైత్రస్వరముల
మీటి స్వైర్యంబు - మీఱు సౌష్ఠవ
తాళ క్రమంబనఁ - దగు వాఁడి భల్ల

ముల్లంబుఁ జీల్చంగ - నోర్వని యెడఁద
యందలి పొగతోడి - యగ్గిరాజంగఁ
గొలిమి తిత్తింబోలెఁ - జెలఁగ నిట్టూర్చ
చుదయ కుమారుండు - కదలిన పిదప
నున్న దేవళమున - నురువు వేఱుగను

గల మణిమేఖల - తలపోసి తుద్రకు
మాధవి తనయగా - మండప మందు
తిరుగు చుండిన రాకో - మరుఁ డూరకుండఁ

డనుచుఁ బేరాఁకలి - నట నుండి నట్టి
కాయచండిక నూరఁ - గల జన మెఱుఁగు ౪౦

సని యామె రూపమ - కొని గొదగొన్న
వారలకుం దోడు - పడుట చేయిచ్చి
యిడుట తిరియు వారి - కడకేగి యిడుట
ఘనుల యుత్తమ మార్గ - మనిరి సద్వాదులు
కావ్యన శారద - కోవెలలోన ౪౫

నుంచిన పాత్రమ్ముఁ - గొంచఱుచేతఁ
గొని వీథులందేగి - గొద గొన్నవారి
కొసఁగుచు దండితు - లున్న కారాగృ
హమునఁ బ్రవేశించి - యటనున్న వారిఁ
గాంచి నిట్టూరిచి - కరఁగి చింతిల్లి ౫౦

యేడిచి యట బువ్వ - కేఁకరుచున్న
జనుల చేతులు నిండ - సాదంబు వెట్టి
కుడుపంగ వారికిఁ - గుడిపిన పాత్ర
మొక్క - టేయని చాల - నక్క - జ మంది
కావలి వారలు - భూవరు కడకుఁ ౫౫

జని పాత్రదానము - చాన చెప్పియును
గొప్ప మహిమ తోడఁ - గూడిన దనుచు
మనవి చేయుద మని - మదిఁ దలపోసి

చని విష్ణుమూర్తి వా - మనుఁడయి చూడఁ
జూడఁ బెరిఁగి పెను - పోడిమి నొక్క- ౬౦

యడుగునఁ బుడమిఁ దా - నడఁచిన నాఁడు
జలధార వీడిన - బలి వంశమందు
జనియించిన నరేంద్రు - తనయ శీర్తియును
దేవితో మొగ్గలు - తావితో నలరు
నలరుల తోఁటలో - నలఁబ్రవేశించి ౬౫

యెల దేంట్లు వేణువు - నెలసాన నొత్తఁ
దుమ్మెదల్ వీణా ర - వమ్మొనరింప
జాతీయ గీతికా - సమితి కోకిలలు
పాడంగ నెమ్మెలి - యాడుచు నుండు
విరుల పందిరిఁగాంచి - వేడుక నంది ౭౦

హంసిని వీడిన - హంసమ్ముతోడ
నమ్మల జత యొక్క - లిమ్ముగా విప్పి
వలయమ్ముగాఁ జుట్టు - వానిని గాంచి
యలరి వెన్నుండును - బలియును నీల
యాడిన జైత్ర మి - య్యది యగు నంచు ౭౫

కని గోఁగు పూవు చే - రిన మావి పిందె
తో నున్న నెమిలిని - జానగు పైఁడి
గిన్నెలో పాలను - కోర పోతమున

కితవునఁ గుడుపు మే - ల్పతిమ యూహనుచుఁ
బ్రణయ కోపమ్మునఁ - బజుచు చున్నట్టి ౮౦
వానరి నూహార్చి - వనచరం బొండు
చెలుల యుయ్యాలలోఁ - జేర్చి యూడించు
చుండుట గని యెయ్య - నొయ్యన నవ్వి
పచ్చని వెదురుంకో - నచ్చంపుఁ బూవు
లమరిన తెల్ల క - డిమిఁ గాంచి శౌరి ౮౫

బలరాముఁడును నిల్చు - వలనయ్యె ననుచు
సంజలి ఘటియించి - యలరి నుతించి
యాటతోఁ నభినయ - మరసిన వారు
కావ్యనాటకములఁ - గడు విమర్శించి
తెలియు వారలు వీణఁ - బలికించు వారు ౯౦

పసగ మృదంగమ్ము - వాయించువారు
గమకముల్ క్రోవిని - గలిగించువారు
పాటలు సొంపుగాఁ - బాడెడి వారు
విని తల లూఁచించి - వివశులౌ వారు
తెగిన హారమ్ముల - మొగిఁ గ్రుచ్చువారు ౯౫

చందనమ్ము మెయి న - లందెడు వారు
కుంకుమ స్తనముల - కుమ్మెత్తువారు
మువ జేకుల హార - ములు గట్టువారు

కురులఁ దావి విరులు - చెరివెడి వారు
మురువుగ నద్ద మె - దుర నిల్చువారు ౧౦౨

నై యింద్రువలెఁ జని - యాటాడి యలసి
వన్నెల మల్లెలు - పొన్నలు జాజి
మాలతి పొగడ చే - మంతి మున్నైన
తరువుల కడ నిల్చి - తిరుగుచు నవ్వి
ముంగిస కుందేలు - మురిపంపు జింక ౧౦౩

రండని కోయని - రాణికిఁ జూపి
మరుఁడు వసంతుండు - మలయ మారుతము
యంత్రపు బావి క్రీ - డాద్రి రుధిరంబు
విరుల పందిరియును - సరసు దీర్ఘికయుఁ
గూప మంతర్జల - కూపంబు దాఁగి ౧౧౦

వజులు చోటులు సౌరు - స్ఫటిక గృహములు
గల యెల్ల యెడలను - కాంక్షతోఁ దిరిగి
మగధదేశస్థులౌ - మణి కారకులు న
వంతి నాటను గల - స్వర్ణ కారకులఁ
యవన వర్ధకులను - ద్రవిడ కార్మికులఁ ౧౧౪

గూడి యొప్పిదముగఁ - గూర్చి వన్నియలఁ
గనుల పండువునేయఁ - గల పగడంపుఁ
గోళ్లు మా నికములు - గూర్చు బోదియలు

ముత్యాల సరములు - మురువుగ వంగు
కోణసంధులు శిల్ప - గురుత యొప్పారు ౧౨౯

వెలుఁగట్టు గలుగు చా - మీకర మంట
పమ్మిన నింద్ర భో - గమ్మిన మీఁదు
రాజు మోదమునఁ జే - రఁగ ద్వారపాల
కులతోడఁ దెలిపి రా - సెలవంది లోని
కేగి చాఁగిలఁబడి - యెఱిఁగి భూపాల! ౧౩౫

యీభూమి నాసించి - యెద విరోధించి
చతురంగ సేనతో - జనుదేరఁ గాంచి
వారి యుత్సాహ బు - వారించు వీర!
ఘనకీర్తితోఁ గల్ప - కల్పంబు మనుము
గాక! యియ్యది విను - కరుణామయాత్మ ౧౩౦

ఏనుఁగు తిప్పుచే - నెడలి కృశించి
యూరఁ దిరుగు చేడ్చు - చుండిన క్రొత్త
చేడె యొక్కఁ తె మన - చెఱసాలఁ జొచ్చి
తమ పేరు వినుతించి - తన చేతి పాత్ర
మున నుండి యట మూఁగు - జనములు తనియ ౧౩౭

నన్నంబు పెట్టిన - దవనీశ తిలక!
యనవుడు పార్థివుఁ - డయ్యమ యిటకు
వచ్చుఁగాక యనఁ గా - వలివారితోడ

నా చెలి యేతెంచి - ధరువనీశ తిలకు
కరుణ వర్ధిల్లును - గాకని నిలువ
నో తపస్విని! పేరు - నూరేది నీకు
నీపాత్ర మెక్కడి - దెఱిఁగింపు మనుడు
నయ్యామ యిట్లను - నయ్య! భూపాల!
ఏను విద్యాధర - మానిని నొక్క
కతన నజ్ఞాతనై - కాఱియ పడుచుఁ
దిరుగుచు నుందు నీ - పురమున నధిప!
ఈ చేతి పాత్ర మీ - యిచ్చటి మండ
పమ్మునఁ గలవేల్పు - నెమ్మి నొసంగె
నియ్యది దివ్య మ - హిమ గల పాత్ర
మేనుఁగు తీపును - హృదయానలంబు
చల్లార్చినది జీవ . సంతతి కిద్ది
యూన దీఱంగ ది - వ్యాన్న మొసంగు
నన రాజు నానుండి - యవసర మున్న
నడుగుము యన నామె - యల్ల నిట్లనియె
చెఱసాల పడఁగొట్టి - కరుణామయు లగు
ధర్మాత్ములకు శాంతి - ధామమ్ము గాఁగఁ
జేయుము చాలు హ - ర్షింతు ననంగ
చెఱసాలఁ జెఱిచి యా - వరసాధ్వి తెలుపు
పగిది ధర్మాత్ములు - వరము గొనంగ
ధర్మముల్ బోధింపఁ - దగు ధర్మశాల
గాఁగ మార్పించె నా - ర్మ్మ రమణుండు.

౨౦. ఉదయ సంహరణము

మేటి రాపని మణి - మేఖల కరుణ
నిరయ సమంబగు - చెఱ గదులందు
జన్మ దుఃఖము లొందు - జనములు కర్మ
ఫలముచే మంచి భ - వము గలవార
లైనట్లు నాల్గు స - మ్యానులఁ బ్రబోమించు

గుణము గలుగు బుద్ధు - కోవెల నెనరు
పెదగల ధార్మికు - లెనయు పల్లెయును
బౌనస సాలయు - బోన సాలయును
దృఢ రక్షణము కల - దిగ నగునట్లు
మణిమేఖల యటకుఁ - జనుటయుఁ దనకు

స్థిర కీర్తి నరపతి - చేసిన యదియు
నుదయుఁడు తలవ్రీల - నూహలు సేసి
ప్రజ్ఞ గలారలు - పరిహసించినను
రాజు కోపించినఁ - బ్రజలు నవ్వినను
వికృత వేషిణిని నే - వీడక పట్టి

హేమరథంబుపై - నెక్కించుకొనుచు
వెలఁది నేర్చిన విద్య - వీనులు నిండ
వినుచు నీతుల మూట - వినియెవఁగాక

యని లేచి పెక్కండ్ర - యాఁకలి దీఱ
మఁతుక యొదిఁగిన - మండపమునకు

నల్ల నల్లనఁ జని - యామేఁ గాంచుటయు
మొగులు క్రమ్మ్మి సిగర - ములు గల మలయ
గిరియందు వెదురులు - పెరుఁగు చిట్లుట
మని యొసంగిన శాప - మునకైన గడువు
కడచనె రాదేమి - కారణ మనుచు

కాంచనుఁ డనువాఁడు - కాయ చండికను
వేఱొక త్రోవను - వెదకుచు వచ్చి
సంగమపురిఁ జేరి - చదుకఁబు పూల
తోఁటయుఁ దపనుల - వాటియు రచ్చ
కొట్టమల్ చవికలు - గుళ్లు కోయుచును

వచ్చి జనుల గొద - వనట దీర్చుటను
గని యట నిలిచి నీ - కరమున పాత్ర
మొక్కఁటే యయ్యును - పెక్కండ్రు కలరు
తినువార లేనఁగు - తీపెట్లు మోయె
నగ్గలంబై నొంచు - నాఁకలి తోలఁగ

వేలుపుల్ కరుణ చూ - పిర యేమి యనుచుఁ
బ్రాహ్మంతనములు జ్ఞా - పకముగఁ దెలుపఁ
దనుకని యెడఁద నా - తని కడనుండి

తొలఁగి యుదయుఁడున్న - తలమునకేగి
నక గలిగిన వృద్ధ - నారి నొక్క-తను
కనిపించి తెన్మ్రాయుఁ - గట్టియునై న
యిసుక వన్నియ మాఱి - యిప్పుడు తెల్ల
యిసుక వంటి వయిన - యీ యము కురులఁ
గాంచితే! చంద్ర రే - ఖను పోలు నొసలు
ముడుతలు వడియుండు - మురువు కాంచితివె?

నరగల్లి తిరిగట్టి - నాసిల్లి యూచు
జడగంటివే? వింటి - సమమగు బొమలు
చూడవో? చేవల - చూపులుచూడఁ
గఱవాళ్ల వంటివై - కానంగ నయ్యెఁ
గలువల వంటి క - న్నులు నీరు వట్టు

గుంట పోలిక దాల్చు - కుదురు వీక్షింతె?
బుడగను పోలిన - ముక్కు-ను గనుము
చీమిడి వదలి యీ - క్షింప రోఁతయ్యె
నాణి ముత్తెపుఁ గాంతి - యగు చిఱునగవు
నిప్పుడు కంటివే - యెటవోయి డాఁగె

సారవిత్తులం బోలెఁ - జూపట్టు పండ్లు
ఎటువోయె? బోసి నో - రిట నిల్చెఁ గనుము
చివురును దొండను - చెనయు కెమ్మోవి

యే మయ్యెనోసుంత - యెఱిఁగితి వేమి?
రసిగల పుంటి క - రణి నీచు కాతి
వాడిన దంటు నా - వ్రాలిన చెవులఁ
గంటివె? కండలు - కరఁగి పెల్లెండు
కజ్జూరముం బలెఁ - గనఁబడు మేను
పరికించితే? యుబ్బి - ప్రబ్బిన గబ్బి
గుబ్బలు నేమయ్యె - గొలగొల యగుచు
వట్టి తిత్తుల వలె - వ్యర్థమైన యవి
వ్రాలు పొంకాయాకు - వలె వ్రేలుకేలు
కానవో? నరములు - కానరాఁ దోలు
సడలి నఖమ్ముల - సంగతి వదలి
సన్ననయిన వ్రేళ్లె - సవురు కాంచితినె?
ఆనఁటి కంబము లట్టి - యందైన తొడలు
మొగిలి యూఁచలు వాడు - వగయయ్యెఁగంపె?
అమ్మల పొదిఁ బోలి - నట్టి మిఁగాళ్లె
రంగు గాంచితివె? న - రమ్మ లెమ్మలును
బయలు వడ్డ తలిరు - పదముల స్థితిని
తెలియవో? యెండి ము - దిరిన పొంకాయ
రాలుట చూడుము - పూలచేఁ దావి
గందమ్మ్రచే నీచు - కంపు నడంచి

సూదిచే మణులచే - సొంపుగఁ బూర్వ
లేఖ్ని కూర్చిన మోస - మెఱుఁగవ యేమి? ౨౦
యరుచు విద్యాధర - వనిత రూపమున
మణిమేఖల వచించు - మాటలు విన్న
విద్యాధరుఁ డిది - వీనినే గౌర
వించెడి నామాట - పెడచెవి సేయఁ
బరు వెంబడించెను - వాఁ డేగుచుండఁ ౨౫

నూచుచున్నది రాజ - నుతునకు నీతు
లుగ్గడించి తుదకు నొక సైఁగతోడఁ
బగడంపుఁ దుదకపై - నగవును కలువ
కనులతో సంగీత - మును చూపి పోయె
నిటఁడు ప్రియుండౌట - నిచట నిల్చినది ౯౦

యని కనలుచు నంత - నామె యున్నట్టి
మండపమునకు లో - మండుచు నరిగి
బుట్టకుఁ బాము తీ - వ్వునఁ బొచ్చినట్లు
చొచ్చి యడఁగి డాఁగి - చూచుచు నుండె
లేమ తెల్పిన నీతి - లెక్కింప కుదయుఁ ౯౫

డీడని వేడ్క-తో - నింటికి నేగి
మణిమేఖలయె నన్ను - సభ్య పెట్టుటకు
కాయ చండిక రూపు - కడఁక ధరించి

పాత్రమ్ముచేనంది - వంచనచేత
మన్మనంబును విభ్ర - మ పఱచి చనియెఁ ౧౦౨

బరుఁ డామెతో నేమొ - భాషించు చుండె
మున్నె యమ్మండప - మునయందు వాని
తోడ నద్దమ చేయి - కూడక యున్నె ?
యరయుమఁ గాకని - యటనుండిలేచి
మలయమారుత రథం - బల మీనుపడగ ౧౦౪

మొక్క చెఱకు విల్లు - మొగ్గ పూములికి
కలవాఁడె పలుకు ప - క్కముగాఁగ వేడ్క
తో నూరె నిద్రించు - నా నడుచేయి
నొంటరియై యేన్గు - వెఁటాడ లేచు
వేఁగి పోల్క నగరు - వీడి వాకిండ్లు ౧౧౦

కడచి తావలచిన - కలికి యున్నట్టి
మండపమున యందు - చండ విషోగ్ర
భుజగంబు వసియించు - పుట్టలోఁ జొచ్చు
జోఁ జొచ్చుడు - వానిరాకను మున్న
తావి పూవులును చం - దనమును తెలుప ౧౧౪

వాఁడె యిటకు దీని - వలచియే వచ్చె
నని యెంచి కట్టి దె - బ్బను దిన్నపాము
కపుకోపమునఁ దన - పడగను విప్పె

నన లేచి రాకుమా - రుని వెంబడించి
వాని కొండను పోలు - బాహువుఁ ద్రెంచి ౧౪౦

కాయచండికఁ గొని - గగన మార్గమునఁ
బోవుదమని డాయఁ - బొడవు కంబమున
దేవకారువు దిద్ది - తీర్చిన ప్రతిమ
డాయకు కాంచనా! - డాయకు మనుచుఁ
గ్రచ్చులఁ బల్కఁ త - ర్వాత నిట్లనియె ౧౪౫

మణిమేఖల యనెడి - మడఁతుక మాఱు
వేసమ్ము నూని యి - వ్విధిఁ దిరుగాడెఁ
గాయ చండిక కుడు - గని గొద యేన్గు
తీపు తీఱఁగఁ బ్రసా - దించె నీయమయె
తన నొప్పి దీఱ నీ - దార వ్యోమమునఁ ౧౩౦

జుచో ఘటిల్లిన - సంగతి వినుము
అంబరచరులు దు - ర్గాలయ మున్న
వింధ్యకు మీఁదుగ - వెడలరు వెడల
వారల చాయతో - వారక లాగి

స్రుంగుచు వింధ్యను - మెలఁకువఁ గాచు ౧౩౫
వింధ్యాఘటిక యను - వేల్పు కడ్డునకుఁ
గాయ చండిక యట్లు - పోయి చేరినది
చిన్న వోవకు మదిఁ - జింత నొందకుము

విధి యిట్లు నినుదెచ్చి - వీనిఁ జంపించెఁ
జెడు కార్య మరయక - చేయుట కతన
విడువదు నిన్ను న - వ్విధి యని పలుకఁ
దన యవిమృశ్యత - తన్ను కుంది ప
విద్యాధరుఁడు వేఱు - విధిలేక తుదకుఁ
బఱివలె నెగిరి - పఱచె నెయ్యెడకో.

---

౨౧. స్తంభ ప్రతిమ ఆగామి తెలుపుట

మయుఁడు చిత్రించు ని - ర్ణయ బుద్ధి గలుగు
ప్రతిమకుఁ బడమటి - వాకిలి కడను
బ్రాహ్మ మూలయను లో - వల నుండినట్టి
మణిమేఖలయు విభ్ర - మంబున లేచి
విద్యాధరుని చేఁత - పృథ్వీశ తనయు
దురవస్థయుఁ బ్రతిమ - యరయించు వింత
వృత్తంబు విని లేచి - యీ రూపు తనకుఁ
దీఱుఁ గాకని వీడి - దృష్టి విషంబు
నీ యసుఱులఁ దీసి - మాయించు తఱిని
చితి మీఁద వీడితి - జీవముల్ నేను
ఉపవని నీయెడఁ - గృపమాలి మనసు
మాఱ్చి నయితిఁ గాన - మాయిలు వేల్పు

మణిపల్లవమునకుఁ - గొనిపోయి వీడ
భవపాశములు నూడ్చు - భగవంతు పీఠ
మును చూచి నాతోలి - పుట్టువుఁ దెలియు

తర్వాత వచ్చి నీ - పూర్వ వృత్తంబు
చెప్పఁగాఁ దెలిసి నీ - సేమమ్ముఁగోరి
పుట్టిన వారలు - గిట్టు చుండుటయు
గిట్టిన వారలు - పుట్టు చుండుటయు
సుఖ దుఃఖముల తీరు - చొప్పడఁ దెలిపి

చెడువిధిఁ దలఁగింప - నెడఁ దలపోసి
కాయ చండిక రూపు - గైకొంటిఁ బ్రియుఁడ!
కనలు విద్యాధరు - కరవాలు చేఁత
గడకు నిచ్చెలి తని - యుడలి తపించి
పరిదేవనము చేసి - పడఁతి లేచుటయు

మదిరాక్షి! పోవకు - ము దయుని కడకుఁ
జింతతో సివమెత్తి - చేరఁబోవకుము
ఇతఁడు నీ భర్తయై - యెసఁగఁ బుట్టుటయు
నితనికి నిల్లాల - వీవౌట పూర్వ
పూర్వమ్ములం బలు - పుట్టువులందు

కలదొక్క పుట్టునఁ - గలయది కాదు
తడఁబడు పొడుపులఁ - దొడరు దుఃఖములు

భవపాశ బంధముల్ - వదలించు కొనఁగ
యత్నింపుము కలంత - నందకు మనుచుఁ
బలుక బంగరు కాంతి - గలుగు పూఁదీఁగ 3౫

యన నొప్పి సత్యవా - క్యములతో నలరి
యిమ్మండపమ్మున - నెలరు డైవమ్మ!
నీ చరణములకు - నా చిన్ని నతులు
పూర్వజన్మంబున - భుజగంబు గఱువ
నితని జీవము లేగె - నిపుడు విద్యాధ 8౦

రుని కత్తిచే నెద - క్రుంగ నగ్గలపు
టిమ్మలికమ్మ నే - నొంద నిట్లాట
కేమి కారణమొ నీ - కెఱుఁగంగ రాదో?
యెఱిఁగి తెల్పుంగ నీ - కరుణ భాగ్యంబు
పూర్తిగ నేనిటఁ - బొందుదుఁగాదె? 8౫

యనఁగ నద్దేవత - వినుమని పలికె
కాయ గట్టను నేటి - గట్టున మాయ
తెలియని తబిసి రా - గల యది తెలిపి
విభ్రాంతులగు వారి - వీత కల్మషుల
నొనరించు బ్రహ్మ ధ - ర్ముని చేరి సేవ 9౦

చేసి భిక్షకు వంట - చే గుదు మనిన
వేకువ వేళఁ గా - వింపు మనుటయు

సంజయు రేయియుం-జన ముదమంది
వేకువ రా వంట-వేగ చేయుమని
బొనసీనికిం దెల్ప-వాండాలసించి

వచ్చి తొందర పడి-వంట పాత్రమ్ము
పడవేసి * శీలంబు-పాటించు మునికి
దొసం గాచరింపంగాం-దోచిన కినుకం
దలయు భుజమ్ములు-ధరణిం బడంగ
నఱికిన క్రూర దు-ర్నయ ఫలమిద్ది

---

* ఇది పంచశీలములు దశశీలములని యిరు తెఱఁగు. అహింస, సత్యము, అస్తేయము, బ్రహ్మచర్యము అసంగ్రహము, అనునవి పంచశీలము లనఁబడు. వీనితో ఉన్నతాసన మిచ్చింపమి, చందనాదికము తాల్పమి, వెండి బంగారు తాకమి, ఆటపాట లిచ్చింపమి, రేయి భుజింపమి అను నవిచేరి దశశీలము లనఁబడు. పంచశీలములలో కలుద్రావమి చేర్చి చెప్పువారును కలరు. (నీలకేశి గ్రంథము, సమయ దివాకరటీక) అహింస, అస్తేయము, అవ్యభిచారము, సత్యము, కలుద్రావమి అనునవి పంచశీలము లనియు నివి గృహస్థులకును ఎగనవనియు వీనితో రేయి అశుద్ధాన్నము భుజింపమి, చందనాదిక ముపయోగింపమి, నేల వాపప్పై పరుండుట, అను మూడుచేర అష్టాంగ శీలమనియు నివి గృహస్థులలో నిష్ఠాపరులకే తగుననియు, నీ యెని మిదితో నాట్యగానము లిచ్చింపమి, వెండి బంగారు తాకమి, అను రెండునుచేరి దశశీలములనియు, నీ పదియు సన్న్యాసుల కవశ్యములనియు వ్యభిచరింపమి యనుచో బ్రహ్మచర్యమనియు ధార్మిక సూత్రమను గ్రంథ మునఁ జెప్ప బడినది. (చూ. పీఠిక.)

యప్పుడు నిప్పుడు - నతని వీడనిది
తాము చేసిన కర్మ - తత్ఫలంబులను
దైవమ్మ తప్పించి - తలఁ గాచు ననెడి
వా రవివేకులు - వనజాక్షి! నిజము
తగ వాచరించు నీ - దయితుఁడు ప్రేమ

కలఁడయ్యు ధర్మంబు - కలదయ్యు దుష్ట
కర్మ ఫలమ్మ్ల త - క్కక కుడిపెడిని
అవి తరువాతి పు - ట్టువుల రావచ్చు
నచటి కర్మ ఫలమ్మ్ల - నిచట నీ పగిది
కుడిపిన యది రాచ - కొమరుని స్థితికి

చింతించి మునులు వ - చించిన నిజము
విని రాజు నిను చెఱ - వేయును మరల
రాజమదేవి నిఁ - రాణి వాపమున
నుంచు కొనఁగ నుద్దే - సించి వదల్చు
నీ తల్లి యఱవణ - నీను రాత్మ్ల పాద

నీరేజముల ప్రొక్కి - నిశ్చి నీకై న
యాపద తెలుపంగ - నాతండు వచ్చి
తెలుపు వాక్కులు విని - దేవి నీ చెఱను
వీడుచు నవ్వల - వినుమిది నీవు
రాజ శార్దూలుఁడై - రాజిల్లు నట్టి

గోపుత్రకుని కడ-కుం బోదు పోయి
ధర్మవాక్కులు విని-తన్నృపు తోడ
మణి పల్లవము చేకి-మణిపీఠి వలన
ద్వీపతిలకచేత-స్వీయ వృత్తంబు
విని శ్రావకేంద్రుండు-తన నాడు చేరుఁ ౧౫

బిమ్మట నాదీవి-విడి మహానిరూపు
పూని వంజిపురికిఁ-బోయి యచ్చోట
గొప్ప విజ్ఞులఁ బలు-గుండ్రను గాంచి
పలువిధ ధర్మము ల్-పాటించి విందు
వట నహం బ్రహ్మాస్మి-యను వారు భువన ౯౦

ముల సృష్టిచేసిన-మొదటి వాఁడనెడి
వారును తనకు రూ-పములేదు ప్రాణి
కోట్లకు రూపమ్ము-గూర్చెడు వాఁడు
గద దేవుఁ డగునని-చదివెడి వారు
గాసిలి వ్రతములఁ-గడపఁ బుట్టువుల ౯౫

సారిది బంధము ద్రెంచి-సుఖలోకమందు
మేటి పదవి నుంచు-సూటి ననవారు
భూత వికారమే-పుట్టు వనవారు
పలు మతముల యసం-బద్ధ వాక్యముల
వినఁదగు నాళ్లలో-వేలుపు లేఁడు ౧౦౦

గిట్టిన వారలు - పుట్టంగఁ బోరు
ధర్మమ్ముతో నేల - తగులాట మనెడి
భూతవాదిని జన్మ - మును ధర్మతత్త్వ
ములతోడ వినిన నీ - వెలనవ్వునగుదు
విది విని నవ్వితి - వేల నీవనుచు ౧౦౫

నిజము తెల్పుమనంగ - నీ జన్మ వృత్త
మెఱిఁగింతు వది విని - యెలనవ్వ నవ్వి
యతఁడు స్వప్న భ్రమ - మందితి వనుచుఁ
బలుకు నయ్యది మఱి - నం దగు దీవు
దుష్కర్మములు కీడు - తొడరించుటయును ౧౧౦

మరణించు వారలు - మరలఁ బుట్టుటయు
సత్యమేయని నమ్మ - జనియించు భ్రాంతి
పీడము ధర్మంబు - పీడని తరులు
ధరణియు వ్రాయు చి - త్రములు మాటాడ
వని యరయుట యరు - దగునేమి ? యరయు ౧౧౫

దొక్కో ? యరయవేని - యొప్పుగ వినుము
సంపూర్ణ మహిమతోఁ - జను నీ పురమున
దేవళములు నీడ - తావులు నీటి
రేవులు రచ్చల - తావులు పెద్ద
మండపములు మంచి - మహిమమ్ము గలిగి ౧౨౦

రక్షణమున నొప్పఁ - బ్రాజ్ఞులు కాంచి
మంటితో రాలతో - వ్రాఁకుల తోడ
గోడలతో వేల్పు - గుళ్లు స్థాపింప
నేలుపు లాచోట్ల - వీడక జనుల
కగునవి తెలుపు చుం - టరయవో నీవు ౧౨౫

నావృత్త మడిగితి - నాతిరో! వినుము
ద్వైపాదికుఁ డనువాఁడ - ద్వైవగణముల
నొకరుఁడఁ దొల్లి మ - యుండను శిల్పి
యనువుగ నాకుఁ జే - సిన బొమ్మయందు
నిలుతు నదేలన్నఁ - దెలిపెద వినుము ౧౩౦

మర్త్యు లెఱుఁగని ద - మర్త్య లెఱుఁగరు
చిత్రసేనుండు నా - చెలిమి కాఁడగుట
యీ నగరము వారి - కెవరు నొడిసిరో?
యాతనితోడ నే - నరిగి వయ్యాళి
చేసిన స్థలములఁ - జెలిమి పెం పారఁ ౧౩౫

దరువ్రు నీడయుఁ బూవు - తావికై వడిని
యుండిన వారి నా - యొప్పున వ్రాసి
నాలుక యెఁడంగ - నను పొగడంగ
మూఁడు కాలంబుల - ముచ్చటలెల్లఁ
దెలుపుచుండుదుము నీకుఁ - దెలిపితి నింత ౧౪౦

తెలియు మరఁగ నాపె - దేవతావళిని
తెలియుదు నాతుది - తెలుపు మనుటయు
ద్వైదికుం డిట్లను - తరుణిరో! వినుము
వానలు కురియక - ప్రాణులు చావఁ
గాంచీపురము స్థితి - కడుఁ జెడుట విని ౧౪౫

జీవామృతముగఁ జం - పావతి యొసఁగు
దివ్యపాత్రము కేలఁ - దెఱఁగుగఁ దాల్చి
సుతమతి మాధవీ - యుక్తుఁడై యజివణ
ముని యట నుండుట - విని కాంచి చేరి
యతని కృపామతి - మతభేద బుద్ధి ౧౫౦

వీడి నీవారలై - వెన్నంట జనులు
పాడి వర్ధిల భువి - వర్షంబు కురిసి
పంటలు పండంగఁ - బ్రజలు మోదింప
యమృత సురభిఁ గొని - యన్నంబు నిడెద
వాయూర ధర్మ మ - త్యభివృద్ధి నొందు ౧౫౫

నచ్చట నీవల్ల - నగునవి పెక్కు-
కలవు తక్కిన ధర్మ - ములను బోధించు
వారి తత్త్వము లజి - వణ మహామునికిఁ
దెలుపంగ నాతఁడా - దినములఁ దపము
ధర్మము తగవు ద్వా - దశ నిదానములు ౧౬౦

తెలివిడి భవ మహా - జలధి తారణము
పద్ధతితోఁ దెల్పి - పాపంపు టిరులు
విరియ జీవతతి ని - ర్వృతి సుఖమంద
ధర్మ ప్రకాశమ్ము - తనరంగఁజేసి
బుద్ధితో ధారణి - బుద్ధ సూర్యుండు ౧౬౫

పొడము వలుకుఁ జూవు - పుట్టుక లొంది
ధర్మ పథము ప్రేమ - దవులక యీస్థి
లము వీడ మణిమేఖ - లా నీవు నేను
తల్లియు నెల్లరుఁ - దడఁబాటు లేక
న్యాయమార్గమ్మున - నడతుము గాక ౧౭౦

యని యతండు పలుక - నాతని పలుకు
పాటించుచును జవ - దాఁటక పెక్కు-
ధర్మమ్ము లొనరించి - తరువాతఁ గాంచి
పురమున దేహమ్ముఁ - దొఱఁగి యుత్తరపు
మగధలోఁ గలుగు జ - న్మములెల్ల గార ౧౭౫

వంపుఁ బుట్టువులయి - పాడియుఁ గరుణ
తప్పక మహిమమ్ము - చొప్పడఁదోఁచి
కలఁకయు విభ్రాంతిఁ - దొలఁచి సరులకు
ధర్మ తత్త్వంబు బో - ధము సేయు వృద్ధు
ప్రియ శిష్యుఁడవయి పం - డ్రెండు నిదాన ౧౮౦

ము లెత్తింగి త్రైంతు నీ-కులమునఁ దొల్లి
తగవుచే నున్నతిఁ-దనరు విజ్ఞాని
నొకని సంద్రమునుండి-యొగిఁ గాచినట్టి
మణిమేఖలాదేవి-మహి సాధు చక్రు
నకుఁ బ్రేమతోడ న-న్నం బిడు ఫలము ౧౯౫

వలన నీ జన్మంబు-గలిగిన దనుట
యరసితే? యుపవన-మంను గాన్పించి
మణి పల్లవమునఁ జే-ర్చినదా ఫలమ్మె
అని ద్వైపాదికుఁడు తెల్పఁ-దన చింతవీడి
మేర యెఱుఁగు మణి-మేఖల యంత ౧౯౦

నమ్మండపమున డెం-దమ్మునఁ గలఁక
నీఁగుటయును గాఢ-నిద్రలో నుండి
లోకమ్మ లేపెను-లోక బాంధవుఁడు.

---

౨౨. కారా బంధనము

తరణి మండలము పే-రిరులఁ జెండాడ
నిష్పక్షపాతియై-నిలిచిన కంబ
పతిమ తోడను సర-స్వతిని పూజింపఁ
బోయిన వారలు-భూపతి సుతున
కొనరిన స్థితిఁ దెల్ప-విని చక్రవాళ ౨౫

మందలి తాపసు - లందఱు వచ్చి
మణిమేఖలను గాంచి - మహిప కుమారు
మరణవృత్తమ్ము నీ - కెఱుకయె యనుచు
దలఁకక యామె త - ద్భుటనమ్ముఁ దెలువ
మునివరుల్ మణిమేఖి - లను నృపతనయు ౧౦

తనువును వేఱుగా - దాఁచి రాజేంద్రు
వాకిటి కావలి - వారికి రాకఁ
జెలిపి లోనికిఁ జన - సెలవంది యేగి
నిండు చంద్రు కరణి - నీవెల్ల యెల్లి
యున్నత స్థలి నిల్చి - వెన్నెల లీనఁ ౧౪

గత్తియు దండమ్ముఁ - గరుణార్ద్రదృష్టిఁ
దనరి జగము గావ - ధర్మ చక్రమ్ము
దొసఁగు పొసఁగ నీక - దొరలును గాక
నేఁడె కాదీ పురి - నిన్నటి దాఁక
కామ మధువ్రతాని - నేమంబు దప్పి ౨౦

కుల సతులను డాసి - గురు తపస్వినుల
వెంట మనసు వీడి - వెతలను గుడిచి
యిలిగిన వారలు - పలువురు కలరు
క్షత్ర కులమ్ము నా - శ మొన్మరించు
పరశురాము నెదుర్వ - వలదవి దుర్గ ౨౪

మందలింపఁగఁ గాంత - మహీపాలకుండు
తన నగరముఁ గావఁ - దగు వారలెవ్వ
రనుచు యోచించి భూ - మిని పగవారు
తలరంగ భోగిసి - తనయుఁ డుత్తముఁడు
వీరాధి వీరుఁడై - వెలయు కకందుఁ

డను వాఁడు తగిన నాఁ - డని నిశ్చయించి
క్షత్రియుఁడును కాఁడు - క్షోణిపాలనార్హుఁ
డును కాఁడయని రాముఁ - డును డాయఁడనుచుఁ
దొల్లి కష్టము లగ - స్త్యుఁడు తొలఁగింపఁ
గావేరిఁ బ్రవహింపఁ - గాఁజేయు దేశ

మును తా మరలి వచ్చు - దనుకఁ గావుమని
యునుచుటఁ గాకంద - మను పేరు దీని
కేర్పడె ; నాన్నపుఁ - డితర వేషమునఁ
జననెంచి యుండిన - స్థలమునఁ కరిగె
నవ్వాల నొక్క - నాఁ - డప్పారి నొక్క -

వాఱుత 'మరుది' కా - వేరి నీరాడి
యొంటరియై వచ్చు - చుండంగఁ గాంచి
చపలాత్మ యిది యని - చలిత చిత్తమునఁ
దలఁచి కకందుని - తనయుఁడు పొంద
రమ్మన నామె భ - యమ్మంది గంద్ర

గోళమ్మ్రితోడ భూ - గోళమ్మునందు
వర్షమ్ము కురియించు - పత్నులై రేని
పరుల చిత్తమ్మునఁ - జొరకుండ రేను
పరునెవఁ జూచ్చితి - వహ్ని నర్చించు
నర్హత్వ మింత లే - దని కంది కుంది ౪౦
పోవక యింటికి - భూత చతుష్క-
మునకేగి కుములుచుఁ - బెనిమిటి వలనఁ
దగని దూఱొందిన - దానను గాను
కనిన యాతని డెంద - మున కెక్క-నట్టి
నీచనైతి గృహాస్థ - నియమమ్మునుండి ౪౫
దిగ జాఱితిని నేను - తెలియక చేయు
దోసఁ గొండు గలదె? చ - తుష్క-భూతమ్మ
నీ వపాయికముగ - నిలువంగఁ దగవె?
యని యామె పలవింప - నా భూత మప్పు
డగపడి యో వని - తావతంసమ్మ! ౫౦
'*ఇతర దైవముఁ గన - కిలుజేని గొలుచు
సతి యాజ్ఞయొడిన వ - ర్షంబును కురియు'
ననిన యాసత్య వా - క్కుని యర్థవాక్కు-
విన వసత్యమ్ములు - విడి కతలై న
వీఱిడి మాటలు - విన నిచ్చగించి ౫౫

---

* ఈ రెండు పాదములు తిరువళ్లువ కవివి. ఇట్లే అటనట కొన్ని.

సంగీతవాద్య మృ-దంగ రవాది
కముతోడి వేడుకల్ -గను నాసనుంచి
దైవమ్మ్మ బూజించు-దానవ యైతి
కాన నీయానతి -వానయు రాదు
నిలుకడగల చెలు-వల వలెఁ బరుల ౭౦

దెందముఁ గాల్చు శ - క్తియు లేదు వాని
వీడితివేని నీ-వాడిన యట్లు
కురియు నం చగడు వా-క్కు-ల మందలించి
యేడునాళ్లు ప్రభుండు-వీడెన యేని
తర్వాతఁ గాక యి-త్తటి నాకుఁ గాదు ౭౫

ఇంతలోనఁ గకందుఁ-డెఱిఁగి తత్పుత్రు
ఖండింపఁ గలఁడు దుఃఖము మాను మనుచు
సుఖమయ భూతమ్మ్మ-సూటిగఁ బలికె
నా యేడు నాళ్లలో-నారాజు పుత్రు
దుష్కర్మమును విని-తుండ్లుగ నఱికె ౮౦
మతియు వినుము రాజ-మార్తండ! ధర్మ

దత్తుఁడఁ వైశ్యుండ-తని మామ కూఁతు
రగు విశాఖయు నేవ-తాలి ప్రతిమల
చిత్రంపు నేర్పును-శిరసునఁ దన్ను
చెలువంబుతో వావి-గలవారు గాన ౮౫

గాంధర్వమున నాడఁ - గాఁ దగువారె
యని యూర నెల్లవా - రాడు కొనంగ
రంగులు లేని చి - త్రమ్మ కై వడిని
మేన నలంకృతుల్ - మాని గృహమ్మ్
వదలి యాయమ మండ - పముచేరి కంబ

ప్రతిమను గాంచి వి - నుతి చేసి ప్రజలు
చేసిన నింద పో - ద్రోసి కావుమని
ప్రార్థింప బ్రతిమయుఁ - బౌరులార! వినఁ
డీ యమ వర్షమ్మ్ - నీయఁగఁగలదు
శంక వల్దంచు వి - శాఖను గార

వించి పల్కఁడు; వేల్పు - వినిపింప దేని
యూరి వారి మదిని - దూఱు తొలంగ
దని యామె మఱఁది - నాల నీమేనఁ
గాను రెండవ బామ - గనుమీఁద నగుదు
నని తన మది నిశ్చ - యము వెల్లడించి

తన మేడకేగిన - తరువాత ధర్మ
దత్తుండు తాఁ దలి - దండ్రులతోడ
తప్పరి పీడి నిం - దాకరమైన
యగడు తొలంచితి - వని స్తంభ చిత్ర
మును చూఁబోగడి క - ల్మల చేతఁ గలల

చే మహాకవి నుతిం-జెందు దక్షిణపు
మధుర చేరిన మీనాద-మూమ కుమారిం
దక్కిం దక్కిన వని-తల నొల్ల నిక్క
మీపుట్టు కడచుంగా-కిట్టులె యనుచు
సద్వ్రతంబుల నూని-[1]సద్వాణి గ్వ్రత్తి ౧౧౦
గడియించి నట్టి యు-త్కట ధనరాశి
కధిపతియై [2]యెట్టి-యను బిరుదంది
యజువది నత్సరా-లరిగిన పిదప
ధర్మదత్తుని గాంచి-తపసి యొక్కరుండు
[3]సన్నిధి ద్వయి కధీ-శ్వర ! యొక్క ౧౧౫
పలుకు వినుము భార్యం-బడయని వారు
పలు విధ ధర్మముల్-పరంగం జేసినను
నేలుపు లోకమ్ము-వే చోరం జాల
గనుట వినవొ ? నీవు-విని మఱచితివో ?
విని మఱువవ యేని-వేగ నీ పురికిం ౧౨౦

బొమ్మన మధురాపు-రమ్ము వ్యర్థమ్ము
గాం జన నీపురి-కోజం జేరుటను

---

1. కొనుట ఎక్కువయూ ఇచ్చుట తక్కువయుం గాని వృత్తి.

2 రాజువలనం గొంబడు పట్టమునకుం దగిన ముసిండి పూవుగొనుట (ఎట్టి = ముసిండి)

3. ఇహపరములు రెంటికిం గూడంబెట్టబడినది.

పిని విశాఖయు నింటి - వెనుక మార్గమున
లోనికిఁ జని హ్రీకి - లోఁకువ గాక
పలువురు బిడియంబు - వడ నుత్తముఁడగు ౧౨౫

ధర్మదత్తుని గాంచి - దాపున నిలిచి
మన మిప్డు పూర్వపు - మాడ్కి నరయము
మనకు నవ్వుడు విభ్ర - మము గూర్చి నట్టి
సౌందర్య మిప్పు డె - చ్చట డాఁగినదియొ?
నీ కఱువది యేండ్లు - నిండిన విపుడు ౧౩౦

నాకును వెండ్రుకల్ - నరసె యీవనము
కామమ్ము హాయ్ నె - క్కడ ముడిఁగినవో?
నీకు నీ భవమున - నే సతిఁ గాను
మఱు పుట్టువునఁ దప్పు - మార్గంబు లేదు
పరువ మస్థిరము మే - నరయ నిల్వనిది ౧౩౫

ధన మనిత్యము దివిఁ - దనయు లీలేరు
తాఁ జేయు ధర్మమే - తనకుఁ దోడగుఁ
దాతవు గమ్మన - ధర్మదత్తుండు
మామ కూఁతునకు సం - పల్లక్ష్మిఁ జూపి
వడి నామెతోఁ గూడి - నడపిన తగవు ౧౪౦

పెంపారి రిక్కల - గుంపుల కంపె
గదుకొనఁ గన్నెయై - ముదిసిన యాపె

ప్రతిమ వాక్యమునఁ బు - రమ్మున వారు
చేసిన చెడు నింద - చెఱఁ బెద్ద వీథి
నరుదెంచుచుండంగ - నంతలో నొకఁడు ౧౪౫

మరుదిని కామించి - మడిసిన వాని
యన్న యామెం గాంచి - యధిక కామమున
మత్తుఁడై తన తాల్చు - మాలికఁ దీసి
చేకొని పూర్వులు - చెప్పిన పెండ్లి
వహి యిది యని మెడ - వైవంగఁ బూని ౧౫౦

యెత్తిన చే యది - యెత్తిన యట్లె
తలముడి నుండి - యివ్వలికి రాదయ్యె
విని యది యాతని - జనకుండు కినిసి
కొడుకని చూడక - తడయక నఁటకేఁ
గల్ప కల్పము భూమిఁ - గాచి వర్ధిల్లు ౧౫౫

భూపతిలక ! యని - మునుల నొక్కఁరుఁడు
వచియింప విని రాజ - వర్యుండు నేఁడె
కాదు పలాశులు - ఘన విషయముల
నెంచి దృష్టాంతీక - రించి పల్కితిరి
అట్టి దుష్కృతి నేఁడు - నరయంగఁ గలడె ? ౧౬౦

యున్నఁ దెల్పుఁడి యని - యుర్వీశుఁ డనుడుఁ
జెడుగులు చెడుఁగాక - యొడయల మిన్న !

యని యొక ముని యిట్టు - లనియె సిద్ధాంత
వాక్యమ్ము లెఱిఁగిన - వార లీ భువన
మున వీడినవి యైదు - మొనయు నిక్క-ముగ ౧౬౫

కల్లును బొంకు దొం - గఱికము హింస
కామ మనెడి వీనిఁ - గడముట్ట నడఁచు
వార లన్నిటి గెల్చు - వారలు గెలువ
లేని వారలు తక్కు - వాని నన్నిటిని
గెలిచియు నిజముగ - గెలువని వారై ౧౬౬

కాము గెల్చిన వారె - ఘన తపోధనులు
తక్కినవారు స - ద్గతి లేని వారు
ఘోర నరకమునఁ - గూలెడి వారు
రాజేంద్ర ! వినుము చి - త్రావతి తనయ
తన ప్రియుఁ డొందిన - దాయ మూలించి ౧౬౭

బన్న మార్కొక *ముని - పల్లెఁ బొచ్చినది
మెలఁతుకూఁతురు మణి - మేఖల యనెడి
పడుచు తపము సేయఁ - బొల్పుడి యూర
నిల్లిల్లు చని బిచ్చ - మెత్తుచు నుండి
మండపమునఁ జేరి - మలయు చుండినది ౧౬౮

అది యట్టిదియ యైన - నొమెను సీడ
పగిది వెంబడి దాని - పై వలపుఁ గొని

---

* మునిపల్లె = బౌద్ధవిహారము.

చిమ్మ చీఁకటి యని - నెగ్గుదిఁ గొనక
మండపమునఁ జేర - మడఁతుక కాయ
చండిక రూపున - నుండిన దచటఁ

గాయ చండికయు న - క్కడ నుండెఁ గాన
దత్సతి భర్త వి - ద్యాధరుఁ డటకు
వచ్చి దాని వెదకు - వాఁ డామె రూపు
గొను మణి మేఖల - వెను వెంటఁ దవిలి
దుర్విధి రేఁపఁ ద్వ - ర్తుతుఁ డుదయుండు

చేరిన యా చిమ్మ - చీఁకటి వేళఁ
దన సతిపై వల - పున వచ్చె ననుచుఁ
దలఁచి తటాలునఁ - దన చేతి వాలు
తో దొర కొమరుని - దోర్దండ భుజము
నఱకె దుర్విధి యని - వర ముఱల్ దెలుప

భూపతి వారల - మోము వీక్షించి
తాఁ జేయఁ దగియుండు - తగవు నాఁ డండు
చేసెను గాన దో - షియె కాఁడు నిజము
తపసుల వ్రతము క్రో - త్తడుఁ శీలమ్ము
మానవపతి కావఁ - డేని ధర్మంబు

కొఱకు రథముక్రిందఁ - గొడుకుఁ ద్రోయించు
దొరకులంబున నొక్క - దుష్టుండు వోడమె

నను వార్త రాజులు - వినుమున్నె వానిఁ
గాటఁ జేరిచి కాల్చి - గణిక పుత్రికను
దెప్పించి చెఱను బం - ధింపుఁడి యనియె. ౭౦౪

---

౨౩ కొరా విముక్తి

ప్రభువరు నయ నొంది - వాసంతి యనెడి
ముదుసలి నరసిన - వెద గల వనిత
జనపతి కేని త - త్తనయున కేని
దనేరి కేనియు - దృష్టాంత సహిత
ముగ వివరిఁచి నె - వ్వగలను దుడుచు ౪

సార్థ మనోజ్ఞ వా - క్చతురత గలది
రాజమ దేవికి - రాఁజిన చింత
తొలఁగఁ ద్రోవఁగఁ ద్వార - తోఁ జని డాసి
పట్టఁ జాలని దుఃఖ - భరముతో నేడ్చి
పదములఁ బడి మ్రొక్కి - యెదుట నిల్చున్న ౧౦

రాణిని దీవించి - రాజాధికార
ముం గొని ప్రజలను - బ్రోచి దీర్ఘంపుఁ
గ్రోధంబు గలుగు మా - ర్తుర వశ పఱచి

కొనినను *దర్భపై - నునిచి ఖడ్గమునఁ
జీల్చి పోర నరులఁ - జెండాడి చచ్చు
రాజులు చేరు స్వ - ర్గము చేరుఁ డనుచు
భూసురుల్ వచియింప - ముదిమిని పొంది
చచ్చుట యీ వంశ - సంభవు లైన
ప్రభులకు నా నాల్క - పలుక మై కొనదు
అయ్యది సిగ్గిల - నగు పద్ధతి యగుఁ
దన దేశముం గాచు - కొనుటకుఁ గాదు
పరుల దేశము వశ - పఱచుకోఁ గాదు
మఱి యేమనఁగ వచ్చు - క్షాత్రధర్మము చావు
మన్నీని యెదుర ను - న్మాలికంబు గొనకు
మని యీమె నూరార్చి - యరిగిన పిదపఁ

జ్యేష్టలచే మన - శ్చింతను దాఁచి
నృపవరు దేవి కృ - త్రిమ నీతి పూని
పుత్రశోకము నెద - పొదలోన డాఁచి
మణిమేఖలను కృత్రి - మమున వంచించి
కసి దీర్చుకొందుఁ గా - క యని లోనెంచి

---

* పోరిలోఁ జావక ముదిమిచే రోగముచేఁ జచ్చిన రాజుల శవమును శత్రులు పర్భయందు వైచి, తను మగఁటిమియే యూఁతగా యుద్ధమునఁ జచ్చిన రాజులు చేరు లోకము వీరును చేరుదురుగాక యని కత్తితోఁ జీల్చి పదపడి యంత్యక్రియలు గావించుట పూర్వ క్షత్రియాచారము.

యొకనాఁడు తన విభుఁ - నొద్దఁ గూర్చుండి
సల్లాపములు సేయు - సమయంబునందు
పరులు వెన్నాడ భా - వంబున రోయు
బిచ్చకత్తియ యైన - వేసంబు గాంచి
మతి నశియించిన - మన యుదయుండు ౬౫

ధరణీశ సుతుఁ డనఁ - దగఁడు నిజమ్మి
చెఱకు విల్తుఁడె తన - చేష్టలు దక్కఁ
దలఁచి పొందఁగరాని - తన యీవనమును
సఫలంబు గానీక - సమయింపఁ జేయు
మేధ గల్గిన మణి - మేఖల యిచటఁ ౬౦

చెఱ నుండఁ దగిన దు - శ్శీలాత్మ కాదు
ఆనుడు రాజేంద్రుఁ డ - య్యామ కిట్టు లనియె
జననుత జ్ఞాన మొం - దిన వారె సుతులు
మందులొచో మఱి - వం దగు వార
లని యెఱింగితి మేల - యయ్యో నా పడఁతి ౫౫

చెఱ విడిపింపుమ - చెలువ ! నీ వనుడు
విడిపింతు నాతోడ - వెలఁదుక యుండఁ
గాంక్ష నొందిన నుండుఁ - గాక కాదనుచుఁ
దన పాత్ర చేఁ గొనఁ - గొనుఁగాక యనుచు
రాణి యామెను తోడ - రమ్మని కొనుచు ౫౦

నంతి పురికి నేగి - యట దీని తెలిసి
మందులచే నాశ - మందించి జనము
తతివి కొట్టం దగు - దానిఁ గావింతు
నని యెంచి పిచ్చి మం - దును దినిపింపఁ
బుట్టుల యెఱుఁకువ - పొందిన వారి ౪౪

నది యేమి యేని చే - యఁగ లేదు కాన
నెప్పటి యట్లుండ - నెడ్డయై రాణి
చదువు సాములు లేని - చండి నొక్కరుని
వెదకి తెప్పించి యొ - ప్పించి యమ్మగువ
మణి మేఖల తనకు - మక్కువ వలపు ౬౦

కత్తియ యని దాని - కాయంబు నందు
కలయిక చిన్నెలఁ - గాన్పించి తనకు
వశ మైన దని పుర - వాసుల కొప్పఁ
గల్పించి చెప్పుమ - కాసు లిత్తు నని
చేతి నిండుగఁ బోయఁ - జేకొని వాఁడు ౬౪

సుదతి కూర్చుండిన - చోటికి నేగి
మోఁకొక్కఁదనము చూ - పుచు నిల్చునంత
దేని వంచన మని - తెలిసి యా చెలువ
మం తము జపియించి - మానమ్మతోడ
మగ వేసమున నిల్వ - మడియండు కాంచి ౭౦

జంకుచు రాణి వా - సంబునఁ బురుషు
లుండ రీవింత యే - మో నిరయమునఁ
బడు నీమె దుష్ట భా - వము నేరకుంటి
నని వాఁడు పరువిడు - నంత సూనునకు
చెడుగు గల్గించిన - చెడిపను బ్రతుక

నిచ్చుచేలని నిచ్చ - యించి భరింప
రాని నోవున నోగి - రము వీడె నంచు
వ్యాజంబు గల్పించి - వాయువు లేని
గదిలో నడంప నా - కలి లేని మంత్ర
మున్నది కావున - నోగి జపియించి

కాన్యకంబు నొందమిఁ - గాంచి యా రాణి
చేష్ట లుడిగి మేను - చెమ్మగిల్లంగ
నమ్మ! తపస్విని - వగు నీకుఁ జెడుగు
పుత్ర దుఃఖమ్ముచేఁ - బొందఁ జేసితిని
మన్నింపు మని మ్రొక్కి - మణిమేఖలయును

రాహులు నసుఱు స - ర్పము హరియింప
బ్రదుకఁ జాలక శరీ - రముఁ గాల్చు నాఁడు
వానిక్కె యటు నిండి - వగచితి విప్పు
డోర్వక యేమేమొ - యొనరించి తిచట
నసుఱుల కేడ్చితో? - యొడలి కేడ్చితివొ?

ఒడలి కేడ్చితివేని - కొడుకును గొనుచుఁ
గాటఁ బెట్టిన కష్టఁ - గతిను లెవ్వారు?
ఉసుఱుల కేడ్చెదే - నొగిఁ గర్మఫలముఁ
దొడరి తా వే యొక్క - యొడలిలోఁ జొచ్చు
నిది యెఱుంగు శిలివి - యిలలోన నరిది ౯౪

తనయు జీవములకే - నెనరు చూపితిపి
అన్ని జీవుల యెడ - ననుకంప గొనుము
దేవి! నీతనయుఁ డా - తీరున నగుట
కున్నది కత మది - యెప్పుగ వినుము
వంట పాత్రము నేలఁ - బడి పగులంగఁ ౧౦౦

గినిసి పాచకు నజు - కిన పాప ఫలము
పాఁప నెపమ్మునఁ - బ్రాణముల్ దీసి
నిద్యాధరుని కత్తి - ప్రేటునఁ ద్రుంచె
ని పుష్పనమము చో - చ్చిన యది మొదలు
దైవము తెలుపు న - ర్థము తుది గాఁగ ౧౦౪

వివరించి యంతట - వెలఁది యిట్లనియె
పిచ్చిమందులు - నాకుఁ బెట్టితి గోల!
మఱు జన్మవృత్తమే - నెఱిఁగితిఁ గాన
మఱపు గూర్పఁగ లేదు - మానిని! మూర్ఖుఁ
డొకఁడు నీ పంపున - నొయ్యన రాఁగ ౧౧౦

మగ కూపు గొని యుంటి బెగడంగ వాఁడు
ఆఁకలి చెడు మంత్ర - మరసితిఁ గాన
నీవు చేసిన కుట్ర - నెఱవేఱ లేదు
కామ గమనమును - కామ రూపమ్ము
నెదఁ దలఁపఁగ నైతి - నేలందువేని ౧౧౫

పూర్వ జన్మంబునఁ - బొలుచు నాపతికిఁ
దల్లివై యుండు క - తన నీకుఁ జెప్పుగు
గలిగించు దుష్కర్మ - ములఁ దొలఁగించు
తలఁపుతో నీదోస - ముల లెక్క గొనక
నిలిచితిఁ దెలుపంగ - వలసిన వాని ౧౨౦

వినిపించుచుఁ టిని - వినుము శ్రద్ధమెయి
ధరణిపుల్ న్యాయంబు - తప్పి చరింపఁ
బ్రజలును తార్మాఱు - పడిన దేశమున
నిల్లాలి నొక్కతె - నిలుచోఁడు వీడఁ
దనయుని వీడి యా - తన్వి యొంటిమెయి ౧౨౫

నిచ్చ వచ్చిన కడ - కేగి యిచ్చించు
తీరునఁ గులటయై - తిరుగుచు నుండ
నా యమ కొడుకు బ్రా - హ్మణుఁ డొక్కరుండు
పెంచి పెద్దగఁ జేయఁ - బెరిఁగి యాకులట
నెఱుఁగక కామిం చి - యెఱిఁగిన పిదప ౧౩౦

మరణించుటయు, దప్పి-మానుచు వేడ్క
నెండ మావ్రులఁ గని-యెలసిన హారిణిఁ
గరువు జాఱఁగ వడిఁ-బరువిడు దాని
వేఁటకాఁ డమ్మున-వ్రేయ నా జింక
పటను గని మతి-చెడి తపియించి ౧౩౫

కో యని కోపెట్టు-గో డాలకించి
నిట్టూర్పుతోఁ గంట-నీరమ్ము కార్చి
కరఁగి యవ్వేఁటరి-మరణించుటయును
మదపుటేన్గు నెదుట-మత్తున నేగి
దంతమ్ము లాగ త-డ్డంతిచేఁ బొడువఁ ౧౪౦

బడి యిలుగుట త్రోవ-ఫలమూట చూచి
మఱచితివో? కల్ల-కఱుదు లాడుటలు
ముఖ్యవృత్తిగఁ గొన్న-మొఱకలొనర్చు
క్రూరకర్మ ఫలమ్ము-కుడువమి గలదె?
దొంగలు పొండెడి-దుఃఖమ్ము లివ్వి ౧౪౫

యని వివరింపంగ-నవసర మున్నె?
ఇవి యైదు జగమున-నిడుములఁ గూర్చు
నని యని వదలంగ-నర్హాలు జనులు
చదువుటయే కాదు-సదూహణమ్ము
కనలు వీడిన వారె-కఱచిన వారు ౧౫౦

జగతిని జీవించు-జను లెవ్వారనిన
నున్నది వేదల-కొసఁగెడి వారు
జగము నెఱిఁగిన-చతురు లేరనఁగ
నొచ్చు వారల గొడ-నొగు లూడ్చువారు
బాములఁ దొలఁగించు-పరమార్థ తత్త్వ

మెఱిఁగిన ప్రజ్ఞాను-లెల్ల జీవులె
సమదృష్టి నెనరు ని-చ్చలు చూపువారు
అనుచు విజ్ఞానతో-యమ్మ్ర ప్రోక్షించి
రాజమదేని క-రఁబులఁ బోసి
తనయ దుఃఖాగ్నికి-మన మింధనముగ

మే నెరియించెడి-లోని యంగదను
రత్నమేఖల యార్ప-రంజిల్లి చిల్ల
పడిన నీరము వలె-భావంబు తేఱి
చలమును వీడి ని-శ్చల భక్తిమీఱఁ
జూఁగిలి పడ నామె-సమ్మతి గొనక

యిది యుక్తపద్ధతి-యెట్లగుఁ జెపుమ?
పతికిఁ దల్లివి రాజ-పత్నివి యనుచు
మణిమేఖలయె మ్రొక్కె-మహిపతి సతికి.

---

౨౪. గోపుత్రకు దేశము చేరుట

మానవేశ్వరసుతు - మనసును మార్చి
ముదివేశ్య తనసేయు - మోసంబు వలనఁ
గాంచను కత్తిచే - ఖండింపఁ బడియె
నుదయుఁ డనెడి వార్త - బెదరు తోడ విని
రాణి పాదములఁ జి - త్రావతి తెలిచి ౪

సాధు తాపసులు ప్ర - సాదించి నట్టి
పదునొకండుగురుచు - వాసవుని సభ
నభినయ దోషంబు - నంది శాపమున
నసుధపైఁ బుట్టిన - వారైదుగురును
ముని కోపమున జయం - తుని తోడ భూమి ౧౦

సూటి జనించిన - నూట నల్వంద్రు
పాకారి యెదుట నూ - ర్వశి శాపమంది
నా కులంబునఁ బుట్టు - నాతి యొక్కతయు
వెరసి నూటిరువ దొ - క్కరు నొక్కచోట
నొక రూపమునఁ బుట్టు - లొందిన కరణి ౧౪

నొప్పారు మాధవి - యిప్పుర మందు
పుట్టు నాఁటంగోలెఁ - బొందు నాదుఃఖ
మెవ్వరు నొంద రి - లేశ్వరు దేవి!
గణిక లందెల్లరఁ - కంటె నెక్కుడుగ
రోయి యొసంగిన - ప్రోడ కోవలుఁడు ౨౦

మరణించె నని విని - మాధవి మునుల
పల్లెఁ జొచ్చుట దాని - పట్టి పాత్రంబు
చేపట్టి యిల్లిల్లు - చేరి బిచ్చంబు
గొనుట నవ్వంగఁ ద - గుంగాక యూట
పనితల కిది యుక్త - మన రెట్టివారు

కాన నిమ్మడఁతుక - చే నుదయునకుఁ
గలిగె నంతియ యని - తలఁపంగఁ జనదు
రమణులచే నగ - రము పొందు నిడుము
లెన్నఁ దరమ్మగా - దిది యొండు వినుము
ఉప్పళంబున గొప్ప - తిప్ప యిసుకను

పొంగుచు నున్న త - రంగముల్ తాఁకు
పొన్నతోఁటను రాజ - పుంగవు నెమట
మాధవమునఁ దావి - మలసిన చోట
నొకప్రక్క నొ టిమై - నొక్కర్త కానఁ
బడ నీమె యెచ్చటి - కాంత యెందుండి

యిట వచ్చెనని సుంత - యెఱుఁగక మరులు
గొని కను కంటిలో - వినుఁ చెవి యందు
తిను నోట వాసన - గొను ముక్కునందు
తాఁకు నెఱుక గల - తనువున యందు
విజయ ధన్వియగు పూ - విలుతుని మ్రొక్కె

కంకేలి మూమిడి-కలువ పద్మన్ము
పరువ మందు విరియు-విరియంప తావి
వీవంగఁ బెక్కు-ద్రి-వీపులఁ గనిన
రాజా పడఁతి పద-రాజీవములకు
నెఱఁగి త్వత్పద సేవ-కరుణింపు మనఁగ ౪౫

సరి యని యొకనెల-ధరణీశుఁ గోడఁ
జెలువ యుండియు మీఁదఁ-దెలుపక పోవ్ర
పిదప నెచ్చట డాఁగె-వెలఁదుక యనుచు
విభుఁ డెల్లయెడలను-వెదకుచుండంగ
నీటఁజొచ్చిన యట్లు-నేలను మునిఁగి ౫౦

చంద్ర సూర్యులఁబట్ట-జరగిన కరణి
నింగికి నెగయుచు-నీటను నడచు
చారణుం డగపడ-జనపతి మ్రొక్కి-
దేవ సమాన! నా-జీవ సమాన
యిట డాఁగె నెటకేగె-నెఱుఁగ సుంతయును ౫౫

ఎటోఁగి యుండినఁ దెల్పుఁ-డీ యని కేలు
మొగువంగఁ జారణ-ముఖ్యుఁ డిట్లనియె
నీ లతాతన్వి-నేఁ గాంచలేద
యైన నాచెలిఁ బూర్వ-మరయుదు మిమము
నాగదేశము నేలు-నరపతి దేవి ౬౦

నవమాలిక యనెడి - జవరాలి గర్భ
మంచు పీలివలయ - యను కన్య పుట్టె
నట్టి దినమున సూ - ర్య కుల మహీంద్రుఁ
జేరి చూలు ధరించి - చేరు నిచ్చటికి
నని యొక దైవజ్ఞుఁ - డట వచియించె

నాకన్య యది యింక - నటనుండి యిటకు
పుత్రుఁ డేతెంచును - పూఁబోఁడి రాదు
వెతనొందకుము ముఖ్య - విషయంబు వినుము
జిష్ణు నుత్సవ మీవు - చేయని నాఁడు
నీ మహానగరమ్ము - నీరధిఁ గలియు

నని మణిమేఖల - యన్నది దీని
కేంద్ర శాపము గల - దిది తప్ప దంద్రు
అట మహానగరమ్ము - నిట జనపతియుఁ
జెడుట సత్యమ్మని - చింతించి నగర
మంబుధిఁ గలయనీ - యని యింద్రు నుత్స
వంబును మఱవంగ - వలదని యతఁడు
వెడలిన మొదలు తుం - దుడుకు పోవమిని
తనవేగ మఱఁతి యు - త్తల మందునేని
దేవి కినియు నంచ - దిగులు నొందితిని
నన్మానసంబుతో - జనియించి నట్టి

యతివను నాయింటి - కనుపును యనుడు
రాజమదేవి యీ - రాణ వచించె
కల్లు వలపు హింస - కల్ల చౌర్యమ్ము
నను పెద్ద లేవ గొ - నిన వాని ముఖ్య
ముగఁగొన్న మీవశ - మున నుండి మనుట

యపవిత్ర మని జంకి - యరుదెంచు చెలువ
నీతోడ నేతెంచి - నీ యిల్లు చొరదు
మాయొద్దనుండు న - మ్మాన్య లీల ననె
మణిమేఖలా స్థితి - మాధవి విన్న
యంత శుద్ధ జలమ్ము - నందు దుమ్మువడఁ

గలఁగిన తీరునఁ - దలఁగని చింత
సుతమతికిఁ దెలిపి - స్రుక్కి యవణ
మునికి విన్నించి యా - తని తోడ రాజ
పత్ని కడకు రాఁగఁ - బ్రభుని దేవియును
మాయు చిత్రావతి - మణిమేఖలయును

తపసిని కాంచి నం - తన లేచి యెదురు
చని కేలు మొగిచి త - చ్చరణ పద్మములఁ
బడ నతండును మతి - వర్ధిల్లుత మన
రాజమదేవి య - వణ మునీంద్రుఁ
బసిఁడి గద్దియ నుంచి - వలగొని స్రొక్కి

స్వామి! యేఁడులు పెక్కు - చన్న యాపిదప
నాపుణ్య ఫల తతి - మీపాదములను
నొప్పించి యిచటికిఁ - దెప్పించె నాలక్ష్మి
సన్నగిలకయున్న - సడలిన మేను
పెక్కేండ్లు నిలిచి యీ - పృథివి జీవులను ౧౦౫
పావన మొనరించుఁ - గావుత మనుఁడు
నమ్మునీంద్రుం డిట్టు - లను రాణితోడ
నురు తపఃకాయమ్ము - నొందితి నైనఁ
గ్రుంకుచునున్న సూ - ర్యుని పోలియుంటిఁ
బుట్టిన వారలు - ముదిసిన వారు ౧౧౦
తెగులొందు వారలు - తెగిన వారగుట
స్వాభావిక మ్మీ యా - శ్చర్యమ్ముకాదు
* ఎన్న నవిద్య సం - స్కృతియు విజ్ఞాన
మును నామరూపముల్ - గనఁగ షడాయ
తనము స్పర్శనును వే - దనమును తృష్ణ ౧౧౫
మమత భవమ్ము జ - న్మము కర్మఫలము
ననెడి పండ్రెండుఁ బా - వనులు విజ్ఞాన
మున నెఱుంగుదు రట్లు - కనుఁగొనలేని
లోఁతు రౌరవము వి - లోకించు వారు
ఇఁకనవిద్య యనఁగ - నేర్పడ వినుము ౧౨౦

---

* వీని వివరణము ముప్పదవ ప్రకరణమునఁ గలదు.

చదివి చదువువాని - మదిఁగొనలేక
యెటోఁగిన యదియును - మఱచి కుందేటి
కొమ్మున్న దనఁగ ని - క్కమ్మనుకొనుట
జగములు మూట నీ - జగమె గొప్పదగు
జీవు లాఱు తెగలఁ - జెలఁగు నీ జగతి ౧౨౪

ప్రజలు వేలుపులును - బ్రహ్మలు నార
కులు మృగములు భూత - ములు ననఁగొప్పు
వీని గర్భముల ద్వి - విధ కర్మనలనఁ
బుట్టుచు సుఖ దుఃఖ - ములఁ బొందుచుండుఁ
జెడుగులఁ గలిగించు - చొడలునఁ దోఁచు ౧౩౦

కొల దొంగతనమును - వలపను మూఁడు
కాయ దోషములన - గణనకు నెక్కుఁ
గల్ల కొండెమ్మును - కటువాక్కు వ్యర్థ
వాక్కును నాల్గును - వాగ్దోషములకు
కోరుట కినియుట - కూడని చూపు ౧౩౫

నను చిత్త దోషంబు - లగు మూడుచేరి
పది విధములఁ గల్గు - ఫలము లెఱుంగు
నన్మతు లీ త్రోవఁ - జనకుండువారు
పోయిన మృగములు - భూతము ల్నార
కులుగ మనశ్చింత - గలిగి పుట్టుదురు ౧౪౦

పైని పండిటిని - వదలి శీలమ్ము
దాలిచి దానమ్ము - తల ధరియించి
ప్రజగ వేలుపులుగ - బ్రహ్మలు గాఁగఁ
బ్రభవించి సత్కర్మ - ఫలముల మోద
మునఁ గుడుతురు పుణ్య - మొనరించు వారు ౧౪౫

మీర లీధర్మముల్ - మేకొని వినుఁడు
మణిమేఖలా! నీవు - మఱుజన్మ మెఱిఁగి
యున్నఁ దక్కినవియు - విన్న యామీఁద
వచ్చిన నీకు నీ - పద్ధతుల్ వీని
యంతర్విభాగము - లాదట వినుతు ౧౫౦

నని మునీంద్రుఁడు లేవ - మణిమేఖలయును
లేచి యాతని పజ్జ - లేజ యుగమున
కెరఁగి మెల్లరు మీర - లిమ్మహామహుని
పలుకుల మఱవక - పాటించి నడవుఁ
డేనిట వసియింప - నీక నిచ్చగింపఁ ౧౫౫

గాంచినవారు భూ - కాంతుని పుత్రు
పాలి మృత్యువనుచుఁ - బలుకుచుండుదురు
గోపుత్రకుని పురిఁ - గోరికఁజేరి
యవ్వలఁ బరిపూత - మగు మణిపల్ల
వమ్మును సేవించి - వంజికిఁ బోయి ౧౬౦

పత్ని దేవతకు నే-వలుచేసి యెల్ల
కడలఁ జరించి స-త్కర్మ లొనర్తు
నాపద నాకగు-నను చింత యుడుగుఁ
డని వారలకు ప్రొక్కి-యత్తటి క్రాఁగి
కరఁగిన బంగారు-కరణి సూర్యుండు ౧౬౫
కనఁబడి యస్త మిం-చిన సంజవేళ
మండపమ్మునకుఁ జం-పావతి గుడికిఁ
జని సేవ లొనరించి-స్తంభ ప్రతిమకు
దండంబువెట్టి యం-తర్వీథి నెగిరి
చని పుణ్యరాజు ప-ట్టన సమీపమున ౧౭౦
సుమ వనమ్మున దిగి-శ్రమము దీర్చుకొని
యటఁగల యొక ముని-యడుగుల కెరఁగి
యీ యూరి పేరేది?-యేలు రాజెవఁడు?
అని యడుగఁగ నతఁ-డనియె నీరీతి
నిది నాగపురము-నేలెడి జోడు ౧౭౫
భూచంద్రుండను-భూపాల సుతుఁడు
సార్థక నాముఁడై-చను పుణ్యరాజు
అతఁడు పుట్టిన యది-సుత మింట మొగులు
కురియకుండుట జన-మెఱుఁగదు గిరులు
తరులు క్షేత్రమ్ములా-తత ధాన్యవితతి ౧౮౦
నొసఁగు నాధి వ్యాధు-లొనరవు ప్రజకు
నని రాజు శీలమ్ము-మని రాజు పలికె

౨౫. గోపుత్రకుతో మణిపల్లవము చేరుట

రాజు డేవేరితోఁ-బ్రసవ వనంబుఁ
జొచ్చి యచ్చట ధర్మ-సూన్మత వ్రతుఁడు
గురుఁడు ధర్మశ్రావ-కుని పదమ్ములకు
మ్రొక్కి యంజలి పట్టి-మని మాన్య వలన
సుకృత దుష్కృతములు-సుఖ దుఃఖములును ౫

జన్మగతులు ద్వాద-శ నిదానములును
మొనయు నిత్యానిత్య-ములు స్వభావమ్ము
బంధముల్ తెగఁ ద్రెంచు-పద్ధతుల్ నరవి
నెఱిఁగి బుద్ధుని యవ-తరణ మోపికను
విని యాఁడు తోడింత-కనని లతాంగి ౧౦

కామ వికారమ్ము-కనుల చాపలము
కాంచక చేత భి-క్షాపాత్ర మూని
సాటి యెవ్వరు లేక-సద్ధర్మ సమితి
విను నీమె యెవరని-వేఁడు రాజునకుఁ
గంచుకి నినమిత-గాత్రుఁడై పలికె ౧౫

నేరేటి దీవి నీ-నెలఁతను పోలు
వారలు వెదకిన-లే రీమె వృత్త
మెలమిఁ జోళాధిపు-చెలిమి నాసించి

కలమును కావేరి - గట్టున నిలిపి
పురము చేరితి నట - గురుతపశ్శాలి

యఱవణమౌని యీ - యతివ వృత్తంబు
తెలిపినాఁడని మున్నె - తెలిపితిఁ దమకు
నటనుండి యీయెము - యిట కేగుదెంచె
నన మణిమేఖల - యవనీశ తిలక !
నీ చేతి పాత్రమే - నాచేతి కిపుడు

వచ్చిన యది వర - భాగ్యంబు కలిమి
నంతరంగ కలంక - మందిన కతన
మఱచితి తొలుజన్మ - మెఱుఁగవ యైన
నిపుడు నాఁబట్టి యం - చెఱుఁగమి వింత
మణిపల్లవముఁ బ్రద - క్షిణ మాచరింప

కున్న బంధమ్ముల - నొనరించి క్రుంచు
జన్మస్థితు లెఱుంగఁ - జాలవు సుమ్ము
ఱట కీవు రమ్మని - యతనితోఁ బలికి
యటనుండి యెగిరి య - హార్నతి పశ్చి
మమున వ్రాలక మున్నె - మహిమీఁద వ్రాలి

యలలు పరవి తావి - కలిమిని దెలుపు
తీరమందెల్లెడఁ - దిరుగుచు వచ్చి
మణిపల్లవము ప్రద - క్షిణము ముగించి

బుద్ధ పీఠికఁగాంచి - బ్రమొక్క నిల్చుటయుఁ
దన్మణి పీఠి స్వ - జన్మ వృత్తంబు ౮౦

వినిపింపఁ గాయ గ - ట్టను నేటి దరిని
బ్రహ్మ ధర్ముని ఐద - పంకజములను
దరిసించి నేవించి - ధర్మ సంగతులు
విని వినుతించి [1] పృ - థ్వీపుతో నవంతి
కరుసు వారలకుఁ బ్రి - యమ్మున మృగము ౮౫

లుగ మజి నారకు - లుగ భూతములుగఁ
బొనరించు దుష్క - ర్మ - ములు [2] పది విడుఁడు
వీడిన మీరలు - వేల్పులు గాఁగ
మనుజులుగాఁగ బ్ర - హ్మాలుగ నయ్యెదరు
కాన సత్కృతి [3] దశ - కమ్మును విడక ౯౦

యెడ వీడక శ్రమలఁ - బడియుఁ జేయుండు
పండిత వరుఁడు స - ర్వజ్ఞుండు జగము
నుద్ధరించుకొఱకు - నొక్కఁడై తోఁచు
విభుని ధర్మమ్ములు - వినువారు గాక
వలవని జన్మముల్ - తొలఁగించు కొనెడి ౯౫

---

1. పృథ్వీపుఁడు హస్తిపతి.
2. కొల మొదలగునవి.
3. అహింస మొదలగునవి.

వారలు గా రని - వార్యమూ మిత్తి
యరుదెంచు మును ధర్మ - మూచరింపుండు
అని వివరించి జి - హ్వాయనెడి కొడుపు
గొని వాయి యను పల - కను గొట్టి తెలుపు
నుపదేశముల విని - సుపవిత్ర చరణ ౬౦

ములఁ జూఁగి నినుతింప - బలు కటు వార్త
వినిపించితిరి దీని - నిని కతమున్నె ?
యనివేఁడ బుద్ధుండు - జనియించు మున్నె
బలభేది యాసీతి - నిలిపి యున్నాఁడు
బుద్ధదేవునిగాక - మోవదు పీఠి ౬౫

పీఠిక మోసిన - పిమ్మటఁగాక
వాసవుండు నుతించు - వాఁడు కాఁడుచుమి
అచటి కేగినఁ బూర్వ - మందలి జన్మ
వృత్తమ్ము లాధర్మ - పీఠిక తెలుపు
నని ప్రసాదించెఁ గా - వున నిష్ట నాకుఁ ౭౦

దమము తోలఁగఁ బురా - తన వృత్త మెల్లఁ
దెలిపితి సత్తప - స్వుల నాకు-లెపుడు
సఫలమ్ములే యని - సన్నుతినేసెఁ
బుణ్య రాజచ్చటఁ - బుష్పవనమ్ము
విడిచి యంతి పురిఁ బ్ర - వేశించి యచటఁ ౭౫

దల్లి పశువుగాఁగఁ - దండ్రి తపసిగ
వచ్చు జన్మము ముని - వలనఁ బ్రభోగు గమి
చుట్టక యట నొక - సొన్నంపు గ్రుడ్డు
నందడంగినదియు - నాతని కరుణఁ
బుత్రులు లేకుండు - భూమిచంద్రుండు ౮౦

ఁని పోయినదియును - తన తల్లియైన
యమరసుందరి యను - నయ్యమ వలన
విని చాల చింతించి - వెనుక జన్మమునఁ
దల్లి చేసినదియుఁ - దత్పూర్వగతులు
గమసించి మది-గుంది - ఘనుల సేవించి ౮౫

నాటకంబులఁ గాంచి - పాట లాలించి
దేవేరి యలుకను - డెలిసి ప్రచ్ఛఱఁగఁ
బదముల సన్నిధి - వ్రాలి యామిూఁద
కుచముల పైని కుం - కుమ రేఖ వ్రాసి
తుఱుమున విరిసరుల్ - తుఱిమి మొగ్గలను ౯౦

పోలిన చిఱునవ్వు - పోల వీక్షించి
మోమునందురునందు - మొలచిన నల్ల
కలువల నెఱ్ఱని - కొలుకులు కలఁక
చెందంగఁ బువ్వుట్మ్మి - చెఱికు సింగాణి
మరుఁడు తడవఁ గామ - మద్యంబు నాని ౯౫

యాడుట తనలోనఁ - గ్రేడించి దొసఁగు
తొలఁగ వీడుట మంచి - తోయమించెంచి
మహిమాన్వితుంకు ధ - ర్మ శ్రావకుండు
నా వీనుల మొదట - నాటిన విత్తు
మణిమేఖలయును కా - రణ మాటవలన ౧౧౦

భంగమేమియులేక - ఫలియించె నేఁడు
నిక్కమనుచుఁ బుణ్య - నృపతి పల్కఁగ
మనసు మాఱెను మన - జనపతి కనుచు
జనమిత్రుఁడను మంత్రి - వినుతించి మఱియు
విజయీభవ నృపేంద్ర! - విభవ దేవేంద్ర! ౧౧౪

ఈవు పుట్టక పూర్వ - మీదేశమందు
వానలు లేమిని - పంటలు లేక
తల్లి బిడ్డల గొదఁ - దడవక తాను
మఱుఁగుగ భుజియించు - తెఱఁగు దేశమున
జనియింప మండు వే - సఁగిని మేఘమ్ము ౧౧౭

తోఁచె ననఁగ నీవు - తోఁచి జలమ్ము
నించి తంతటఁ బ్రాణి - నికురుంబమునకు
వాన తప్పకపడెఁ - బంటలు బలిసె
నాఁకలి మైను దగ - లంతరించినవి
నీవేగు తరువాత - నీదేశ జనము ౧౧౮

తల్లిని నీఁగిన - పిల్లల కరణి
గోడు గోడను ధ్వని - గుడికొనఁ గుంద
రక్షణ స్థితిలేక - రాయిడి పడఁగ
వీడి నీవు ముగితి - వేఁడితివేని
స్వార్థపరుఁడ వను - జన నింద యబ్బుఁ ౧౨౦

దన మేలు కొఱకుఁ జిం - తనము సేయుకయ
పరులఁ గావఁగఁ బాటు - పడిన యీ బుద్ధు
పద్ధతి యిదికాదు - పరికింపు దేవ!
యని పల్క- విని త్రోడు - మణిపల్లవమును
వలగొన నెంచిన - బలితంపుఁ గోర్క- ౧౨౫

నడఁపంగ లేక రా - జ్య విచారణమ్ము
పౌర రక్షణమును - బంధు రక్షణము
నీ యది క్రమ్మఱి - నే వడి వత్తు
నని నావికుల నొక - లాయత్త పఱుప
రప్పించి కడలి తీ - రము చేరి కలము ౧౩౦

నెక్కి- హుటాహుటి - నేగ నాయోడ
మణిపల్లవ ద్వీప - మున నిల్వ కవల
నా సమీపమ్మున - నరుగుట గాంచి
మణిమేఖలయు లోన - ఘన మోద మంది
దాసి ప్రభునితోడఁ - దత్తీర భూమిఁ ౧౩౫

జూచుచు దీవిని - చుట్టి రాజేంద్ర!
యరయుము జన్మ వృ - త్తాంతముల్ దెలుపు
ధర్మపీఠమిది వం - దనము చేయుమన
నాతండు వలగొని - యాంజలి పట్టి
మ్రొక్కి నిలువ రాజు - పూర్వ వృత్తంబు

కరతల మందుండి - కాంచెడి వారి
మోము చూచెడి యద్ద - ముం బోలె రత్న
పీఠము చూప న - ద్విభుఁడు నాజన్మ
మెఱిఁగితి నిడుమలు - పరుగులు వాఁజె
మధుర యందున్న చం - పావతీ దేవి!

నడురేయి బోరునఁ - బడు వానయందు
కడుపులఁ గాల్చు నాఁ - కటి బాధవలనఁ
జీఁకటి కంజక - చేరి మండపము
తిరిసి తినెడి నన్ను - దఱిసి వేఁడంగ
వారి కన్నంబిడ - వాంఛించి యేఁడ్చు

నను గని నాడు వా - నలు లేక వరటి
నను తఱుఁగని పాత్ర - నాచేతి కొసఁగి
బిచ్చ మెత్తెడి పని - వీడి బీదలకు
నన్నదానము సేయు - మని యానతిచ్చి
భవ దుఃఖములఁ బాపు - భారతీదేవి!

తెలివి తేటలఁ బ్రసా - దించెడి తల్లి !
అమరులకైన బ్ర - హ్మలకైన నాలక్ష
కలుచ గడుగు నీ వి - మల చరణములు
మఁతి మతి పుట్టిన - మఱనను తల్లి
యని వినుతించి య - య్యవనీశ్వరుండు

మీఱు వేడ్క - ను మణి - మేఖలతోడ
నిర్ఋతి దిశం జని - నీరజాకరము
గోముఖి కడఁ బొన్న - గున్న పెన్నిడ
నుండ నద్దీవి యం - చుండెడి ద్వీప
తిలక యటకు వచ్చి - దీవించి మున్ను

చేత నన్నము గొని - జీవులఁ గాచు
పావన చారిత్ర ! - వచ్చితి విటకు
నాఁడు మఱచి నిన్ను - వీడిన వాఁకు
క్రమ్మఱు నటి వచ్చి - కాంచి నీ స్థితిని
నీవలె జీవముల్ - నీఁగి రిచ్చటనె

యవ్వణిజుల మేని - యస్థి రాసులివి
వారితో వచ్చిన - వారలు చావ
మిగిలిన యెమ్మెల - మిట్ట లియ్యవియు
విరిసిన యా పొన్న - తరువు పెన్నిడఁ
గెరటాలు చేర్పంగఁ - దెరలిన యిసుక

కప్పలో నీయెంప - గూఁడు పూఁడినది
నీప్రాణములఁ బట్టి - నీవ తీసితివి
నీప్రాణమ్ములకుఁ గ - నికరించు వారి
ప్రాణములం గూడఁ - బాపితి వీవు
ఘన హింస్రకుండవు - గద ! యట్టి నీవు ౧౮౦

పార్థివేంద్రుఁడ వై న - వై చిత్రి కంచె !
పలువురు ప్రొక్కెడి - పాత్రంబు గొన్న
యో మణిమేఖలా ! - నీ మహానగర
మంబుధిలోఁ బొచ్చి - యడఁగి పోయినది
నాగదేశము నేలు - నాథుండు రత్న ౧౮౫

కంకణు సుత వీలి - కంకణ యనెడి
సుందరి సూర్య వం - శ్యుండగు రాజు
వలనఁ గాంచిన తన - పట్టితో వచ్చి
యీదీవి వలగొని - యిందుండు నిలుపు
మణి పీఠమును ప్రద - క్షిణము గావించి ౧౯౦

ప్రణుతించు తత్తని కం - బళ సెట్టి కలము
రాఁగ నతని పాలి - కేగి యా రమణి
రాకుమారుఁ డిచ్చుండు - కై కొని పోయి
యతని కొసంగుమ - యని యాతఁ డతఁడు
మోదాతిశయమున - ప్రొక్కి యాయమకు ౧౯౫

బాలకుఁ గొని రేవు - వదలి కలంబు
నడపుచుఁ బోవు నా - నాఁడె చీఁకటిని
కరడుల తాఁకునఁ - గలము వ్రీలినది
అందలి వారలు - కొందఱు రాచ
బిడ్డఁ డబ్బిఁ బడుట - విభునకుఁ దెలుప

నాతండు కొడుకున - కై న యాపదకు
మది నోర్వఁ జాలక - మణి నీఁగుకొన్న
నాగంబు కరణిఁ గా - నలు నబ్ధి దరులు
వెదకుచు నుండంగ - వేల్పుల జేసి
పబ్బంబు నప్పుర - వరము వఁ గనినది

మణిమేఖలాదేవి - మది నోర్వలేక
పుగముఁ దరంగలు - ముంచుఁ గాక నియె
నా శాప వశమున - నంభోధి రేఁగ
నలలు పెల్లుగ వచ్చి - యవ్వీటి బ్రిఁగ
నొంటి యై యొందొ - యొడయండు వోయె

మాధవియుఁ సుత - మతియు నటువణ
ముని యుఁ దొలఁగి వంజి - పురిఁ జేరినారు
పలువురు సేవింప - వనధిని గాచు
నా దేవి వచియించి - నది విన్న నీవు
పరిలపింతువు సుమ్ము - త్వదంశ పూర్వ

మణిమేఖలా దేవి - గొని కాంచి విడుచు
తఱి నతఁ డొనరించు - దాన వృత్తంబు
నఱవణముని తెల్ప - నట విందు వనుచు
ద్వీప తిలక యేగు - పిమ్మట రాజు
పలలమ్ము లేని యె - మ్ములఁ గూడు కట్టు ౨౨౦

వీడి సున్నంబున - విరిసిన కరణి
నుండు దానిం గాంచి - యుమ్మలికింప
నేమి కాంచితి ? వింత - యేమున్న దిందు
నీ దేశముం జేరి - నిన్నిట కేను
పిలుచుట నీ పూర్వ - వృత్తంబుఁ దెలిపి ౨౨౫

నీ కీర్తి యీ దీని - నేచేటి దీవి
నిలుపంగఁ గాని యి - ట్లిలయింపఁ గాదు
రాజులు తామె ధ - ర్మము లాచరించు
చున్నచో దోసంబు - లూహ్యంగ వలయు
నవసరమే యుండ - దవనీశ చంద్ర! ౨౩౦

అట్టి ధర్మంబు లే - వంచు వేని విను
విని విశ్వసింపుము - నిని మఱవకుము
జనుల కెల్లరకును - తినఁ దిండి కట్ట
బట్టయు వసియింపఁ - బట్టును గాక
వేఱేమి వలయును ? - పృథివీశ ! యనుడు ౨౩౫

నరపతి యిట్లను - నా దేశమందు
పరుల దేశము లందు - పాటించి నాకు
నీవుపదేశించు - నెఱి యొనరింపఁ
జనువాఁడ నా పూర్వ - జన్మంబుఁ దెలిపి
నన్నుద్ధరించితి - నిన్ను నే వీడఁ — ౨౮౦

జాల ననఁగ నామె - జాలి నొందకుము
నీ విచ్చటికి రాఁగ - నీ కొఱ కడలి
వా యెత్తి పిలిచె నీ - పాలిత భూమి
కలమెక్కి- చను మేను - *కరువ్వూరి కేగు
దాన నంచేగె నం - తర్ధార్థ మందు. — ౨౮౫

---

౨౬. వంజి చేరుట

మునువీథిఁ జని మణి - మేఖల యంతఁ
దనియని ప్రేమతోఁ - దల్లి కన్నగిసి
తండ్రియై దాతయై - తనరు కోవలుని
విగ్రహములఁ గాంచు - వేడ్క తొలాడ
గుడి వల గొని చొచ్చి - కడు భక్తితోడ

---

* వంజి, కరవ్వూరు, కరూరు చేర రాజధాని పేళ్ళు.

క్రమొక్కి నిలిచి కేలు - మోడ్పు ఘటించి
పలు విధముల నా మో - క్రబస్తుతి చేసి
సహా మరణమ్మును - సత్తపోవృత్తి
గొనక పాతివ్రత్య - మునన నీ పాడి
నెఱవేర్చు హేతువు - నెఱి తెల్పు మనుచుఁ ౧౦

బలవించుచు నిలువఁ - బత్ని దైవంబు
పలికె నిట్లనుచు నా - పతి కబ్బినట్టి
యిడుమ కోర్వఁగలేక - యీరస మూని
పురమును దహియించు - తఱి మధురాధి
దేవత కనఁబడి - తేఱి నిట్లనియె ౧౧

నియ్యది మీ పురా - కృత కర్మఫలము
జగతిఁ గళింగ దే - శమ్మున దాయ
లగు నృపతులు వసు - వసు వాఁడు కొమరుఁ
డను వాఁడు వేఱు సిం - హపురంబు కపిల
పురము నేలెడి వాఁడు - ఘ్రాని వైరమ్మ ౧౨

పోరున కేగక - తీఱకుండు తఱి
ధనము సంపాదింపఁ - దలపోసి పెక్కు
వగల నాఁకొమ్మలై స - గలఁగై కొనుచుఁ
జెలువయై నీలతో - సింహపురమ్మ
చేరి గుట్టుగ నుండె - బేరి సంగముఁడు ౧౩

వానిని గని ధాన్య - వణిజు లీరసను
గుజ కుజ యోయి యూ - కువలయేశ్వరుని
యధ్యోగి నీపతి : యుఁగ నొప్పు భరతు
నఁడు డెల్ప నాతఁ డా - నగల వర్తకుని
గొని పోయి యరుల వే - గని నరపతికిఁ .. 30

డెలిపి నిర్దోషిని - పాలియించె నతని
సతి దిక్కు లేనిదై - వెతగొని కుంది
పలవించి పలవించి - పర్వత మెక్కి
పడుచుఁ దా నిడిన శా - పము ఫలియించె
ననియెఁ బురాకృత - మది వీడునేమి ? 34

అవలను కినక చ - ల్లాఅమి వలనఁ
బురము దహించితిఁ - బుణ్య కర్మముల
వలన వేల్పుల మైతి - మిలఁ జేయు సుకృత
దుష్కృత ఫలము లే - ల్లోయూన నైనఁ
గుడుపక వీడి యె - క్కడకును పోవు 40

పై లోకమునఁ గొన్ని - ఫలియింపకున్న
భువిని జన్మంబులఁ - బూనిచి కుడుపుఁ
గావునఁ బుట్టుచుఁ - గడచుచుఁ బూర్వ
సంగతుల్ మఱచుచు - జన్మపయోధి
మునుఁగుచుండుము ముక్తి - గనలేమ తుదకు 44

వర్ష మ్మ్మ సతత మ్మ్మ - పడుచుండు మగధ
దేశలక్ష్మికి నేటి - తిలక మై యొప్పు
కపిలవాస్తువ్ర నందు - కడు సార్థకముగఁ
* బారమిత లలవి - మీఱి నిండించి
పావనుండగు బుద్ధ - భానుండు పొడమి ౪౦

బోధి మూలము చేరి - బోధించినట్టి
నాల్గు సత్యంబులు - నలువుగఁ బదియు
రెండయిన నిదాన - రీతులు దాని
నాళ విధానముల్ - నయముగఁ దెలిసి
దుఃఖవిము క్తిని - తోడ్తోడ నొంది ౫౫

చక్రవాళము లోని - జగ మెల్ల యెఱల
ధర్మ కిరణములఁ - దనరించు వేళ
నింద్ర విహారమ్మ్మ - లేడింటి గట్టు
వేళ దుఃఖ గతులు - వీడి కారుణ్య
హృదయమ్మ్మతోఁ దెల్సు - సదమల ధర్మ ౬౦

వచనముల్ విని మేను - ప్రశమమ్మ్మ నొంది
ప్రభవమ్మ్మ వదలి ని - ర్వాణ మందుమము

---

*పారమిత = ఒడలు ఆవయవములు అగ్గము గలిగి రూపొంద దానాదులను పూర్ణమట. ఇవి పది. ౧ దానపారమిత. ౨ శీలపారమిత. ౩. క్షమాపారమిత ౪. వీర్యపారమిత. ౫. ధ్యానపారమిత ౬. ప్రజ్ఞాపారమిత. ౭. ఉపాయపారమిత. ౮. దయాపారమిత. ౯. బలపారమిత. ౧౦. జ్ఞానపారమిత.

అట్టివారల మయ్యో - నధిక కాలమ్మా
ఎట్టివారల కేని - బుద్ధి చేయుదుము
కన్యకా ! యీయూరఁ - గ్రామమున నేగి
పలుపుర మత ధర్మ - ముల విని తేఱు
నర్థంబు లేదని - యరసిన పిదప
బుద్ధ దేవు పిటక - పద్ధతి ననుస
రింతు వనుచుఁ దల్లి - కీతిగఁ దెలిపి
యీమె యూఁడుది యని - యెపరును ధర్మ
మ ల వివరింపంగఁ - దలఁపరు గాన
వేఱు రూపము దాల్చి - వెడలుము యనఁగ
మంత్రంబు పఠియించి - మణిమేఖల యొక
తపసి రూపం బంది - డై వాలయములు
వేదికల్ శాలలు - విరుల తోఁటలును
కొలఁకులు నెలవుగాఁ - గొని యున్న మునులు
విజ్ఞానులును సత్య - విదులు పండితులు
నిండి చల్లన యైన - నీడల నుండ
బ్రసవింపని కరువు - ప్రసవించె ననఁగఁ
గుమరు కరూరఁ జెం - గుట్టువన్నఁ బుడు
సేనా శిరోగ్రంబు - చేరంగ నేల
నాడెల్ల నమ్మల - నాడనఁ గేలు

గల కొండ లనఁ దగు - కరుల యూథములు
తమలోన మిగుల వి - భ్రమ మందఁ దేరు
లశ్వముల్ వీరులు - నంబుద చయము
దిగు నంబుధి ముగంగఁ - దెంపునఁ గదలి
గంగ దరి నిలిచి - కలముల లోన
నుత్తర తీరంబు - నొగిఁ జేరి కనక
విజయులు మున్నగు - వీరుల గెలిచి
వారి బొమ్మికముల - పై శిల నెత్తి
తెచ్చి స్థాపించిన - ధీరుండు పైఁకి
బాగి పూసరములు - బాగుగఁ దాల్చి
చేర భూపుఁడు తన - కీరితి దెసల
వెలుఁగ బంగరు పడ - గలు పొలుపారు
పురమున హేతువుల్ - ముదిరిన వగుట

సత్య చతుష్కంబు - స్పష్టంబు గాఁగ
నలరారు కొఱకు నో - ప్పారె సారుగను.

౨౭. మత సిద్ధాంతములు వినుట.

సంశయ రహిత త - త్త్వాంశముల్ దెలుపుఁ
డనుచుఁ దత్తన్మ - యాచార్య వరుల
మానిత వైదిక - మార్గప్రమాణ

వాదిని డాసి మీ - ఱ్రణుత సిద్ధాంత
మెయ్యది యనఁ - నతడిట్లని పలికె
*పది ఱ్రమాణములని - వ్యాసుఁడు పలికె
నెనిమిది యని తెల్పెఁ - గృతకోటి యూఱు
కలవని జైమిని - పలికెను పూర్వ
మవ్వి ఱ్రత్యక్షంబు - ననుమాన ముపమ
శబ్ద మర్థాపత్తి - సహజ మైతిహ్య
మరయ నభావంబు - పరిశేష సంభ
వముల నెఱుఁగనగు - స్వచ్ఛత గలుగు
ఱ్రత్యక్షఁ బదియైచు - పగుదులై యొప్పు
కంటిచే రంగును - కర్ణమ్ము చేత
ధ్వనిని నాసికచేత - వాసన నాల్క
చే రుచి దేహమ్ము - చే స్పర్శనమును
కని విని శ్వాసించి - తిని తాఁకి సుఖము
దుఃఖమ్మునను వాని - దొసఁగు లేకెఱిఁగి
యాత్మేంద్రియ మనంబు - లను వానివలన
సత్తు భ్రమయు సం - శయమును లేక
దేశ నామములు జా - తి గుణక్రియలను
తెలియంగ నగునంఱ్రు - లలి - ననుమేయ

---

* ఈ ప్రకరణమందే వెనుక వీని వివరణము కలదు.

పసు నెఱుఁగఁజేయున - దనుమాన మండ్రు
సామాన్యమనఁగ శే - ష మనఁగఁ గార
ణమ్మున మూఁడు వి - ధమ్ములౌ నదియు

సామాన్యమనునది - సాధన సాధ్య
ముల యన్వయం బండ్రు - కలభంబు గీఁక
విని యటఁగరియున్న - దని యరయుటగు
శేష మనఁగఁ బాఱు - సెలయేటి వెల్లిఁ
బట్టి యచ్చట వాన - పడె ననుట యగుఁ

కారణమన మబ్బు - క్రమ్ముట గాంచి
వాన వచ్చుననుచుఁ - బలుకుటయండ్రు
హేతువనఁగ నెల్ల - యెడ నితరంబు
నాశ్రయించియ యుండు - నదియగు నాత్మ
ఇంద్రియంబు మనంబు - నేకంబ యగుచుఁ

గాంచిన దానిచేఁ - గానని దాని
నూహించు సాధన - ముపమాన మండ్రు
గవయమ్ము గోవు వై - ఖరి యుండు నన్న
నావుచే దాని తీ - రరయుట యగును
*ఆగమ మనునది - యాప్త వాక్యమగు

విజ్ఞానదగ్రంథ - విషయాలి వలన

---

*శబ్దమున కాగమ మనియు పేరు.

భోగభూమి యొకండు - భువిఁ గల దనుచు
నరయుట యందు ర - ర్థాపత్తి యనఁగ
గంగలో ఘోషంబు - గలదన గంగ
గట్టున నని మది - గమనించు టగును ౪౫
ఏనుఁగు నెక్కిన - మానిసి దోఁటి
నిమ్మన వేఱొక్క - టీక యంకుశము
నందిచ్చుట [1]వివక్ష - యంద్రు సద్వాదులు
ఐతిహ్యమన లోక - మందు వాడుకగఁ
గర్ణపరంపర - గా వచ్చు వార్త ౫౦
పరికింపఁ బుట్టలోఁ - బాముండు ననుట
ఒకచోట నొకవస్తు - వొకట లేదనుట
ఇటను ఘటము లేద - నుట యభావమగు
[2]సంబంధమున రామ - చంద్రుండు గెలిచె
నన రావణుని యోట - మరయుట యంద్రు ౫౫
పది పదులందు తొం - బది యున్న దనుట
సంభవ మాదుల్ వి - జ్ఞాన శేఖరులు
సంజ్ఞయు భ్రాంతియు - సాదేహ మవల
నస్పష్టతయు మతి - యజ్ఞత జ్ఞాత
జ్ఞానము నపేక్ష - స్తము స్మృతి యనఁగ ౬౦

---

1. స్వభావమునకు సహజము : పక్ష అనియు పేరులు.
2. పరిశేషమునకు సంబంధమనియు పేరు.

నిలఁబ్రమాణాభాస -ములగు నెన్మిదియు
నొక వస్తువుంగాంచి - యొగి వస్తు విద్ది
యని యెఱుఁగుట సంజ్ఞ - యగునండు బుధులు
శు క్తిని రజతమం - చుఁదలఁపు భ్రాంతి
నిశ్చయ జ్ఞానంబు - నెఱిలేక యిదియొ ౬౫

యదియొ యనుట సంశ - యంబంద్రు దాని
ముంగిటి కంబముం - బుత్రుండ యనుచుఁ
దలఁచుట యస్పష్ట - త యటంద్రు ఘనులు
అరసి యలక్ష్యంబు - నజ్ఞతఁ బులియె
వచ్చెనన నుపేక్ష - వహియించు టంద్రు ౭౦

పలుకు మాత్రన నందు - వెలయు నర్థంబు
సరగఁ దెల్పుట జ్ఞాత - జ్ఞానభూతమగు
అగ్ని యనఁగ నిది - యని యెఱుఁగుటయు
అభ్రసుమంబు వం - ధ్యా పుత్రుండనుట
యపరిశ స్త వ్యవ - హారంబ యండ్రు ౭౫

చలి కగ్ని మందని - తలపోయుటయును
నీకు వీరలు జన - నీ జనకులని
పరులనఁ దెలియుట - స్మరణం బటంద్రు
రిలఁబ్రమాణాభాస - ముల స్పష్టపఱుచు

*నమరుల గురుని లో - కాయత నుతము ౮౦

బుద్ధుఁడు నియమించు - బౌద్ధమతమ్ము
కపిలుండు తెలుపు సాం - ఖ్యనుతము మఱియు
నక్ష చరణుని నై - యాయిక మతము
శీలు కణాదు వై - శేషికమతము
జై మిని వివరించు - మీమాఁసకంబు ౮౫

వినివారలను వీడి - విభుఁడీశ్వరుండు
పశుపతియను శై వ - వాదులఁజేరి
తమ దైవమెట్టి శీ - లము గలది యన
శైవతత్త్వాంచ త్స్వ - భావు లిట్లనిరి
భానుచంద్రులు భూత - పంచకము యజ ౯౦

మానుఁడనఁగ నెన్మ - దూని జీవుఁడు
దేహంబునై యొప్పి - తెలియనో వాఁడు
సత్క-లా రూపుండు - సర్వజగముల
భావించి పుట్టించి - పరికించువాఁడు
సంహరణమునఁ గ - ష్టము తీర్చువాఁడు ౯౫

---

* ప్రత్యక్షాదు లాఁతో అభావము వఱకు కపిలాగులచేఁ గైకొనఁబడినవి లోకాయతమునకు ప్రత్యక్షమొక్కటి యును బౌద్ధమునకు ప్రత్యక్షానుమానములు రెండును సాంఖ్యమునకు పై రెంటితో నాగమమును నైయాయికమునకు పైమూటితో నుపమానమును వైశేషికమునకు పై నాల్గింటితో అర్థాపత్తియు మీమాంసకు పై యైదింటితోఁ బై అభావమును ప్రమాణములు.

తనకంపె వేఱెది - యును లేనివాఁడు
శంభుండు వేల్పని - శైవుండు పలికె
ఈ లోకములు దేవు - డిడిన గ్రుడ్డనుచు
బ్రహ్మావాది యనియె - వర కరుణాళు
వబ్ద వర్ణుండు శా - స్త్రావలి తెలుపు ౧౮౦

నారాయణుఁడె లోక - నాయకుఁ డనుచు
వైష్ణవుఁ డొకరుండు - స్వమతమ్ము వినిచె
*ముఖము వ్యాకరణంబు - ముక్కు శిక్షయుగ
కనులు జ్యోస్యము నిరు - క్తంబు కర్ణములు
కల్పంబు చేతులు - కాళ్లు ఛందముగఁ ౧౭౫

బూలుపారు మా స్వయం - భువు వేదమునకు
నాద్యంతములు లేవ - యను వైదికులను
విని సత్యము స్థిరత్వ - మును వీనియందు
కనరాని వగుట యా - కఱుములు నచ్చి
వని జైనవృద్ధుని - గని కేలు మోడ్చి ౧౮౦

మీ దేవుఁడెవ్వఁడు - మీ త తత్వమేది
వివరింపుఁడనుడు న - వ్వృద్ధుఁ డిట్లనియె

---

* ముఖం వ్యాకరణం తస్య జ్యోతిషం నేత్రముచ్యతే ।
నిరుక్తం శ్రోత్రముద్దిష్టం ఛందసా విశిదిః పదే ।
శిక్షా ఘ్రాణంతు వేదస్య హస్తౌ కల్పౌ ప్రచక్షతే ॥

అగణితమై యున్న - యర్థంబులందు
ఎల్లవేళల నెల్ల - యెడ నెల్లవిధుల
నంటి తెలియవచ్చు - నధిక విజ్ఞాని ౧౧౫
మర్కటి దేవుఁడే - మా ప్రభుఁడగును
నవసూర్యుఁ డనెడి గ్రం - థమ్మునఁ జెప్పుఁ
బడు విషయము లైదు - పరికించి వినుము
భువి నాల్గుతెగ లణు - వులు గలవందు
జీవుఁ డా యణువులఁ - జేరుట విడుట ౧౨౦

గలదు మన్నీరగ్ని - గాలి యసియెడి
నాల్గింటిచేతనే - నగములు తరులు
దేహములఁ గల్గును - తీఱెడి తఱిని
తమ తమ మూల త - త్త్వమ్ములఁ గలియు
వాని కూడిక విడి - వడుట యెఱుంగు ౧౨౫

వాఁడె జీవుండనఁ - బడువాఁడు చుమ్మీ
శీతోష్ణములు గల్గి - చెలు నొందు జలము
ధరణి యాదరువుగాఁ - దనరారుచుండు
వేడియుఁ గాంతియు - వెలసిన దగ్ని
చలువ వేడియుఁ గల్గి - చలియించు గాలి ౧౩౦

పై గుణమ్ముల నెల్లఁ - బ్రకటించు భూమి
వీని కూడిక చేత - వెవ్వేఱు ప్రకృతు

లొంది యవ్వలఁ గార్శ్య - మందుచుఁ జిదియు
క్రొత్తవి పుట్టి యొ - క్కొంట మఱొండు
చొరక జలాణువు - లు రసాణువులుగ

మాఱిక యొక్కటి - మఱిరెండు గాఁగఁ
బగులక దావాగ్ని - వలెఁ బరవకయుఁ
దిరుగు నడఁగు నూర్ఛ - స్థితి మార్పులేక
ధర జనింపఁగఁగూడుఁ - దరువాత నీడి
తమ తమ గుణములఁ - దనరారుచుండు

చేరి యున్నతమయి - చెదరి యల్పముగు
వెదురయి తొలవడు - వృక్షమై మొలచు
పూర్ణచంద్రుంబోలి - పొలిచి మేదినికిఁ
గట్టగా నిండిన - గణనకు రాని
గణములు కూడి యొ - క్కట భూతములయి

తగ్గియుఁ గలిసియు - మొగ్గని కరణి
నొండు ముప్పాతిక - రెండు పాతికలు
పాతిక యై తగ్గుఁ - బదపడి హెచ్చు
దానికి నొక పేరు - తనరున యేమి ?
ఈ గుణములు జను - లెనసినఁ గాక

నేల నిండుటయును - నీట నానుటయు
నగ్గిఁ గాలుట గాలి - నల్లాడుటయు

నను కార్యముల నొంద - నగుచ యెందేని ?
జ్ఞాననేత్రమున న - ల్పాణుగుణంబు
లెఱిగిన వారలే - యిలఁ బెద్దవారు ౧౫౫

తక్కువారలు భూత - తతినుండి ముక్తి
నంచఁజాలరు సంజ - యం దొక్క వెండుఁ
గను కానలేకట్టి - ఘనులు వెండుఁకల
నుడి చూపులేల యీ - భూతలమందు
కర్మజన్మాల నర - కంపు జన్మంబు ౧౬౦

పశు జన్మమును తామ్ర - భావ జన్మంబు
స్వర్ణ జన్మంబు ర - జత జన్మములను
క్రమమున నెత్తి వ - ర్ధిలమంది పుట్టు
వారు స్వచ్ఛంపు ధ - వళ జన్మమెత్తి
ముక్తి నొందుదురు ము - ప్పుల నొందబోరు ౧౬౫

కాని జనంబు లీ - క్రమము నశింపఁ
జెడుదు రెన్నటికిని - కడతేఱలేరు
మహి జన్మచక్రంబు - మండల మనఁగఁ
జెలఁగుఁ బొంచుటయును - క్షీణించుటయును
తొలిచోటి కేగుట - దుఃఖముల్ సుఖము ౧౭౦

లందుట సాధి చి - నని నీఁగుకొనుట
పుట్టుట గిట్టుట - పురుషుండు గర్భ

మునఁజొచ్చినప్పుడే - మునుకొని కలియు
సుఖదుఃఖములు కూడఁ - జూడ నణుప్రాలె
నీ గుణంబులు నణు - నిచయంబు లగుచు ౧౭౫

సుఖదుఃఖములఁదేలు - చును సుమ్మి నిన్ను
మర్కటిశాస్త్ర మ - ర్మంబిద్దియనఁగఁ
బూర్వోత్తర విరుద్ధ - ములకు తత్త్వముల
వదలి [1]దిగంబర - వాదిని గాంచి
మీదేవుఁ డెవ్వఁడు ? - మీ మత తత్త్వ ౧౭౦

మెయ్యది ? యఁది వెల - యించు నాబంధ
మోక్షనిరూపణ - ముంజేయుఁ డనఁగ
నతఁడిట్టులను [2]నింద్ర - శతకంబుచేత
నగ్గింపఁబడుచుండు - నర్హుండు దేవుఁ
డతని గ్రంథములు - మూడనురు నంగాగ ౧౭౫

మంబును పూర్వాగ - మంబు బహు శ్రుతాగమ మనఁగఁ - గాయంబులు మూఁడు
తన్మాత్రకాయ - మతన్మాత్రకాయ
మనఁగఁ గాలాకాయ - మగు స్థిరుఁడైన
జీవుఁడణువులు దు - ష్కృతియును సుకృతి ౧౮౦

---

1. దిగంబరవాదులకు నిర్గ్రంథవాదులని కూడ పేరు.

2. భవనేంద్రులు నలువదియిద్దఱు, వ్యంతరేంద్రులు ముప్పదియిద్దఱు, కల్పేంద్రు లిరువదియిద్దఱు చంద్రుఁడు, సూర్యుఁడు, నరేంద్రుఁడు, వృషభేంద్రుఁడు అనువారు.

వానిచే నొదవెడి - బంధమోక్షములు
వాని పద్ధతులును - వరుస వర్గంబు
తత్తత్స్వభావ ప - ద్ధతులు వేఱయ్యెఁ
దోఁచు తీరుల నొక్క - ధోరణి నున్న
నిత్యమై మఱియు న - నిత్యమై నిలిచి ౧౯౫
సూక్ష్మబుద్ధుల లెక్క - చొప్పునఁ బుట్టు
స్థితి లయమను మూఁడు - స్థితు లొప్పుచుండు
నింబంబు మొలతెఁచి - నింబమే యగుట
నిత్యంబు కామియ - నిత్యంబటంద్రు
పెనలు గుణము చెడ - వీడక లడ్డు ౨౦౦
చేసినచోఁ బెసల్ - చెడుటయు గుణము
చెడకుండుటయుఁ గల్గు - వడిని తన్మాత్ర
కాయ మంతటనుండి - గరిమను వస్తు
వుల నడపును నిత్య - పూతమైనట్టి
దయి యతన్మాత్రకా - యమ్మన్ని వస్తు ౨౦౫
వుల నిల్పుచుండును - పొలుపుగా నిట్లు
కాలము గణితమ - ఘటనమల్పంబు
కల్పమ - దీర్ఘసం - ఘటనముం జేయు
నన్నిటికిని స్థల - మాకాశ మెసఁగు
విస్తారముగ నభి - వృద్ధి గావించు ౨౧౦

జీవుండు దేహాముం - జేరి యింద్రియ ము
ఖమ్ము లనుభవించుఁ - గడకొక్క యణువు
దేహమగును వేఱు - దేహముల్ దాల్చు
సత్క-ర్మ దుష్క-ర్మ - చయ మాచరించి
ఫలము లనుభవించు - పట్టున రెంటి ౨౧౫

మార్చి పూర్వ ఫలము - మా యింపనగును
అట్లు సేయుట ముక్తి - యంత్రు తత్త్వజ్ఞు
లని యాతఁడు వచించు - నవ్వల సాంఖ్య
వాది స్వసిద్ధాంత - పద్ధతిఁ దెలుపఁ
దొడఁగె విజ్ఞానంబు - తోరంబుగాఁగ ౨౨౦

నది త్రిగుణాత్మక - మై మనోవికస
నము లేక మహిమమ్ము - సముక్తినుండి
యెల్ల యర్థము జని - యింప నిల్లగుచు
మూల ప్రకృతియగు - మొఁగ జిత్తమంచు
తనరు మహత్తత్త్వ - మను బుద్ధి వెడలె ౨౨౫

నందుండి యాకాశ - మందుండి గాలి
యందుండి యవలమ - య్యనలంబునుండి
జలము జలమునఁ గడి - స్థలము వెల్వడియె
నవ్వాని కూటంబు - నందుండి మనసు
నందుండి వెడలె - నహంకృతి వ్యోమ ౨౩౦

వీథి శ్రవశ్శబ్ద - వికృతులు గాలి
వలఁ ద్వక్స్పర్శముల్ - వహ్నియందుండి
చక్షుఃప్రకాశముల్ - జలమునందుండి
నాలుక చవియును - నేలయందుండి
నాసిక వాసన - నలువుగఁ గలిగె

వాని ననుసరించి - త్వక్కునందుండి
వాక్పాణి పాదముల్ - పాయు వుపస్థ
లను నైదు కర్మేంద్రి - యంబుల నైన
భూత వికృతులయి - పొలుచు కొండలును
చెట్లు మున్నగునవి - చేరి జనించి

జగముగా పర్ధిల్లి - చనుదెంచినట్టి
పూర్వపుఁ దోర్వనే - పోయి యడంగుఁ
బ్రకృతి యుతంబునఁ - బ్రళయంబు దాఁక
నొక్కటై యెల్లెడ - మిక్కిలి పరవి
నిత్యమై యెఱుకకు - నిలయమై మూఁడు

గుణములఁ దవులక - కొఱలెడి యింద్రి
యమ్ముల నెఱుకకు - నందక యెల్ల
యర్థముల్ తోఁప ని - ల్లగుటయె కాక
యయ్యర్థతతి యర - యఁగ నెఱుకగుచు
నేకమై యది యెల్ల - యెడల వ్యాపించి

నిత్యమై యెఱుకకు - జ్ఞేయమై యలరు
పురుషుఁ డై యింద్రియములై - పొలుచు తన్మాత్ర
లగు నిరువదియైదు - పగుదులఁ దనరు
నేల నీరు నగిని - గాలి యాకసమై
మైనోరు కను ముక్కు - వీనులై రూపు ౩౫౫

చవి కాంతి చలనము - శబ్దమై పరఁగి
వా ప్పణి పాదముల్ - పాయు వుపస్థ
లై మనోబుద్ధి - చిత్తాహంకృతులును
జీవునితోఁ జేరి - చెలఁగుచునుండు
నని స్పష్టపఱచిన - యాతని పలుకు ౩౬౧

విని యాల వై - శేషికుని గని నీదు
తత్త్వ మేదనఁగ నా - తం డిట్టులనియె
కన నిత్యవస్తువు - గుణము కర్మంబు
సామాన్యమును వి శే - షము కూటమనఁగ
నాఱు విధములగు - నందు సత్యంబు ౩౬౫

గుణము కర్మంబును - గూడి యే నేని
కే నఁ గారణమగు - నావస్తు వరయఁ
దొమ్మిది విధములై - తోఁచుచుండు
వసుమతి జల మగ్ని - వాయు వాకసము
దెసలు కాలము నాత్మ - దెందమ్ము ననఁగ ౩౭౧

వసుధకుఁ గలుగు - శబ్ద స్పర్శరూప
రస గంధములు పయి - రసము మొదలుగ
నొక్కొక్క గుణములే - కుండును తక్కు -
వానికి శబ్దాది - ప్రకృతులు గురుత
లఘుతయుఁ గృశత - స్థూలతయు సౌందర్య — ౭౫౫

మును మృదుత్వము - రూపమునుగా ననేక
గణనీయమగు వస్తు - గుణచయ మగును
వస్తువు గుణమును - ద్వ్యయము కర్మగులఁ
జలుపుట కధికార - ములు గల వగును
పర సనూనతయె స్వ - త్వము నిచ్చుకతన — ౭౬౦

జరుగుట నిలుచుట - సామాన్య మగుటఁ
జచ్చుట పుట్టుట - చనుట వర్ధిలుట
వస్తు తత్త్వంబయి - వసుధ నొప్పారు
నది యణుకూటమై - యలరారు నవ్వి
గుణమన గుణియనఁ - గొమరారు ననుచుఁ — ౭౬౫

బలికె వై శేషిక - వాది యూపిదప
భూతవాది నడుగ - నాతఁ డిట్లనియె
కండ చక్కెర మధూ - క ప్రసవములు
మతికొన్ని వస్తువుల్ - మర్దించి కాఁచ
నాసవంబు గలిగి - నట్లులు భూత — ౭౭౦

ములుచేర నొక్క సం-చలనమ్ము గలుగు
నశియించు తత్తీ-దద్గుణమ్ము లవ్వాని
యంద యడఁగు మృతి-నందు జీవమ్ము
తోడఁ గూడిన చల-దూహ్యాత సంచయము
జీవంబు తోలఁగ వి-శీర్ణంబు లగుచుఁ

దద్వికృతులు మూల-తత్త్వంబు లందు
కలియును తత్త్వమి-క్కరణి నొప్పారుఁ
దక్కు వికల్ప త-త్త్వమ్ముల సమితి
లోకాయతు లెఱుఁగు-వీఁకయె చుమ్ము
మాకుఁ బ్రత్యక్ష-ప్రమాణంబు తక్కుఁ

దక్కును మానాది-తతులు నశించు
నీ జన్మమున ఫలం-బీ జన్మమంద
యనుభవం బగు మఱు-జననంబు కల్ల
ఇప్పటి ఫలముల-నే జన్మగ్రందో
యనుభవించు ననుట-యవిచార మాకు

అని యాతఁడు వచింప-నన్ని మార్గములు
మణిమేఖల వినియు మంచివి కాక
గున్నను వాదాడ-నొల్లక పూర్వ
జన్మమే నెఱిఁగిన-సరణి మఱెవ్వ
రరసినారని నవ్వ-నాతండు భ్రాంతి

నేత స్వప్నావస్థ - చేతను సంశ
యించ దగినరీతి - నిదియుండుగాని
సుహృత్ప్రత్యక్ష ప్ర - మాణ మేదేని
కలదే? యనఁగ నీకుఁ - గలరుగా మాత్మ
వీరులు వారల - నీరులు తెలుప 3౫౫

ప్రమాణమున నమ్మి - యలరితిగాని
ప్రత్యక్షముగఁ గాంచ - నలతి వౌదేమి?
నిశ్చల జ్ఞానంబు - నెగడక యున్నఁ
బరమార్థ తత్త్వంబు - నరయుట కిద్ది
యనుమానమనుచూ? యిట్లు - లనకుమ యనుచు 3౬౦

నై క్యార్థకుం దెల్పి - యయ్యమ యిట్లు
మాఱువేసమ్మున - మత తత్త్వములను
తెలసి నై దింటిని - తేట తెల్లముగ.

---

౨౮. కాంచీపుర ప్రవేశము.

మాళవిత్రోసుత - మతిత్రోనఱవణ
యుపిచంద్రుఁ గరువ్యూహ - నీకుంపఁ గోరి
శత్రురాజుల గొప్ప - సైన్యంబు వోలెఁ
బట్టిన పల్లెలు - సొరిదిని దాఁటి
కలుజులలో నుండి - వెలివచు నీట

గృహిణులు నిడుదలౌ - కేశముల్ గడుగఁ
గలసి చిక్కనయైన - కలపంపు నీరు
యువతులు యువకులు - నొడళ్ళులఁ గడుగు
యంత్రంపు బావుల - యందలి చంద
నపు నీరు నృపతి జ - నన దినమంచు ౧౦

చిన్నన గ్రోవులఁ - గొమ్మలు చల్లు
వాస త జలము త - పస్వుల పాద
యుగ్మంబు గడుగ శీ - లోపాసకాలి
కరముల జాలు మం - గళ గంధజలము
దాత లరుదుపోగ - తనర నిండించు ౧౪

చలిపందిరులలోని - చల్లని నీరు
క్రమ భాగములు గాఁగ - గంధనస్తువులు
చేర్చి నూతిన వారి - చేతుల నీరు
ఎల్ల యెడలఁ బాఱి - యెగఁదొట్టుకతన
జలచరములకు మై - గల నీచుకంపు ౨౦

తొలఁగి గుమాయించు - తొలుకలు గలుగఁ
గలువలు నల్లి చెం - గలువలు నల్ల
కలువలు వన్నెల - కంజాతములును
పరవఁ చుమ్మెద లార్వ - వాసవధనువు
వెలసినట్లు లగడ్త - విలసిల్లుచుండె ౨౪

బహువిధ యంత్రములో - పరగిన కోట
గోడ లెత్తై సిల్పా - గోట కావలను
కావలి వనము చ - క్రన గాగ నడరి
జిగి వెదజల్లు రా - జిత రజతాద్రి
పగిలిన దననొప్పి - వసుధ యెల్లెడల

వెన్నెల యను సుధ - విలసిల్ల విరుల
తీవలు కలిసి వ - ర్ధిలిన వాకిలిని
తలవంచి చొచ్చి కా - వలి కాయు చారు
మూగి సదామోద - మ్రోగు వాకిలియు
చేప లమ్మెడివారు చెఱకమ్మువారు

అప్ప మమ్మెడివారు - నుప్పమ్ము వారు
పిట్టమ్ము వారలు - నట్టమ్ము వారు
కలిసు మమ్మెడివారు - కల్లమ్ము వారు
పొడి కలపము గంద - ఱొడి యమ్ము వారు
దారమ్ము లమ్మెడి - వారి వీదులును

కుమ్మరుల్ కంచరుల్ - కమ్మరవాండ్రు
రాగరుల్ పెండిక - రంచెడివాండ్రు
రజతకారులు మహా - రజతకారకులు
జల గడ్డువారు త - ట్టకులు శిల్పులును
చిత్రకారులు పట్టు - చే నేయువారు

సాలెలు దర్జీలు - మాల కరులును
సంగీత విదులు జో - స్యము చెప్పువారు
చర్మకారులు పెక్కు - కర్మకారకులు
కాపు వారలును నౌ - కా వర్తకులును
శంఖమ్ములను కోయు - జనులు ముత్తెములఁ
భగడమ్ములను బెజ్జ - పఱచెడివారు
సవరిల్లు వాడలు - జైత్ర జాతీయ
ములను తేఱిన - యూట వెలఁదుల వీది
వెవ్వేఱు నూనెలు - వెల కిచ్చువారు
వెలచేయు ధాన్య రా - సులఁ బోయువారు
సూతులు మాగధుల్ - వై తాళికులును
గలుగు వాడలు కంటి - యలవికి మీఱు
సున్నితమగు పని - సొంపు పెంపారు
వర్ణ కారకులున్న - వాడలు పసిఁడి
వన్నె యెఱిఁగి కొను - వాఁకల వీది
రత్నమ్ము లమ్మువా - రలు గలవీది
ధరణీశుపీథి ప్ర - ధానుల వీథి
సేనాపతుల వీథి - సేనల వీథి
సందులు రచ్చలు - చదుకముల్ మండ
పమ్ములు క్రొత్తగాఁ - బట్టిన కరుల

బంగరు కింకిణుల్ - పరగు గుట్టికుల
గతులను మణిపు మూ - వతు లాశ్వికులును
బెరుగు పేదులును కృ - త్రిమ పర్వతములు
ఆప గొలుపు చంద - నాదులతోడ
గ్రతు భుక్పీతులు స్వ - ర్గంబునే మఱచి

తమ తమ చెలులతో - దానంబు సేయు
జలజాకరములు శా - లలు కూటములును
చిత్రమంటపములు - చిత్రశాలలును
కాంచి యానందించి - కలరూపుతోడ
విను బ్రిమ్మరులు వేడ్క - విడియుచునుండు

నింద్ర విహారాన - రుంద్ర మోదమున
పూత ధర్మంబులు - మొగి నభ్యసించు
వారున్న యమ్మని - పల్లియఁ బొచ్చి
కోవలు జనకుండు - గురుతపో వృత్తి
బరగు నాతని మహా - సార్థవాహుఁగని

తత్సదములకు వం - దన మొనరించి
తన పాత్రదానము - దాన ఫలమునఁ
బళు పుత్రకుండు శా - శ్వక విభుఁడగుచు
నిందో భోగమ్ముల - నెసలారుటయును
గొనివచ్చి యతనికి - మణిపల్లవమున

బుద్ధ పీఠమును చూ - పుటయు నతండు
తన పూర్వజన్మ వృ - త్తము నెఱిఁగుటయు
నెఱిఁగిన యాని - యెదుర దైవమ్ము
కనఁబడి హృత్క - లం - కమ్ము దీర్చుటయు
సంగమ పురమును - సంద్రమ్ము మిగిఁగ ౯౦

యజువణ మునివెంట - నరిగి తల్లులును
వంజి చేరుటయు నొ - ప్పుగ విన్న పిదప
శ్రావక విభుఁడు స్వ - రాజ్యంబు చేర
తానా స్థలమువీడి - యీ నగరంబు
చేరి కన్నగిని - దర్శించిన యవల ౯౫

మత బోధకులు తమ - మత తత్త్వములను
వినిపింప నినుటయు - నిన్న యర్థములు
మదికి నచ్చమి బౌద్ధ - మత ధర్మములను
విన నిచ్ఛగించి త - ద్వేత్తల వెదక
నటకు వచ్చుటయుఁ దె - ల్సుటతోడ నతఁడు ౧౦౦

పూత చరిత్ర! - నా పుణ్య ఫలంబె
నిన్ను గాన్పించెను - నీ తలిదండ్రు
లొనరఁ బూర్వమునేయు - నారు దుష్కృతంబు
వలన మధుర కాలి - ప్రక్షీణమగుట
విని సుఖమని దయా - వీర మతమున ౧౦౫

కర్మాఁడే యగుట - గృహాస్థ జీవితము
మాయ యని యెఱింగి - మహిత సంపదలు
కాయంబు బుద్బుద - గతిఁ బోలునను చు
భావించి నిశ్చల - ప్రమితి నందితిని
తత్త్వ చింతనముఁ గో - రదము పూనితిని ౧౧౦

పడమటిరాజు చే - రుఁడు మున్ను స్త్రీల
తోడ నీ సరసి నీ - రాడి యిందుండ
రమణ లంకంగల - శ్రమణాంతి యాను
గిరిఁజేరి వలగొని - మరలు చారణులు
గగన చారులు గుణ - గణ్యులు ధరణి ౧౧౫

పతి కిట ధర్మ సం - గతులు బోధింపఁ
దలపోసి దిగి శిలా - తలమున నిలువఁ
గని రాజు వారలఁ - గదు గారవించి
తన పూర్వ పుణ్యంబు - దైవాలు కతన
వారల వినుతించి - పదసేవ చేసి ౧౨౦

పరిశుద్ధమగు నాల్గు - వగల యన్నంబు
పాత్ర లందుంచి సా - పడు తరువాత
సంజలి ఘటియించి - యతి భక్తి నిలువఁ
బుట్టుచే దుఃఖమ్మో - బుట్టమి సుఖము
ననుము బుద్ధుఁడు వచిం - చిన సత్యసుధను ౧౨౫

చెవులారఁ జవులూరఁ - జింతలు నీఁగఁ
జిలికించు నానాఁడు - చెలువ! నీ తండ్రి
కిని తొమ్మిదవతర - మునవాఁడు కోప
లుండను నతని కీ - దండితారాతి
జేఁడు పీడనిచెలి - కాఁడగు కతన ౧౩౦

గురుధర్మ వితతి త - త్పరమతిఁ దాను
విని తన పూర్వులు - వినుత మార్గమున
గడియించినది కాక - కడుఁ గూర్చు ధనము
పలు కోటు లేమి - నాళులలోన బీద
జనుల కొసఁగి తప - శ్చర్యను పూనె ౧౩౫

నతఁడు సుగతున కి - య్యద్రిపైఁ గట్టి
యుంచిన చైత్య మీ - యుర్వి - జనములు
పాప చయమ్ములఁ - బాలింగఁ ద్రోలు
నది కాంచు నాస నే - నరుదేర నిచటి
మనులు విజ్ఞానమ్ము - బోధించి మీ పు ౧౪౦

రము జేపు జలధి గ - ర్భంబునఁ జొచ్చు
ననిన వాక్యము లీట - విని నిలిచితిని
దుర్విధి ప్రేరేప - దోరు నీ తండ్రి
పూర్వ పుణ్యాస వే - ల్పులఁ జేరెయున్న
నచట దుష్కర్మ ఫ - లానుభవమ్ము ౧౪౫

పరిపూర్తి యగుడుఁ - దపం బాచరించి
భార్యతోడఁ గపిల - వాస్తు పురమునఁ
బుట్టిన బుద్ధుని - పూత ధర్మములు
విని ముక్తినొందు వాఁ - డని యద్భుతంపు
వృత్తాంతమును జ్ఞాన - వృద్ధులు తెలుపఁ ౧౫౦

దెలిసితి నేను నా - దినముల నచట
నతని ధర్మమ్ములు - హితముగ విందు
నియ్యది డై్వదికుఁ - డెటి గింప నీవు
నెఱిఁగితి మానిచే - నింక ధర్మముల
విని కడ కేఁగును - వినఁదగు సలము ౧౫౫

థ

కంచి యంచతఁడు - తత్కాంచీపురమ్ము
చేరె నీ తల్లులు - చేరి రచ్చటికి
నానాట నిప్పుడు - వానలు లేక
మలమల మాఁడి - జీవులు చచ్చుచున్న
వారు కావున ముని - వరులకు నన్న ౧౬౦

మిడువారు లేకుంట - నీ పురమ్మునకు
వచ్చిరి చూడు మా - పట్టనమ్మునకుఁ
గారు మొగులు లోలెఁ - గడు శీఘ్రగతిని
తరలి యందలి వారి - నరయుట సీకుఁ
దగవని వచియింపఁ - దన్వి యాతనికిఁ ౧౬౫

గేలోష్మిచ్చి పాత్రమ్ము - కేలు ధరించి
వంజి మహాపురి - వెడలుటి దెసను
దివికి నెగసే వడ - దెస నేగి మగలి
యింద్రు నమరపురి - యిల కేగుదెంచె
ననఁదగి సకల క - ల్యాణ సంపదలఁ ౧౭౨

బొదలిన బంగారు - పురము కాంచి
ఫల హీనమగుటఁ బ్ర - భా హీనమగుచు
నుంచుట గని నొచ్చి - యుప్పరంబు నన
ప్రహాటిని వలగొని - పట్టణమధ్య
మునఁ జేసె; నటఁ జోళ - జనపతి యనుజుఁ ౧౭౩

డరుదెంచి పసిఁడి శా - ఖావలి పచ్చ
లాకులు పసుపు పూ - జేకులు బోధి
భగవానున కమర్చు - భవ్యాలయమ్ము
వలగొని చొచ్చి మొ - క్కలు సమర్పి చి
యటకు నైరృతి దశ - నమరు పూఁదోఁట ౧౭౪

కేగ నా యువరాజు - నెదుటికి వచ్చి
వినమిత గాత్రుఁడై - వినుతించి కేలు
మోడ్చి కంచుకి పల్కఁ - భూపాను జన్మ!
కోమిరెల మిన్న యా - కోవలు తనయ
తపము పూనిన దమ్మ - తసురభి చేతఁ ౧౭౫

బూని ధర్మద వన - మునకు నానవలె
నచ్చియున్నది యనఁ - బ్రభు ననుజుండు
బంధులతో మంత్రి - వర్గంబుతోడఁ
గూడఁగోరి పూర్వము - కంపుఁ బ్రతిమ
మన్నది యెల్ల స - త్కృం బయ్యె ననుచు ౧౯౦

భయ్యమ విడిసిన - యాచ్చోటి కేగి
పాలనమూనఁ బొర - పాటొందె నేమొ ?
చేసిన తపనులు - చెడియెనో ? సతుల
క్రొత్తడి తనమునఁ - గుంటయ్యె నేమొ ?
సద్గుణ రత్నమా ! - జనపద మెల్లఁ ౧౯౫

గఱవుచేఁ గష్టింపఁ - గారణ మేమొ ?
తెలియను కలఁత నొం - దితిఁ దేఱుకుంటి
మునొక్కొక వేలుపు - మొగిఁ బ్రసన్నమయి
యుచ్చిరకుము జీవ - ముల వీడఁబోకు
సత్తసస్వని యొక - చామ యేఁ తెంచి ౨౦౦

తనచేతి పాత్రచేఁ - దఱుఁగక యుండు
బోనమ్ము వలవ - జీవ్రులను పోషించు
నాయమ కరుణచే - వమరాధి నేత
వంపున నధికమా - వర్షంబు కురియు
నామె యీ నగరాన - కరుదెంచు పిదప ౨౦౫

అతిశయ ధర్మ ప - ద్ధతులు పెక్కగును
కురియకున్నను నీరు - తలుఁగక యుండు
గోముఖియను పెను - కొలఁకుతోడ మణి
పల్లవమే యిటు - వచ్చిన దఁగ
గొప్ప కొలంకును - కుసుమ వనంబు

వెస నిల్పుమని వేల్పు - వెడలిన పిదప
నీ విరి వన మీ స - రోవర మిచట
నిర్మించితి మనుచు - నెలఁతకుఁ జూప
మోదంబు నంది నా - పూర్వ వృత్తంబు
వివరించు నమ్మణి - పీఠిక యిద్ది

యన బుద్ధ పీఠిక - నచటఁ గల్పించి
మణిమేఖలాదేవి - మఱి ద్వీప తిలక
వినుతింపఁ దగిన కో - వెలలు గట్టించి
పూజ లుత్సవములు - భూపాలకుండు
చేయంగ నియమించి - స్త్రీ రత్నములను

వినుతించి పంకజ - పీఠిక గాంచి
వలగొని మ్రొక్కి యా - కలికి మండ్రైన
యమృత సురభిఁ జూప - యఖిల జనములు
వత్తురు గాకని - వచ్చి క్రందుకొను
మూఁడు భాషల - జనములలోన గ్రుడ్డి

క్రుంటి చెవిటి మూని - ఘోర రోగులును
మూగలు వ్రతులు నా - పోవని తృష్ణ
గొన్న వారలు గొద - గొన్న వారలును
చింపు లుమ్ముచువారు - జీర్ణ దేహులును
వేలకు వేలుగా - బృథివి యీనె నన ౩౩౦

నెగడి క్రమ్మాట తోడ - మృగపక్షి వితతి
పుడమియే పల్లమై - యడుగ నొక్కటను
చేసి నొచ్చిన యెల్ల - వారల కన్న
మిమ్ముచుండ ఘనులచే - నిడు భిక్షఫలము
నీరును కాలంబు - నేల సాధనము ౩౩౪

ననువుగ నమర వి - త్తిన విత్తునుండి
సిగుడారు పంటకం - కైను గొప్పదనుచు
నెన్నంగదగి యీమె - యన్నంబు కరియు
వానయుఁ బంటయు - వర్ధిల్లి ఫలము
నొసఁగిన దననొప్పి - యొడుచుమడుకులను ౩౩౭

మానుపుచుండ న - మ్మానినీ మణిని
జనములు పొగడుట - విని తల్లియు సుత
మతి యుఆవణమునిం - పతియును మోద
మున మణిమేఖల - భువన జీవులకు
నన్నంబు వెట్టుచు - హర్షించుచున్న ౩౩౮

ధర్మశాలను డాయు - తతి యామె కాంచి
యెదురేగి వారల - పదముల కెఱఁగి
భవనాశముం బల్క - పాదముల్ గడిగి
యాసనమ్ము లొసంగి - యతి రుచ్యమైన
భోజనమ్ములు వెట్టి - ప్రొద్దుపో మున్నె ౭౫౦
యాగగించు పిదప - నాకు వక్కలును
పచ్చకప్పుర మిచ్చి - వారి దీవనలఁ
బొంది కృత్రిమవేష - మును వీడి తనయ
తల్లుల కడనిల్చెఁ - దత భక్తితోడ.

౭౯. తపస్వినియై ధర్మములు వినుట.

గద్యము.

అట్లు తెలచి నిలిచిన మణిమేఖలను దీనించి విమల వాగ్విశారదుఁడగు యఱవణ మునీంద్రుఁ డిట్లనియె. నాగదేశ రాజపుత్రి పీలివలయ చోళవిభునకుఁ గన్న కుమారుని మణి పల్లవము చేరిన కంబళ సెట్టి వశముసేయ నతఁ డానందచిత్తుఁడై యందిక్కొని కలమెక్కి వచ్చుచుండ నొకచేయి నడుజామునఁ దీరము చేరువ నా కలము చెడుటయు శిశువును కానక యా సెట్టి చింతించి చింతించి చేయునది లేక యా వృత్తాంతమ్ము రాజునకుఁ దెలిపె.

ప్రభుఁ డా వార్త విని మిక్కిలి పరితపించి తనయుని తీర భూముల వెదకుచు నింద్రోత్సనము మఱచె. పూర్వము నౌక చెడి సంద్రమున మునుఁగఁ బచ్చని కంబళమును బంగరు సూదితోఁ గుట్టిన తీరగపడఁ గోవలుని పూర్వుఁడగు కోవలుఁ డేడు దినములు కడగండ్లు పడుచు నీదుచుండ నతఁడు నిశ్చల శీలుఁడు మహాదాతయు నగుటచే నింద్రుని పాఁడు కంబళాస నము వడవడ వడంకె. అది యెట్లోగి యాది భగవానుఁడు బోధి మూలమునఁ బ్రవచించిన ధర్మములను వ్యాపింపఁజేసిన వణిజుఁడు వనధిని వసట నొందుచున్న వాఁ డతని గట్టు చేర్పు మని పారమిత మ్రుట్ట ధర్మము పాలింప ధర్మచక్రము దొరలింప జన్మ పరంపరయ దు త్రోడ్పడునని చారణులు కారణములతోఁ దెలుప వచ్చి సాయపడినందుల కా దేవతపేరు తండ్రి నీ కిడియె. ఆ డైవము నీకును స్వప్నమందలి జ్ఞప్తినలె సన్న్యాసమును బోధించినది. ఆ డైవశాపము వలన సంగమ నగరమును జలధి మ్రింగె. నీ తల్లులు నేనును నీ కొఱకే కాంచీపురంబు చేరితిమి. అనుటయు నమ్మణిమేఖల అఱవనుని బుద్ధ పీఠికను వినుతించి మ్రొక్కి ద్వీపతిలకయు నాకే నగర వృత్తాంతము చెప్పినది. కావునవే వంజిపురికిఁ బ్రచ్ఛన్న రూపమున నేగి యట వెవ్వేఱు మత సిద్ధాంతములు వినిపిడప వినినవానితోడన నా గుప్తవేషమును విసర్జించితి. స్వాములవారు సత్య సిద్ధాంతము

నాతోగింప వేడుచుంటి నని యర్థింప నచింతు సావధానమతివై వినుమని యతం డిట్లనియె.

ఆదిభగవానుని ప్రమాణములు రెండే అవి ప్రత్యక్షానుమానములు. చూచి తెలియునది ప్రత్యక్షము. నామ జాతిగుణ క్రియలు తక్కిన దక్కినవి యనుమాన మంద చేరును. కారణకార్య సామాన్యజ్ఞానము కలదియు నొకటిని వదలి వేయొండు లేనిదియు ననుమాన మనంబడు. అది పొగవలన నగ్నివలెఁ గారణమువలనఁ గార్యము నెఱుఁగుట. ఇతర ప్రమాణములెల్ల నీ యనుమాన మంద చేరును.

అనుమానమందు పక్షము, హేతువు, దృష్టాంతము, ఉపనయము, నిగమనము అను నై దంశములు కలవు. ఈ పర్వత మగ్ని కలది యనుట పక్షము. పొగ కలది కావున అనుట హేతువు. వంటయింటివలె అనుట దృష్టాంతము. కొండయును పొగ కలది అనుట ఉపనయము. పొగ యున్న చోట నిప్పు కలదనుట నిగమనము వ్యాప్తి. నిప్పులేక పొగలేదనుట వ్యతిరేక నిగమనము. నిప్పును పొగయు లేనిది మడువువలె ననుట (విపక్షమున హేతువాక్యము) వై ధర్మ్య దృష్టాంతము. నినుట యను కార్యమగుటచే శబ్ద మనిత్య మనుట పక్షము. చేయంబడుటచే ననుట పక్షధర్మవచనము. ఏవేవి చేయఁబడునో యవి యన్నియు ఘటమువలె ననిత్యము లనుట అన్వయ వ్యాప్తి (సపక్షానుసరణము). ఏదేది అనిత్యము

కానిదో నిత్యమో) అది కార్యము కానిది ఆకాశమువలె నను వ్యతిరేకవ్యాప్తి (విపక్షానుసరణము).

హేతువాక్యమన అనన్వయమందు ప్రమాణమనునది. మృత్తిక లేక ఘటము లేదనుట. ఎచ్చట సాధ్యము సంశయాస్పదమో అది పక్షధర్మత. లేమిని కుండేటికొమ్ము చూడ లేదనుట సపక్షము. ఏది కలదో అది చూచుటకు అఱచేతి నెల్లిని పోలు ననుట విపక్షము. ఇట్టి పద్ధతిగల హేతువాక్యము సాధించునది యేది యన, పొగయున్నచోట నిప్పు కలదను అన్వయముచేతను, నిప్పు లేనిచోట పొగలేదను వ్యతిరేకాన్వయము చేతను పొగ నిప్పును సాధించినది. ఘటించిన పొగచే నేర్పడిన యూర్ధ్వగమనము కుటిలగమనము ప్రజ్వలించిన నిప్పు నుండి యగు కార్యమగుటచే పైఁజూచి నల్లనై క్రమ్మియుండు దానిచే నిప్పును సాధింపవలయును.

అన్వయము సాధించుటకు మున్నే గాడిదను గణికను ఒక చోట నొక కాలమున అన్వయించి చూచినవాఁడు తరువాతి కాలమున గాడిదను కాంచినచోట గణిక నూహింపవలయుఁ గదా! అది పొసఁగదు. ఏల? ఇట కారణముండి కార్యము లేదు. నిప్పులేనిచోట పొగలేదను వ్యతిరేకాన్వయము సాధించుచోఁ గాడిద మూఁపుపై కుక్కతోఁక లేదనినచో నక్కతోఁకయు లేదను వ్యతిరేకవ్యాప్తి వలన మఱొకచోట నక్కతోఁకచే కుక్కతోఁక నూహించుట యరిదియగుఁ గాన నదియుఁ గాదు.

ఉపనయము నిగమనము రెండును దృష్టాంతమందే చేరి యుండవలయు. పక్ష హేతు దృష్టాంతములు చేరగా మంచివియు చెడ్డవియుఁ గలవు. అందు బయలుపడిన ధర్మిని వెలువడిన సాధ్యధర్మమును విభజించిన వేఱగును. అట్లు వేఱయ్యును అవి సాధ్యమును సాధించు స్వభావము కలవే. అట్టి ధర్మినే పక్షమందురు. శబ్దమునందు నిత్యత్వ అనిత్యత్వములు సాధింపఁ బడుట వలన ఆ శబ్దము ధర్మి యనఁబడును. శబ్దము సాధ్యధర్మ మగుట యెట్లన, నిత్యత్వానిత్యత్వములు ఘటిల్లు హేతువు మూఁడుగాఁ జెప్పఁబడు పక్ష సపక్ష విపక్షములలో పక్షమున నుండుటయు సపక్షమునఁ గలుగుటయు విపక్షమున లేకయే యుండుటయు నగును. సపక్షమనఁగా సాధించు పదార్థము పక్షమునఁ జెప్పఁబడిన సామాన్యనియమము గలిగియుండుట. శబ్దమున అనిత్యత్వము సాధ్యమైనచో అనిత్యమైన ఘటాదుల వలె ననుట. విపక్ష మనఁగా ఏదేది యనిత్యము కానిదో నిత్యమో అది ఆకాశమువలె చేయఁబడనిది. కార్యత్వమను హేతువు పక్ష సపక్షముల శబ్దఘటముల లోఁ నున్నదై విపక్షమునలేక అనిత్యత్వమునకును సాధించు హేతువైనది.

దృష్టాంతము సాధర్మ్యము వైధర్మ్య మని యిరు తెఱఁగు. సాధర్మ్యమన అనిత్యము ఘటాదియను నన్వయము. వైధర్మ్యమన సాధ్యము నొందనిచోట హేతువు లేకుండుట. ఈ హేతువు పక్షము సద్ధేతువు సద్దృష్టాంత మన నొప్పు.

పేనిలో పక్షాభాసము తొమ్మిది విధములు. అవి ప్రత్యక్ష విరుద్ధము, అనుమాన విరుద్ధము, స్వవచన విరుద్ధము, లోక విరుద్ధము, ఆగమ విరుద్ధము, అప్రసిద్ధ విశేషణము, అప్రసిద్ధ విశేష్యము, అప్రసిద్ధోభయము, అప్రసిద్ధ సంబంధము అనునవి.

ప్రత్యక్ష విరుద్ధమన, శబ్ద మనిత్యము కంటికి కనఁబడుట వలన అని చెప్పఁగా, అది (శబ్దము) చెవికిఁ జెలియును గాన ప్రత్యక్ష విరుద్ధము. అనుమాన విరుద్ధమున, అనుమానమును వ్యతిరేకముగ వచించుట. అనిత్యఘటమును నిత్య మనుట. స్వవచన విరుద్ధమనఁగా, తన పలుకునే మార్చి వచించుట. మాతల్లి గొడ్రాలే యనుట. లోకవిరుద్ధ మనఁగా, నెల చంద్రుఁడు కా డనుట (నెల = చంద్రుఁడు). ఆగమ విరుద్ధ మన, శాస్త్రముల కర్థము విరుద్ధముగాఁ జెప్పుట. అనిత్య వాదియైయున్న వైశేషికుఁడు అనిత్యమును నిత్యమని వచించుట. అప్రసిద్ధ విశేషణమన, ప్రతివాదికి సాధ్యము తెలియకుండుట. బౌద్ధుఁడు ప్రతివాదియైన సాంఖ్యునిగూర్చి శబ్ద మనిత్యమన్నచో, వాఁ డవినాశవాది యగుటచే సాధ్యవినాశ మప్రసిద్ధమగును. అప్రసిద్ధ విశేష్యమన, ప్రతివాదికి ధర్మి సిద్ధము లేకయుండుట. సాంఖ్యుఁడు ప్రతివాదియైన బౌద్ధుని గూర్చి ఆత్మచైతన్యము కలది యన, నతఁ డనాత్మవాది యగుటచే ధర్మి అప్రసిద్ధమగును. అప్రసిద్ధోభయమన, ప్రతి

వాదికి ధర్మియు ధర్మమును తెలియక అప్రసిద్ధమై యుండునది. వై శేషికుఁడు బౌద్ధునిగూర్చి సుఖము మున్నగు నిషయములకు కారణ మాత్మ యన్నచో సుఖమును ఆత్మయు కా మంగీక రింపని వగుటచే అప్రసిద్ధోభయ మగును. అప్రసిద్ధ సంబంధ మన, ప్రతివాది కనుకూల పదార్థము సాధించుట. ప్రతివాది యగు బౌద్ధునకు శబ్ద మనిత్యమన్నచో, నతఁడు తన సిద్ధాంత మది యగుటచే వానికి వేఱు సాధింపవలసినది లేకపోవును.

హేత్వాభాసము ముత్తెఱఁగు. అసిద్ధము, అనై కాం తికము, విరుద్ధము అని. అందు అసిద్ధము ఉభయాసిద్ధము, అన్యథాసిద్ధము, సిద్ధాసిద్ధము, ఆశ్రయాసిద్ధము అని నాలుగు తెగలగును.

ఉభయాసిద్ధమన, సాధనమైన హేతువు వాది ప్రతివా దులకు పనికిరాకపోవుట. శబ్ద మనిత్యము కంటితోఁ జూచుట వలన అనుట. అన్యథాసిద్ధమన, చెప్పినహేతువు వ్యర్థమై ప్రతివాది కనుకూల మగునది శబ్ద మనిత్య మన్నచో ప్రతి వాదియగు సాంఖ్యున కది సాధింపవలసిన శ్రమలేక అసిద్ధ మగును సిద్ధాసిద్ధమన, సంశయహేతువుచే సాధించుట. ఆవిరి మంచు అను సందియముతోనుండ పొగతోడి నిప్పు కలదని నిశ్చయించుట. ఆశ్రయాసిద్ధమన, ప్రతివాదికిఁ దగిన ధర్మి లేమిని చూపుట. ఆకాశము శబ్దగుణముచే వస్తువని యెంచి నచో ఆకాశము వస్తువు కాదనువారికి ధర్మి యసిద్ధము.

అనై కాంతికము కూడ సాధారణము, అసాధారణము, సపక్షైకదేశవృత్తి విపక్షవ్యాపి, విపక్షైకదేశవృత్తి సపక్షైక వ్యాపి, ఉభయైకదేశవృత్తి, విరుద్ధ వ్యభిచారి అని యీఱు విధములు.

సాధారణమన, సపక్ష విపక్షములలో హేతు వొక్కటై యుండునది. శబ్ద మనిత్య మరయఁబడుటచే నన్నచో అరయఁబడుట నిత్యానిత్యములు రెంటికిని చెందును. ఘటమువలె అనిత్య మరయుదును. ఆకాశమువలె నిత్య మరయుదును మనుట.

అసాధారణ మన, తాను తలంచిన పక్షము నందలి హేతువు సపక్ష విపక్షములలో లేకుండుట. శబ్దము నిత్యము నినఁబడుటచే నన్నచో, నినఁబడుటయను హేతువు పక్షమున నున్నదైనను సపక్ష విపక్షముల లేనందున సంశయము కలుగును.

సపక్షైకదేశవృత్తి విపక్షవ్యాపి యన, హేతువు సపక్షమున నేకదేశమందుండి విపక్షమున నెల్ల యెడల నున్న దగును. శబ్దము, కలిగినచోటు తెలియరానిది (ఏలయన) అనిత్యమగుటచే నన్నచో, అనిత్యమను హేతువు కలిగినచోటు తెలియమికి సపక్షము (ఆకాశము) నందంతట లేకపోయినను ఒకచో నేర్పడి మెఱుపువలె నశించి కార్యమునఁ దోఁచుట; ఘటాదులవలె నశించియుఁ గార్యమునందు తోఁచుననుట.

విపక్షైక దేశవృత్తి సపక్షవ్యాపి యన, హేతువు విపక్షమందొకచోఁ దోఁచి సపక్షమున నంతటఁ గలిసియుండుట.

శబ్దము, చేయు-చోటఁ దోఁచునది (ఏలయున) అనిత్యమగుటచే అన్న-చో, అనిత్య హేతువు చేయు-చోటఁ దోఁచుటకు విపక్షాకాశము లేకున్నను మెఱుపు పుట్టిన యాకాశమందు కానఁబడక సపక్ష ఘటాదులు తమలో నెల్లయెడ నేకాంతముగాక మెఱుపు వలె ననిత్యమై చేసిన-చోటఁ దోఁచవు; ఘటమువలె నిత్యమై చేసిన-చోటఁ దోఁచుననుట.

ఉభయైకదేశవృత్తి యన, హేతువు సపక్షమునను విపక్షమునను ఒక-చో వర్తించుట. శబ్దము నిత్యము అమూర్తమగుటచే నన్న-చో, అమూర్తహేతువు నిత్యత్వమునకు సపక్షాకాశపరమాణువులలోఁ దోఁచి మూర్తమగును. పరమాణువులచేఁ దోఁచకయైనను విపక్షమైన ఘటసుఖాదులలో సుఖమునఁ దోఁచి ఘటమున లేకుండుటచేతను ఏకదేశమునఁ గలుగునది. ఏకాంతము కాదు. అమూర్తమాకాశము వలె నిత్యము. అమూర్తసుఖము వలె ననిత్యము అనుట.

విరుద్ధవ్యభిచారి యన, అనివార్యమైన హేతువై విరుద్ధ హేతువుసకును ఎడమిచ్చునది. శబ్ద మనిత్యము కార్యత్వమగుటవలన నన్న-చో కార్యత్వగోచరమగు సపక్షమై యున్న ఘటాదులుండఁగా శబ్దము నిత్యము వినఁబడుటచే శబ్దత్వముపోలెనని వివరించుట. రెంటియందును శంక్యమే కాని ఏకాంతము కాదు. ఈ విరుద్ధము నారసిచూచినచో ౧. ధర్మస్వరూప విపరీతసాధనము ౨. ధర్మవిశేష విపరీత

సాధనము ౩. ధర్మస్వరూప విపరీతసాధనము ౪. ధర్మ విశేష విపరీతసాధనము అని నాలుగు విధములు గలది యగును.

ధర్మస్వరూప విపరీతసాధన మనఁగా చెప్పిన హేతువు నందు సాధ్య ధర్మస్వరూపము చెడుట. శబ్దము నిత్యము చేయఁబడుటచే నన్నచో చేయబడునది అనిత్యమగుటచే చేయఁ బడిన హేతువు సాధ్యధర్మనిత్యత్వమును వీడి యనిత్యమును సాధించుటచే విపరీతము.

ధర్మవిశేషవిపరీతసాధనమన, చెప్పిన హేతువు సాధ్య ధర్మమునందు విశేషము చెడ సాధించునది. కన్నుమున్నగు వానిని — ఇంద్రియములు పరార్థముల నుద్దేశించి నిలుచుటచే — శయనాసనములఁ బోలె నన్నచో ఉద్దేశించి నిలుచుటచే నన్న హేతువు శయనాసనములందు పరార్థము ఓలె కన్ను మొదలైన యింద్రియములను పరార్థమునందు సాధించి శయనాసనముల వలెనై కన్ను మున్నగు నింద్రియములకును పరమై జాతిక్రియానిరవయవమై యున్నయాత్మ సావయవమని సాధించి సాధ్యధర్మమునందు విశేషము చెఱచినందుచే విపరీతము.

ధర్మిస్వరూపవిపరీతసాధనమన, ధర్మిస్వరూపమును హేతువే విపరీతపఱుచునది. భావము ద్రవ్యము కాదు; గుణ కర్మముల యస్తిత్వముకంటె వేఱగుటచే సామాన్య విశేషములపోల నన్నచో ద్రవ్యము గుణము కర్మము నొక్కటై నిలిచిన వాని యస్తిత్వము వేఱగుటచే హేతువులు మూటితోడి యునికి, హేతు వొనరించు

సామాన్యాస్తిత్వము సాధ్యమందు లేమిచేతను, దృష్టాంతమందు సామాన్య విశేషముగాక వేఱొండు లేమిచేతను భావమనఁబరఁగు ధర్మిని అభావపఱచుటచే విపరీతము.

ధర్మివిశేషవిపరీతసాధనమన, ధర్మివిశేషాభావము సాధించుట. మున్ను చూపఁబడిన హేతువే భావ మగుచున్నది. ఉద్దేశముగల క్రియయు గుణము నగుచున్నది. దానిని విపరీతము చేసినందువలన ధర్మి విశేషమును చెఱచినది.

దృష్టాంతాభాసము సాధ్యధర్మము వై ధర్మ్యమున నిరు తెగ లగునని మున్నే చెప్పఁబడియె. అందు సాధర్మ్యము ౧. సాధన ధర్మవికలము, ౨. సాధ్యధర్మవికలము, 3. ఉభయ ధర్మవికలము, ౪. అనన్వయము, ౫. విపరీతాన్వయము అని యైదువిధము లగుచున్నది. వైధర్మ్యమును ౧. సాధ్యావ్యావృత్తి, ౨. సాధనావ్యావృత్తి, 3. ఉభయావ్యావృత్తి, ౪. అవ్యతిరేకము, ౫. విపరీతవ్యతిరేకము అని యైదు విధములు.

సాధనధర్మవికలమన, దృష్టాంతమున సాధనము కొఱ వడునది. శబ్దము నిత్య మమూర్తమగుటచే నన్నచో ఏదేది అమూర్తమయ్యయ్యది నిత్యమగుటచేఁ గానఁబడినది పరమాణువునం దన్నచో, దృష్టాంతపరమాణువు నిత్యత్వముతో మూర్తమగుటచే సాధ్యధర్మనిత్యత్వము నిండి సాధనధర్మా మూర్తత్వము కొఱవడును.

సాధ్యధర్మవికలమున, చూపఁబడిన దృష్టాంతమున సాధ్యధర్మము కొఱవడుట. శబ్దము నిత్య మమూర్త మగుటచే, ఏదేది అమూర్త మయ్యయ్యది నిత్యము బుద్ధివలె నన్నచో, దృష్టాంతముగా చూపఁబడిన బుద్ధి యమూర్తమై నిలిచియే యనిత్యమగుటచే సాధనామూర్తత్వము నిండి సాధ్యనిత్యత్వము కొఱవడును.

ఉభయ ధర్మవికలమున, చూపఁబడిన దృష్టాంతమందు సాధ్యసాధనములు రెండును కొఱవడుటయేకాక సత్తు అసత్తు అని యిరు తెఱఁగగుచున్నది.

అందు సదుభయధర్మవికలమున, ఉన్నద్రవ్యమున సాధ్య సాధనములు రెండును కొఱవడఁజూపుట. శబ్దము నిత్య మమూర్త మగుటచే—ఏదేది అమూర్త మయ్యయ్యది నిత్యము ఘటము వలె నన్నచో దృష్టాంతమైన ఘటము కలిగి సాధ్యమైయున్న నిత్యత్వమును సాధనమైయున్న అమూర్తత్వమును కొఱవడును.

అసదుభయధర్మవికలమున, లేని వస్తువులందు సాధ్యసాధన ములు రెండును కొఱవడఁజూపుట. శబ్దమనిత్యము మూర్త మగు టచే—ఏదేది మూర్త మయ్యయ్యది యనిత్య మాకాశము పోలె నను దృష్టాంతమున సాధ్యధర్మమైయున్న యనిత్యత్వమును సాధనధర్మమైయున్న మూర్తత్వము రెండును ఆకాశము అసత్తువాని కందేదియు లేమిచే కొఱయగును. సత్తనువానికి ఆకాశము నిత్య మమూర్తమగుటచే నతనికిని కొఱయగును.

అనన్వయమన, సాధనసాధ్యములందు కూడికమాత్రము చెప్పక రెంటి యునికిని చూపుట. శబ్ద మనిత్యము కృతక మగుటచే—ఏదేది కృతకమో అయ్యయ్యది అనిత్యమను అన్వయము చెప్పక ఘటమందు కృతక మనిత్యము చూడఁబడ్డ యన్నచో అన్వయము తెలియని దగును.

విపరీతాన్వయమన, వ్యాపకాన్వయముచే వ్యాప్యము విధించుట. శబ్ద మనిత్యము కృతకత్వముచే నన్న—ఏదేది కృతకమో యయ్యయ్యది యనిత్యము వ్యాపకముచే వ్యాపకము ననుమానింపక ఏదేది యనిత్యమో అయ్యయ్యది కృతక మను వ్యాపకముచే వ్యాప్యము ననుమానించుట. అట్లను మానించుటచే వ్యాపకము వ్యాప్యములేకయు నేర్పడుటచే విపరీతము.

వైధర్మ్యదృష్టాంతమందు,

సాధ్యావ్యావృత్తియన, సాధనధర్మము సాధ్యమును తప్పక వీడుట. శబము నిత్యమమూర్తమందన్నచో.—ఏదేది నిత్యము కా దయ్యయ్యది యమూర్తమును కాము పరమాణు వునుపోలె నన్నచో—అట్లు దృష్టాంతముగా చూపఁబడిన పర మాణువు నిత్యమై మూర్తమగుటచే సాధనామూర్త మిట సాధ్యనివ్యత్వమును తప్పక వీడుట యగును.

సాధనావ్యావృత్తియన, సాధ్యధర్మ మిట సాధనధర్మ మును తప్పక వీడుట. శబ్దము నిత్య మమూర్తమందన్నచో

—ఏదేది నిత్యముకాదో అయ్యయ్యది అమూర్తమును కాదు కర్మమువలె నన్నచో—వైధర్మ్యదృష్టాంతముగా చూపఁ బడిన కర్మము అమూర్తమై యనిత్యమగుటచే సాధ్యమైన నిత్య మిట సాధ్యమైన యమూర్తమునుండి తొలఁగదు.

ఉభయావ్యావృత్తియన, చూపఁబడిన వైధర్మ్యదృ ష్టాంతమునుండి సాధనసాధ్యములు తొలఁగనివై సదుభయా వ్యావృత్తి యసదుభయావ్యావృత్తి యని యిరు తెఱఁగగు.

సదుభయావ్యావృత్తియన, ఉన్నవస్తువునందు సాధ్య సాధనములు తొలఁగకుండునట్లు వైధర్మ్యదృష్టాంతము చూపుట. శబ్దము నిత్య మమూర్తమగుటచే నన్నవారికి ఏదేది నిత్యము కాకో అయ్యయ్యది అమూర్తమును కాదు ఆకాశమువలె నన్నచో వైధర్మ్యదృష్టాంతముగా చూపఁబడిన ఆకాశము వస్తువనువారికి, ఆకాశము నిత్యము సమూర్తము నగుటచే సాధ్యనిత్యము సాధనామూర్తము రెండును ఇట లేదు.

అసదుభయావ్యావృత్తియన, శబ్ద మనిత్యము మూర్త మగుటచే నన్నయెడ, ఏదేది యనిత్య మయ్యయ్యది మూర్త మును కా దాకాశముపోలె నని వైధర్మ్యదృష్టాంతము చూపి నచో ఆకాశము వస్తువుకాదన్నవానికి అది సత్తు కాకుండుటచే సాధ్యానిత్యమును సాధనమూర్తమును తొలఁగుటయు తొలఁగ మియు లేనిదగును.

అవ్యతిరేకమున, సాధ్యములేనిచోట సాధనము లేమిని చెప్పక వీడుట. శబ్దము నిత్యము చేయఁబడమిచే నన్నచో ఏదేది నిత్యము కాదో అయ్యయ్యది చేయఁబడకుండునదియుఁ గాదు అను నీ వ్యతిరేకము తెలియఁజెప్పక ఘటమునందు చేయఁబడుటయు ననిత్యమును చూచితిమి కావున నన్నచో వ్యతిరేకము తెలియదు.

విపరీతవ్యతిరేకమున, విభేదము తాఁదుమాఁదుపడక చెప్పుట. శబ్దము నిత్యము మూర్తమగుటచే నన్నచో నని, నిలుచునెడ నేయే-చోట నిత్యములేదో ఆ యా-చోట మూర్తము లేదనక, ఏ-చోట మూర్తములేదో ఆ-చోట నిత్యము లేదన్నచో వ్యతిరేకము విపరీతమగునని గ్రహించునది.

ఇట్టి అసత్సాధనముచే చూపు ననుమానాభాసము నందలి సత్యాసత్యముల నిట్టి విధులచే శంకలేక యెఱుఁగుము.

---

30. భవహరణము.

దానంబు సేయుచు - దశశీలములను
భరియించి తన పూర్వ - భవము నెఱిఁగిన
మణిమేఖల పవిత్ర - మణులు మూఁడైన
బుద్ధునకును ధర్మము - నకు సంఘమున
కొనర ముమ్మ్రొక్కు వం - దన మొనరించి

శరణాగతయగుచు - శరణంబు నొందు
తరువాత నిర్మల - ధర్మతత్త్వమును

చెప్పఁదలచి మును - సింహాఁ డిట్లనియె
విజ్ఞతచెఁడి జీవు - లజ్ఞానతమము
నందుమునింగి కార్శ్యము - నొందు తత్తిని ౧౦

వేల్పులు పలుమరు - వేఁడంగఁ దుషిత
లోకంబు వదలి భూ - లోకంబు నుద్ధ
రింపనెంచి యవత - రించి తాబోధి
తరుమూలమున నిల్చి - మరుని జయించి
దుర్దాంతవీరుఁడై - దోషత్రయమ్ము ౧౪

మూల మట్టుగఁ ద్రెంచి - భువి నాల్గుసత్య
ముల నియమము చెఱి - పొనఁపడువేళఁ
బుట్టిన *యగణిత - బుద్ధులు తెలిపి

---

* గౌతమ బుద్ధుఁకు పూర్వము ధర్మము తగ్గినకాలమునఁ బునరుద్ధరింపఁ బుట్టిన బుద్ధులు పలవురని పెద్దల సిద్ధాంతము. బుద్ధచరిత్రమందును బౌద్ధజాతక కథలందును ఈ విషయ మెఱుఁగనగు. పూర్వబుద్ధులిరువది యేడుగురి పేరులు మాత్రము తెలియవచ్చుచున్నవి. అవి ౧. శీతకరుఁడు, ౨. వేదంకరుఁడు, ౩. శరణంకరుఁడు, ౪ దీపంకరుఁడు, ౫. కొండిన్యుఁడు, ౬. మఁగళుఁడు, ౭. సుమంగళుఁడు, ౮. రేవతుఁడు, ౯. శోభితుఁడు, ౧౦ అనోమదర్శి, ౧౧. పద్మకుఁడు, ౧౨. నారదుఁడు, ౧౩. పద్మోత్తరుఁడు, ౧౪. సుమేధుఁడు, ౧౫ సుజాతుఁడు, ౧౬. ప్రియదర్శి, ౧౭. అర్థదర్శి, ౧౮. ధర్మదర్శి, ౧౯. సిద్ధార్థుఁడు, ౨౦. తిష్యుఁడు, ౨౧ పుష్యుఁడు, ౨౨ విపశ్చిత్తు, ౨౩. శిఖి, ౨౪. విశ్వభుఁడు, ౨౫. కకుందుఁడు, ౨౬ గోనకాముఁడు, ౨౭. కశ్యపుఁడు. ఇత్యాది లంకలోని విద్యోదయ పాఠశాలా ప్రధానోపాధ్యాయులగు శ్రీ సువంగళాఖ్యులచేఁ దెలియవచ్చినఁడని మహామహోపాధ్యాయ దాక్షిణాత్యకలానిధి. వే. స్వామినాథశర్మగారు వ్యాఖ్యయందు తెలిపిరి.

యున్న పండ్రెండు - లోకోత్తరవిధుల
ధర్మము విలసిల్ల - ధారణిఁ బుట్టి
వానిని వివరించు - పద్ధతులందు
మండల పద్ధతి - మహిజను లరయ
జన్మ క్రమమ్మ్ము నా - శమ్మందునట్లు
కారణమేలేక - కార్యంబు లేదు
కానఁగార్యమునకుఁ - గలుగు హేతువును

పరికింపఁదోఁచునఁ - గురువాక్య సరణి
తెలిసియు లక్షణ - వలన మూహింపఁ
బడియు నెఱుంగిన - పరమ తత్త్వమున
మొగి నాల్గు ఖండముల్ - మూడు సంధులును
జన్మమ్ములును మూడు - చందమ్ములగుచుఁ

బుట్టువులకుఁ దగు - మూడు కాలములు
గలిగి దోషంబును - కర్మంబు ఫలము
కలిగి నిల్వఁడలేని - కడు దుఃఖనిలయ
మై చతుస్సత్యగే - హమ్మయి పంచ
స్కంధములకు నివా - సమ్మయి మతియు

నాఱు వాడుకలకు - న్యాసంబు చూపి
నయములు నాలుగు - నలి నాఱు ఫలము
లొంది నాల్గు తెగల - యుక్తభాషణము

లంది నిర్మితిలేక - యంతంబులేక
*సంతానమును గాక - క్షయమును లేక
చేయువారును లేక - చేయంగఁబడని
దియుఁగాక తుదకు నే - దియుఁగాక వచ్చి
నదియుఁ గాక వెడలు - నదియును గాక
ముగియించుటయులేక - ముగియింపు లేక
కర్మను ఫలము భో - గము జన్మముక్తు
లన్నియుఁ గనకు దా - నగుచు నొప్పారు
నెన్న నవిద్య సం - స్కృతియు విజ్ఞాన
మును నామ రూప - ములు గనఁగ షడాయ
తనము స్పర్శనును వే - దనమును తృష్ణ
మమత భవమ్ము జ - న్మము కర్మఫలము
ననెడి పండ్రెండు పా - వనులు విజ్ఞాన
మున నెఱుఁగుదు రట్లు - కనుఁగొనరేని
లోఁతు కారవము వి - లోకించువారు
ఱక నవిద్య యనఁగ - నేక్కడ వినుము
చదివి చదువు వాని - మదిఁ గొనలేక
యెఱిఁగిన యదియును - మఱచి కుండేటి
కొమ్మున్న దనఁగ ని - క్కమ్మనుకొనుట

---

*సంతానమన నను సరణము. ఇది వాక్కు సంతానము దీపసంతానము ధారాసంతానము పిపీలికాసంతానము అని నాలుగు విధములు.

[1] జగములు మూట నీ - జగమె గొప్పదగు
[2] జీవు లాఱు తెగలఁ - జెలఁగు నీ జగతి
ప్రజలు వేలుపులును - బ్రహ్మలు నార ౬౦

కులు మృగములు - భూతములు నన నొప్పు
వీని గర్భముల ద్వి - విధకర్మ వలనఁ
బుట్టుచు సుఖదుఃఖ - ములఁ బొందుచుండఁ
జెడుగులఁ గలిగించు - చొడలను దోఁచు
కొల దొంగతనమును - వలపను మూడు ౬౫

కాయదోషము లన - గణనకు నెక్కు
కల్ల కొండెమ్మును - కటువాక్కు వ్యర్థ
వాక్కును నాలుగు - వాగ్దోషములగు
కోరుట కినియుట - కూడని చూపు
నను చిత్తదోషంబు - లగు మూడుచేరి ౭౦

పది విధములఁ గల్గు - ఫలము లెఱుంగు
సన్మతు లీత్రోవఁ - జనకుండువారు

---

1. మహారాజికలోకము మొదలగు నిరువదియాఱును ఊర్ధ్వలోకములనియు, నరకలోకమాదిగా వాలుగును అధోలోకములనియు నడుమ నున్న మనుజలోకముతోడ ముప్పదియొక్క లోకములని ప్రమాణము ఇట్లైలోకములు, కిందిలోకములు, మధ్యమలోకము నను మూడు లోకముల విభజనము కికొనఁదగు

2. ఈ యాఱు తెగలు షడ్జాతి యనఁబడు.

పోయిన, మృగములు - భూతముల్ నార
కులుగ మనశ్చింత - గలిగి పుట్టుదురు
పైని పదింటిని - వదలి శీలంబు ౭౫

దాలిచి దానమ్ము - తల ధరియించి
ప్రజగ వేలుపులుగ - బ్రహ్మాలు గాంగం
బ్రభవించి సత్కర్మ - ఫలములు మోద
మునం గుడుతురు - పుణ్య మొనరించువారు
*ఎఱుక యనంగం గూర్చు - తటినున్న తెలివి ౮౦

కర్తృత్వ భోక్తృత్వ - కార్యముల్లేక
సాక్షిమాత్ర మగుచు - జరగుచుండునది
నామరూపములన - జ్ఞానమ్మ వలనం
దెలియునో జీవుండు - దేహమునగును
అమరు షడాయత - న మను నింద్రియము ౮౫

లాభు మాయు తటిని - పేరెఱుకందు
విషయంబు లడంపం ద - వినఁ స్థానమగును
స్పృశత యనంగం జిత్త - మింద్రియ మార్గ
మున విషయంబుల - ముట్టుట యగును
వేదన యనంగం ద - ద్విషయమ్ము లనుభ ౯౦

---

* ఈ యెఱుక (విజ్ఞానము) [illegible] గ్రంథములలో నొకటిగం జెప్పం
బడు.

వించుట యగుఁ దని - వి సనమి తృష్ణ
యగు నౌల మనుకార - మన సుఖమిచ్చు
వానితోఁ దానొంటి - వదలకయుంట
భవమునఁ గర్మ ని - వహామిచ్చు ఫలము
పద్ధతి యిదియని - పరికించుటగును ౯౫

జన్మమనం గర్మ - సంశీలములను
చక్క నెఱుంగు వి - జ్ఞానఁబుతోడ
గతులందు కారణ - కార్యరూపముఁ
బ్రభవించుటగుఁ; గర్మ - ఫలమున నొప్పుఁ
గూటంబునందు తాఁ - గూడక యుండి ౧౦౦

సారిదిని మేనికి - సుఖదుఃఖములను
వదలక చేకూర్చు - నది యగు; మఁదిమి
యన మరణము దాఁక - నన్ని తత్త్వములు
నిలుకడ నుండక - నెఱిఁగృశియి చి
సడలుట యగు; మఱి - చచ్చుట యనఁగ ౧౦౫

నామరూపంబుల - నలువొందు దేహ
మస్తమించిన సూర్య - నట్లగపడక
యుంట యవిద్య యం - దుండి సంస్కృతియు
సంస్కృతినుండి - విజ్ఞానమ్ము దాని
యందుండి నామ రూ - పాదులు గల్గు ౧౧౦

నావరూపమ్మ్మల - నయమునఁ దొడరి
యగు షడాయతనమ్మ్మ - నగు దానివలన
స్పర్శమ్మ్మ దానిచే - వఱలు వేదనము
కుడుపుచేఁ దృష్ణ య - గును తృష్ణవలన
బంధంబు బంధ సం - బంధంబు వలనఁ ౧౧౪

గర్మ సంచయమగుఁ - గర్మ సంచయము
కారణమ్మ్మగ మఱి - గలుగు జన్మంబు
జన్మమ్మ్మను తొడరి - జరయును రుజయు
మరణము చింత భ్ర - మను మూర్ఛ యేమ్మ్మ
నను నే డధిక దుఃఖ - జనకంబు లగును ౧౨౦

తొలి తుది కనరాని - వలయం బు పోల్కి
నీ యనుభవము తా - నెడవీడకుండు
మండలమని దీని - నండురు బుధులు
వీడు నంత నవిద్య - వీడు సంస్కృతియు
వీడ సంస్కారంబు - వీడు నిజ్ఞాన ౧౨౧

మది వీడ నామ రూ - పాదు వీడు
నవి వీడ సోఁకు త - నుంతన వీడు
స్పర్శంబువో నను - భవమును పోవుఁ
గుడుపు వోవఁగఁ దృష్ణ - కుదురుతో వదలు
వదలిన తృష్ణతో - బంధమ్మ్మ వీడు ౧౨౨

బంధమ్ముతోఁ గర్మ-వారమ్ము తొలఁగుఁ
గర్మంబుతో జాతి-కదలు జన్మంబు
జన్మంబువోఁ బున-ర్జన్మంబు లేదు
మఱుబ్రాము లేకున్న-మరణచింతాది
దుఃఖమ్ములెల్లను-తొలఁగు నీరీతి ౧౩౫

బంధమోక్షంబులు-పరఁగుచు నుండు
స్థిర నవిద్యయు సంస్కృ-తియు రెండు కార
ణములయి ప్రథము ఖం-డమనఁగఁ బరఁగు
భావన నామ రూ-పములు షడాయ
తనము స్పర్శను కుడు-వనఁగ ద్వితీయ ౧౪౦

ఖండ మియ్యావి తొలి-ఖండ స్వభావ
జనులగుఁ దృష్ణ-బంధను కర్మచయము
ననునవి రెండవ-యంగంబు వలనఁ
గలుగు దోషంబులు-గానఁ దృతీయ
ఖండమగును జన్మ-గదవార్ధకాంత ౧౪౫

ములు జన్మమునఁ గల్గి-ఫలములు కాన
నాలవ ఖండ మ-వంబడుచుండు
కర్మంబు చింతన-గలవాది వంధి
తృష్ణయుఁ గుమ్మును-రెండవ సంధి
కర్మసంచయముచే-గలుగు జన్మంబు ౧౫౦

తోడఁజేసిన వగు - మూడవ సంధి
మూడు విధములఁ బా - పు నశించు తఱిని
గలుగు నితర మార్గ - ముల తలంపరయఁ
బుట్టఁ గారణమగు - ముక్తి యనంగ
సిద్ధాంతముగను తో - చియును తలంపు ౧౫౫

నందడంగుట కురు - వొందంగఁ దోఁచి
యును చింతనము రూప - మొనఁగఁ దోఁచియును
కలిసి కల్పించు నే - ల్పులు నరులుగను
కాలముల్ మూఁడింటి - గణియించు తఱిని
స్థిర నాద్యయు సం - స్కృతియుఁ జూడ భూత ౧౬౦

మనఁ దగు విజ్ఞాన - మును నామరూప
ములు షడాయతనమ్ము - లలసోఁకుఁ గుడుపు
బంధంబు తృష్ణయు - భవము జన్మంబు
వర్తమాన మనఁగ - వలయు జన్మమున
వ్యాధులు ముదిమియు - నంతంబు చింత ౧౬౫

భ్రమము నిర్వేదంబు - వగపును భావి
యనఁదగుఁ దృష్ణయు - నజ్ఞత వట్టు
నను మూఁడు దోషంబు - లనఁబడుచుండు
కర్మము భవమును - కార్య మనఁబడు
నామ రూపములు - విజ్ఞతయు షడాయ ౧౭౦

తనము స్పర్శనును వే-దనము జన్మంబు
ముదిమి రోగము-లును-తుది కర్మఫలము
లనఁబడు దుఃఖంబు-లనఁబడుచుండు
నవి సంభవించుచో-నైన దోషంబు
కర్మంబు ఫలము దుఃఖము గలిగించు ౧౭౫

శీలంబు గలవస్తు-జాలంబు నిలుక
నంద దన్నింటికి-నాత్మసాక్షియని
తెలియ వచ్చునిది ము-క్తి స్వభావంబు
నామ రూపములు చి-తనము [1]ద్వారములు
స్పర్శంబు కుడుపును-జన్మంబు ముదిమి ౧౭౦

వ్యాధులు చావును-భ్రమయు చింతయును
విసుగు రోదనమును-వెసఁ గుడువంగఁ
బడునవియై దుఃఖ-భవనమ్మ్ము లంద్రము
ఆ దుఃఖ విరతికి-నజ్ఞాన కర్మ
తృష్ణలు భవ కర్మ-బృందము నణచి ౧౭౫

యిని కారణములగు-నిల దుఃఖమునకు
పుట్టుకకును చూడఁ-[2]బట్టు కారణము
సుఖ ముక్తులకు నది-నుంతయు లేమి
కారణమగు నవఁ-గనఁదగు నాల్గు
సత్యంబులగు రూప-సంజ్ఞ వేదనము ౧౮౦

---

1. ద్వారములు = షడాయతనము. 2. పట్టు = ముకారము

సంస్కృతి యెఱుకయై - జరగు నీ యెదు
స్కంధపంచకమన - జగతి వర్తిల్లు
సునిశితగతి నార - సిన నాఱు పద్ధ
తులుగ నొప్పును పయిఁ - దోఁచిన వర్గ
మనుసరణమును గు - ణాతిశయంబు ౧౯౫

కూర్చి పల్కఁట యనఁ - గొఱలు నాలుగును
సత్య పద్ధతియు న - సత్య పద్ధతియు
సత్యంబు గలిగిన - సత్యపద్ధతి యు
సత్యంబు గలిగిన - సత్యపద్ధతి యు
సత్యంబు గలుగు న - సత్యపద్ధతియు ౨౦౦

సత్యంబు గలుగు న - సత్యపద్ధతియు
వర్గ స్వభావమై - వఱలి దేహాంబు
నీరు దేశంబన - నెగడారుచుండు
ననుసరణంబవ - నగుఁ జెట్టునుండి
విత్తు విత్తుననుండి - పృథివీజ మనుట ౨౦౫

పుట్టిన దిదియని - ముదిసినదంచుఁ
బచ్చెనఁచుఁ జెప్పఁ - జను మాట నొకటి
నతిశయించి పలుకు - టగును గుణాతి
శయమనఁ, గూర్చి వి - స్పష్టపఱచుట
అక్షర ఘటన - వాక్యంబగు ననుట ౨౧౦

కొన్ని దినంబుల - కూడిక మాస
మనుటయె సత్య - పద్ధతియగ్రు; శశివి
షాణం బనుట చూయ - సత్య మార్గంబు
చిత్తంబుతోడఁ - జేర్చిన యనుభవము
సత్యంబు గలుగు న - సత్య మార్గంబు; ౨౧౫

చిత్తంబు విద్యుత్తు - చెన్నునఁ బుట్టి
ననుట యసత్యంబు - నెనసిన సత్య
మార్గంబు; హేతువు - మఱిలేక కార్య
మగుట యసత్య మం - దగు నసత్యంబు
శశషాణమ్ము భూ - స్థలిలేదు కాన ౨౨౦

పుట్టుక లేదంట; - పుడమిని నయము
లాఱంగ నాల్గగుఁ - జేరికనయము
చేరని నయమును - చేత లేనట్టి
నయము మఱి స్వభావ - నయమున నొప్పు
కారణ కార్యవ - ర్గమ్ము నొక్కటిగ ౨౨౫

నారంగఁ దెలియుట - చేరిక నయము
వెవ్వేఱఁ దెలియుట - వేఱిమి నయము
కాంక్షింపఁ దగి పూర్తి - గాఁ జెడకుండఁ
గార్యంబునకుఁ దగు - కారణభూత
విజ్ఞాన మమరిమి - విబుధులు చాటి ౨౩౦

చేయని నయమని - చెప్పెడివారు
వరిగించలో నుండు - వరిమొల్క-యనుట
యర్హాస్వభావ న - యంబంద్రు దాని
నివిగాక ఫలముల - నిచ్చు వేఱొండు
వస్తు వీ పృథివిలో - పలఁ గానరాదు ౨౩౪

వానిపైఁ దవులెప్డు - వలదు ప్రాజ్ఞులకు
నాత్మకార్య మొకింత - యుఁదు లేదనియుఁ
గలుగు కారణముచేఁ - గార్యము ముగియు
దానిచే నగునది - ధరణి లేదనియు
నాల్గు మార్గంబుల - నయమంద్రు మఱియు ౨౪౦

పొదలిన వివరణ - ములు నాల్గు కలవు
నిశ్చయించి ఫలము - నిగదించు టొండు
విభజించి పలుకుట - వెలయంగ రెండు
ప్రశ్న కుత్తరమిచ్చు - పద్ధతి మూడు
మానంబు దాల్చుట - మహి నాలుగంద్రు ౨౪౫

కలిగిన యది తుది - నిలుగునా ? యనఁగ
నిలుగున యని నిశ్చ - యించి పలుకుటయు
గిట్టిన యాత్రఁడు - పుట్టునా ? యనఁగ
వీడైనా మమతను - వీడఁడా ? యనుచు
విభజించి చెప్పుట - వెలయ రెండవది ౨౫౦

విత్తు ముండా? మఱి-వృక్షంబు ముంద?
యనఁగ నే విత్తున-కరయ నే వృక్షు
మనుటయే ప్రశ్నకు-నగు నుత్తర బు
ప్రాఁతదా? క్రొత్తదా?-బయలు పూవనఁగ
మాటాడకుండుట-మౌన ధారణము ౩౫

బంధమోక్షములకుఁ-బరఁగు కారణము
లగువాని వివరించి-యరయ గఁ జెప్పు
దగువారు లేరేని-తనరు ననర్థ
ములకుఁ గామక్రోధ-మోహాములే మూడె
కారణమ్ములచుఁ-గడురోసి నిత్తు ౩౬

ము ననిత్యమును దుఃఖ-మున నాత్మయశుచి
యనుచుఁ బ్రత్యేకించి-యరసి బంధములఁ
గోయంగఁదగు మును-జూడగువాఁడు
[1] మైత్రియుఁ [2] గరుణయు-మఱి [3] ముదితంబు

---

1. మైత్రి సన్న్యసించి తగువోటఁడగిం యాసనమునసుండి 'సర్వ ప్రాణులెల్ల సంతసమున జెందుఁగాక ; మఱియు వ్యాధి దురాశలేనివగుఁగాక. మనుజులు దేవతలు నరకవాసులెల్లరు ముదితమానసులగుదురుగాక' యని ధ్యానించుట. ఇది క్రోధమునకు శత్రువు.

2. కరుణ. జీవులు కష్టములనుండి గట్టెక్కి ధనవంతులగుదురుగాక యని భావించుట.

3. ముదిత. భాగ్యవంతుల భాగ్య మెల్లప్రదుము తగ్గకుండుఁగాక. ఎల్లవారును తమతమ సత్కర్మఫలము లొందుదురుగాక యని భావించుట ఇవి యభ్యసించువారు తొలుత దమోధిలో విదప్రాణి

'నశుభగతి 'నుపేక్ష - నారసి లేతి
సచ్ఛావనలచే దొ - సఁగులఁ ద్రెంపుండు
వహి శ్రుతి చింతన - భావన దర్శ
నములఁ జింతించి మ - నంబున నరసి
నలి భ్రమ తొలఁగ నీ - నాగ్గింటిచేత
నెడఁద తమము వీడి - యెలరారు మనుచు

పూర్వోత్తరములకు - పొందిక చెడని
శుభవాక్యములతోడ - సుజ్ఞాన దీప
మెగ నెత్తిచూప న - య్యిగురుఁబోణియును
చిత్తమ్మునం దప - స్స్థిరబుద్ధినూని
ధర్మముల్ విని యెడం - దండేతి యంత

భవపాశము సడలి - ప్రయ్యఁగాకనుచు
మణిమేఖలు వ్రతమ్ము - మహిం నాచరించె.

శ్రీ శ్రీ శ్రీ

మున చా.ల దేశమున చాపై లోకమున నెల్లవారలు నఖింతురు -క యని భావింపవలయు. పై మూటిచే కోపము వదల దగు.

4. అశుభభావన. మేను ముప్పదిరెండు కట్ట ములకు లోనగునని యును, పేడకుప్పలోని పురువును పోలునని యును, మలమును వదలు ద్వారమువలె నశుభముల వెలినుచునదియు, జలదారివలె దుర్గంధమునే వెలిపుచ్చునది యని యును భావించి మమతవదలుట. దీనికి శీలక్షణభావన యని యును పేరుకలదు.

5. ఉపేక్షాభావన. సమస్తప్రాణులను సమబుద్ధితో భావించుటయు వారిపట్ల విముఖ శేషయాలిమల యుగును. ఇది పూర్వపు వాలుగింటికంటె గొప్పది. దీనికి సమచిత్తత్వమనియు పేరు. దీనిచే విభ్రాంతి తొలఁగి ప మనం చూ. పీఠిక.